“దేవుని దగ్గర నుండి గొప్ప కార్యములను కనిపెట్టు
దేవుని కొరకు గొప్ప కార్యములను తలపెట్టు” - విల్యంకేరి



# వ్యక్తిగత ఉజ్జీవమునకు మెట్లు

## పరిశుద్ధాత్మతో నింపబడుట


రచయిత

**హెల్ముట్ హౌబెల్**

అనువాదం

**శ్రీమతి క్రీస్తుదయ ధర్మేంద్ర. ఎన్**

**Published by -**

South East Andhra Section of SDA.
Karumanchi Road
Surareddy Palem
Valluru (P.O.)
Tanguturu Mandal
Prakasam (Dt.)
Andhra Pradesh

**Cell : 7337329085, 7337329091**

First edition in English March 2015
Translation by Holly Tarita From the 4th German editon
Translation in Telugu November 2016

**Conception :**
Simon Eitzenberger, www.desim.de

**Producer :**
Konarad print & Medien, www.konrad-medien.de

Project management : Christian Stoeck
Photography : Heny Stober

**Contact :**
Helmut Haubeil, Rosenheimer str. 49
D-83043 Bad Aibling / Oberbayern-Germany
E-mail: helmut@haubel.net
Phone+49 (0) 7183/ 309 98 47

Austia :
TOP Life Wegweiser-Verlag, Prager Str.287, A-1210 Wien/Vienna
www.toplife-center.com E-mail: info@wegweiser-verlag.at
Phone +43 (0) 13199301-0

Austria and Germany :
Adventist Book Center, Bogenhofen, A-4963 St.Peter/Hart
www.adventistbookcenter.at E-mail: info@adventistbookcenter.at

Switzerland:
Advent-Verlag, Leissigenstr. 17, Ch-3704 Krattigen
www.av-buchshop.ch E-mail: info@advenverlag.ch
Phone=41 33 654 1065

# విషయ సూచిక

**ఉపోద్ఘాతము** 7

వ్యక్తిగత ఉజ్జీవమునకు మెట్లు

పరిశుద్ధాత్మతో నింపబడుట

**అధ్యాయము-1** 9

యేసు అనే ప్రశస్త బహుమానం

పరిశుద్ధాత్మ గురించి యేసు ఏమి బోధించెను

శక్తివంతమైన యేసు వాక్యముతో నీకు పరిచయం ఉందా?

**అధ్యాయము-2** 20

మన సమస్యకు కేంద్ర బిందువు ఏమిటి?

మన సమస్యలకు ఆత్మీయ కారణాలు ఏమైనా ఉన్నాయా?

పరిశుద్ధాత్మ లేకపోవడమే దానికి కారణమా?

**అధ్యాయము-3** 46

మన సమస్యలు: అవి పరిష్కరించబడగలవా? ఎలా?

ఆనందంగా, బలమైన క్రైస్తవులుగా ఎలా ఎదగగలము ?

పరిశుద్ధాత్మ మన జీవితాలను ఎలా నింపగలడు?

**అధ్యాయము-4** 63

పరిశుద్ధాత్మతో నింపబడిన జీవితము ద్వారా
మనకు కలుగు ప్రయోజనములు ఏవి?
పరిశుద్ధాత్మను పొందుట వలన మనకు వచ్చే లాభమేంటి?
పరిశుద్ధాత్మ కొరకు ప్రార్ధన చేసుకొనక పోవుట
ద్వారా మనం ఏమి కోల్పోతాము?

**అధ్యాయము-5** 84

ఆచరణాత్మక అనుభవమునకు తాళపుచెవి.
దేవుడు చూపిన పరిష్కార మార్గాలను ఆచరించి,
అనుభవించుట ఎలా?
పరిశుద్ధాత్మను నేను పొందాననే నిశ్చయత
నాలో కలుగుటకు ఏవిధంగా ప్రార్ధించాలి?

**అధ్యాయము-6** 99

మన ముందున్న ఉన్న అనుభవము లేమిటి?
వ్యక్తిగత అనుభవములు, సంఘ అనుభవములు,
సమావేశపు అనుభవములు

**అదనపు సమాచారము** 113

40 దినములు చదివి అర్ధం చేసుకొనుటకు వీలగు చిన్న పుస్తకము.
పరిశుద్ధాత్మతో కలిసి జీవించుటకు నూతన అనుభవములు.

# నలుబది దినముల ప్రార్థన అనుభవము

"వ్యక్తిగత ఉజ్జీవమునకు మెట్లు" అను ఉపన్యాస కార్యక్రమము మొదలైనది. ఆ సమయములో ప్రతి దినము నా జీవితములో దేవుని సన్నిధిని అనుభవించాలి అనే ప్రగాఢ వాంఛ నాలో బలముగా ఉన్నది. ఖచ్చితముగ అదే సమయంలో నలువది దినముల ప్రార్థన మరియు ఆరాధన గురించి విన్నాను. వెంటనే సాహసోపేతమైన ఈ పనికి పూనుకొనవలెనని నిర్ణయించుకున్నాను. ఆ కార్యక్రమములో భాగమగుటకు ఒక ప్రార్థనా భాగస్వామిని ఎంచుకొనుట పెద్ద కష్టమైన విషయం ఏమీ కాదు. కాని, నలుబది దినముల పాటు, నాకూ మరియు నా ప్రార్థనా భాగస్వామికి, ఒకే సమయంలో ప్రార్థనలో పాలుపొంపులు పొందుటకు అవకాశం దొరుకుతుందా? లేదా? అనే విషయం సవాలుగా మారింది. నేను నర్సుగా పనిచేస్తుండే వాడిని గనుక నా పని సమయములు నిర్ధిష్టంగా ఒకే సమయంలో ఉండేవి కావు. ఏది ఏమైనా దేవుడు నా నిర్ణయాన్ని దీవించాడు. ఆత్మను పొందుకునే ఆ సమయం కొరకు మేము ఒకరితో ఒకరము పరిశుద్ధాత్మ గురించి చర్చించి, ఆశతో ఎదురు చూస్తూ వచ్చాము. మా ప్రార్థనా జీవితాల్లో గొప్ప మార్పును గమనించాము. ఆ మార్పును మాతోనే ఉంచుకొనవలెనని అనుకొనుట లేదు. కనుక అవకాశం దొరికినప్పుడెల్లా ఆ విషయమును ఇతరులతో పంచుకొని, వారిని ప్రోత్సహించవలెనని తీర్మానించుకున్నాము. మమ్మును చూసిన మా సంఘ సభ్యుల్లో కొందరు కూడా ప్రోత్సహించబడ్డారు. అనతికాలంలోనే మరికొన్ని ప్రార్థనా బృందములు ఏర్పడినాయి. ప్రతివారం మా ఆత్మీయ అనుభవములను ఇతరులతో పంచుకొనుటకు ఎదురుచూస్తుండే వారము. ఈ ఉజ్జీవపు ఉత్సాహం మా సంఘంలో కొందరు యౌవనస్థులకు అంటుకొన్నది. నలుబది రోజులు త్వరితముగా గడిచిపోయాయి. మేము అక్కడితో ఆగిపోలేదు. మా ఆరాధనలను "మరనాత-ప్రభువు వచ్చుచున్నాడు" అనే ఎలెన్ వైట్ పుస్తక ధ్యానములతో కొనసాగించాము. ఈ నలుబది దినములు ప్రార్థనా కాలంలో దేవుడు ఎన్నో అద్భుత కార్యములు జరిగించాడు. ఎంతో కాలంగా సంఘమునకు దూరమైన

ఒక వ్యక్తి మరలా ప్రార్థనకు రావడం ప్రారంభించాడు. కనుక మేము చాలా సంతోషించాము. నా చుట్టు ప్రక్కల వారు నాకు ముఖ్యులుగా మారారు. దేవుని ప్రేమను యితరులతో పంచుకోవాలనే వాంఛ నాలో ప్రగాఢంగా ఉండేది. నా జీవితం మారిపోయింది. మేమందరం ఒకరి నౌకరము అర్థం చేసుకొనుట ప్రారంభించాము. ఒకరి కొరకు మరొకరం ఉన్నాము అనే నమ్మకం కలిగింది. సహవాసం అనే మాటకు కొత్త నిర్వచనం దొరికింది.

డెన్నిస్ స్మిత్ గారు నిర్వహించిన నలుబది దినముల 'ప్రార్థన-ఆరాధన' నాకు ఎంతో సహాయం చేసింది. ప్రార్థన భాగస్వామిని ఎంచుకొనుట, వారితో కలిసి ప్రార్థన చేయడం, దేవుని సన్నిధిని అనుభవించడం అనే విషయాలను బట్టి అనేకులు నన్ను అభినందించారు.

# ఉపోద్ఘాతము

## వ్యక్తిగత ఉజ్జీవమునకు మెట్లు
## పరిశుద్ధాత్మతో నింపబడుట
## నేనేవిధంగా నిండైన పరిశుద్ధాత్మ జీవితమును ఆకస్మికముగా పొందుట జరిగినది?

ఆగష్టు 14, 2011 వ సం॥లో నేను స్విడ్జర్‌లాండ్‌లోని క్యాండర్‌గ్రండ్ బర్నీస్ హై ల్యాండ్స్ అనే ప్రాంతంలో నివసించుచుండగా ఒక ప్రాముఖ్యమైన బంధము నాకు సుస్పష్టంగా అర్థమైనది. యౌవన కాలంలో ఎందుకు మనం ఆత్మీయ జీవితాన్ని పోగొట్టుకుంటున్నాము అనే విషయాన్ని గ్రహించాను. నా పిల్లల గురించి, మానవ సంబంధాల గురించి ఆలోచించినపుడు తీవ్ర ఆందోళనకు గురి అయ్యాను ఆనాటి నుండి ఈ అంశాన్ని ధ్యానించడం మొదలు పెట్టాను.

**మన వ్యక్తిగత సమస్యలకు, స్థానిక సంఘంలోని సమస్యలకు, సార్వత్రిక సంఘంలో ఉన్న సమస్యలకు కారణం పరిశుద్ధాత్మ మనలో లేకపోవడమే.**

ఒకవేళ ఇదే గనుక మన సమస్య అయితే వెంటనే ఆ సమస్యకు పరిష్కారం కనుగొనాలి. ఈ సమస్యను మనం తొలగించుకుంటే, మిగతా సమస్యలన్నిటికి పరిష్కారం సులువుగా దొరుకుతుంది.

## పరిశుద్ధాత్మ లేమి అనే లోపము గురించి ఎవరెవరు ఏమి అన్నారు?

- **ఎమిల్ బ్రన్నర్:** ప్రముఖ సువార్తిక వేదాంత పండితుడు–"పరిశుద్ధాత్మకు వేదాంత శాస్త్రము సవతి బిడ్డ వంటిది".

- **డి.మార్టిన్ లాయడ్ జోన్స్:** "బైబిల్ విశ్వాసములలో అతి ప్రాముఖ్యమైన పరిశుద్ధాత్మ అను అంశము గతములోను, వర్తమాన కాలంలోను బహునిర్లక్ష్యమునకు గురి అయినది. అందు వలననే సువార్తీకరణ బలహీనమైనది" అని అన్నారు.

- **లీరాయ్ ఈ ఫ్రూమ్ :** "మనకున్న బహు భయంకర సమస్య పరిశుద్ధాత్మ లేక పోవడము"

- **డ్వైట్ నెల్సన్ :** "మన సంఘములు పొగడ్తలు అనే కార్యక్రమములలో ముందుకు

వెడుతున్నాయి. కాని ఇప్పటికైనా మన ఆత్మీయ దివాళా కోరుతనాన్ని అంగీకరించకపోతే, సంఘనాయకులము, కాపరులమైన మనము అలంకారపు క్రైస్తవులుగానే మిగిలిపోతాము".

- **గ్యారి ఎఫ్.విలియమ్స్ :** "ఎడ్వెంటిస్ట్‌లమైన మన జీవితాల్లో పరిశుద్ధాత్మ శక్తి బలహీనంగా పనిచేస్తుంది. కాని ఆ బలహీనమైన పరిశుద్ధాత్మ కూడా ఇంకా సంఘపు సంతోషకర, ఆకర్షణీయ, ఆత్మ ఫలాలతో కూడిన క్రైస్తవ జీవితం జీవించుటకు సహాయపడుతుంది".

- **ఎ.డబ్ల్యు. టోజర్ :** "పరిశుద్ధాత్మ మన యొద్ద నుండి తీసివేయబడితే, 95% మంది మనవలెనే ఆత్మలేకుండా కొనసాగి, ఆ విషయమునే గ్రహించలేని స్థితిలోనికి వెడతారు. ఒకవేళ ఆదిమ సంఘములోనే పరిశుద్ధాత్మ లేకుండ ఉండిన యెడల, ఆనాడు కూడా 95% మంది ఆ విషయమును గ్రహించి ఉండేవారే".

మనము పాఠములను ప్రారంభించక మునుపు ప్రభువైన యేసు పరిశుద్ధాత్మ గురించి ఏమి బోధించారో తెలుసుకుందాం.

# అధ్యాయము-1

# యేసు అనే ప్రశస్త బహుమానం.

## పరిశుద్ధాత్మ గురించి యేసు ఏమని బోధించాడు?
## శక్తివంతమైన యేసయ్య బోధతో నీకు పరిచయం ఉందా?

### మొదటిగా కొన్ని సాక్ష్యములు :

**1. "మొదటి ప్రేమను" తిరిగి పొందుట :**

ఒక సహోదరి నాకిలా వ్రాసారు. నేను నా స్నేహితురాలు కలిసి "నలుబది దినములు", "వ్యక్తిగత ఉజ్జీవమునకు మెట్లు" అనే పుస్తకములను మూడవసారి చదువుచున్నాము. ఈ పుస్తకములను చదువక ముందు మా విశ్వాసము చాలా బలహీనమైనది. "మొదటి ప్రేమ" ను సంపాదించుకోవాలని చాలా ఆకాంక్షించాము. ఈ పుస్తకములు చదివిన తరువాత మేము దానిని పొందుచున్నాము. మా హృదయమంతటితో దేవునికి కృతజ్ఞతలు చెల్లించాము. దేవుడు మా ప్రార్ధనలు విని, జవాబులు ఇవ్వడము, పరిశుద్ధాత్మ క్రియ మాలో జరగడం, మేము ప్రార్ధించిన వారు దీవించబడడం చూసినపుడు మేము చాలా ఆశ్చర్య చకితులమయ్యాము" **-ఎమ్.ఎస్ అనే సహోదరి.**

**2. యేసు మా జీవితాలలో ప్రవేశించాడు :**

మరొకరు ఈ పుస్తకములను గురించి ఈ విధంగా ప్రస్తావించారు.
"ఈ పుస్తకములు మేము ఎంతో ఎదురు చూస్తూ వచ్చిన గొప్ప ఆశీర్వాదాలను మోసుకొని వచ్చాయి. వేరే సంఘములోని వారివలె, మా సంఘములో కూడా ఒక సహోదరి భక్తిలోని విశ్వాస లోపములను గ్రహియించినది. కాని ఈ పుస్తకములను చదువుట ద్వారా దేవుడు మా జీవితములోనికి ప్రవేశించుటయే కాక మమ్మల్ని మార్చివేసాడు. ఇంకను ఆయన కార్యములు మాలో జరుగుచున్నవి. ఒక్కొక్క ఆత్మీయ మెట్టు ఎక్కుచూ, ఆయనకు సమీపముగా జీవించుచున్నాము''
**-ఎస్.కె.అను సహోదరి.**

**యేసు ఏవిధంగా అంతటి ప్రభావ వంతముగా జీవించుచున్నాడు అని యేసు శిష్యులు తమ్మును తాము ప్రశ్నించుకున్నారా? యేసు యొక్క ప్రభావవంతమైన జీవితమునకు**

**ప్రార్ధన కారణమా? అందువలననే వారు ఆయనను "ప్రభువా, మాకు ప్రార్థించుట నేర్పుము" అని అడిగారు. యేసయ్య వారి యొక్క కోరికను మన్నించాడు.**

లూకా 11:1-13 లో ఆయన ప్రార్ధన గురించి నేర్పించిన పాఠము 3 భాగములుగా వుంటుంది.

**మొదటిది** : ప్రభువు ప్రార్ధన

**రెండవది** : అర్ధరాత్రి సహాయం అర్థించిన స్నేహితుడిని ఆదుకొనిన ఉపమానం.

**మూడవది** : తన్ను అడిగిన వారికి పరిశుద్ధాత్మను ఎంతో నిశ్చయముగా అనుగ్రహించును.

ఈ ఉపమానములో కొంతమంది అతిధులు తమ స్నేహితుని యొద్దకు మధ్య రాత్రిలో వచ్చారు. కాని వారికి ఆహారం యిచ్చుటకు అతని యొద్ద ఏమీ లేదు. కాని అతని అవసరతను బట్టి, అతని పొరుగు వాని ఇంటికి వెళ్ళాడు. "నా యొద్ద ఏమియు లేదు" కనుక కాస్త రొట్టెను యివ్వమని అడిగాడు. తన పొరుగువాడు రొట్టె యిచ్చే వరకు అతను అడుగుతూనే ఉన్నాడు. ఇప్పుడు అతని యొద్ద ఆహారం ఉంది-ప్రాణములను నిలుపుకునే ఆహారం దొరికింది-అతనికి అతని అతిధులకు కూడా ఆహారం దొరికింది. ఇతరులతో పంచుకోగలిగినంత ఆహారమును సంపాదించుకున్నాడు.

**యేసు ఇలా చెప్పాడు :** "నా యొద్ద ఏమియు లేదు" అని మనం పరిశుద్ధాత్మ కొరకు విన్నవించు కొనిన యెడల "అటువలె మీరును అడుగుడి, మీకియ్యబడును" (లూకా 11:9) ప్రకారం మనకు లభిస్తుంది అని సెలవిచ్చాడు.

## యేసు యొక్క ప్రత్యేక విన్నపం : "పరిశుద్ధాత్మ కొరకు అడుగుడి"

పరిశుద్ధ గ్రంథంలో మనము ఏవిధంగా పరిశుద్ధాత్మ కొరకు ప్రార్థించాలి అనే ఆజ్ఞ దృఢముగా చెప్పబడినది. అంతే కాకుండా ఈ ఉపమానములో ప్రభువు చాలా ప్రేమతో మనలను బ్రతిమాలుతూ హృదయమునకు అర్ధమయ్యే విధంగా పరిశుద్ధాత్మను పొందుకొనుమని అడగడం గమనిస్తాము. ఈ వచనములను మనము లూకా 11వ అధ్యాయములో ప్రభువు ప్రార్ధనను గురించి నేర్పిన పాఠములో చూస్తాము. ఈ ఉపమానములో పదిసార్లు మనము పరిశుద్ధాత్మను పొందుకునే

ఆవశ్యకతను గూర్చి నొక్కి వక్కాణించాడు. (లూకా 11:9-13) "అటువలె మీరును అడుగుడి. మీకియ్యబడును; వెదుకుడి మీకు దొరుకును; తట్టుడి మీకు తీయబడును. అడుగు ప్రతివానికియ్యబడును, వెదుకు వానికి దొరకును, తట్టు వానికి తీయబడునని మీతో చెప్పుచున్నాను. మీలో తండ్రియైనవాడు తన కుమారుడు చేప నడిగితే చేపకు ప్రతిగా పాము నిచ్చునా? గుడ్డు నడిగితే తేలు నిచ్చునా? కాబట్టి మీరు చెడ్డవారై యుండియు, మీ పిల్లలకు మంచి యీవులనియ్య నెరిగియుండగా, పరలోక మందున్న మీ తండ్రి తన్ను అడుగు వారికి పరిశుద్ధాత్మను ఎంతో నిశ్చయముగా అనుగ్రహించుననెను"

(10వ పుటలో ఈ వచన భాగములలో "అడుగుడి" అనే క్రియాత్మక పదమును ఆరుసార్లు యేసు ఉపయోగించాడు. తరువాత ఆ పదమునకు బదులుగా "వెదకుడి" అని రెండు సార్లు ఉపయోగించి, మరో రెండుసార్లు "తట్టుడి" అనే క్రియాత్మక పదమును ఉపయోగించాడు.

ప్రభువు చాలా స్పష్టంగా మనం పరిశుద్ధాత్మను పొందుకొనుటకు సంకల్పము చేసుకొని ప్రభువును మనం క్రియాత్మకంగా ఆయనను అడుగవలెనని తెలియచేసాడు. చివరిగా ఉపయోగించిన "అడుగుడి" అనే పదం గ్రీకు భాషలో యిప్పుడు జరుగుతూ ఉన్నది అనే క్రియ యొక్క కాలంతో చెప్పబడినది. అనగా మనము అడుగ వలసినది ఒక్కసారి మాత్రమే కాదు కాని, ఎడతెగక అడుగవలెనని అర్ధము. యేసు ప్రభువు పరిశుద్ధాత్మ ఆవశ్యకత గురించే కాకుండా, ఎడతెగక పొందవలెనని ఆదేశించాడు. హృదయ పూర్వకమైన ఆహ్వానం మనకిచ్చుట ద్వారా ప్రభువు మనలను పరిశు ద్ధాత్మతో నింపబడమని మేల్కొలుపుచున్నాడు.

ఇంత త్వరితపెట్టి మనలను పరిశుద్ధాత్మతో నింపబడుమని చెప్పుట వలన, ఆత్మ మనకు ఎంత అవసరమో ఆత్మ లేకపోవుట వలన ఎంత నష్టపోవుచున్నామో అనే విషయమును సుస్పష్ట పరిచాడు. పరిశుద్ధాత్మతో నింపబడు విషయంలో మనము శ్రద్ధను వహించవలెనని ఆయన స్పష్టమైన పిలుపును ఇచ్చాడు. తద్వారా పరిశు ద్ధాత్ముని దీవెనలను నిరంతరము పొందువారముగా మనము ఉండాలని ప్రభువు యొక్క కోరికై యున్నది.

"క్రీస్తు ఉపమాన పాఠములు" అను పుస్తకములో ఈ విధంగా వ్రాయబడినది: "ఒక్కసారి అడిగితే చాలు అని దేవుడు ఎప్పుడూ చెప్పలేదు. ఎడతెగక అడుగమని ఆజ్ఞాపించాడు. విసుగక ప్రార్థించమని చెప్పాడు. విసుగక అడుగుట ద్వారా విన్నపదారునిలో వాస్తవికముగా అడుగుట ద్వారా పొందే ఆశీర్వాదముల కొరకు ఎదురు చూడాలి అనే కోరిక పెరుగుతుంది.[1]

యేసు మూడు ఉదాహరణలను యిచ్చాడు. చెడ్డవారైన తండ్రులే ఊహించలేనంత మంచి యీవులను తమ బిడ్డలకు ఇవ్వగలిగినట్లయితే, మన పరలోకపు తండ్రి ఇంకా ఎక్కువగా తనను పరిశుద్ధాత్మను అడుగు వారికి దయచేయును గదా. మనము అడుగవలసిన విధముగా అడిగినచో మనము తప్పకుండా పరిశుద్ధాత్మను పొందుతామని ప్రభువు చెప్పాడు. ఈ వాగ్ధానము మరియు యితర వాగ్ధానముల ద్వారా విశ్వాసముతో అడిగిన దానిని పొందుకున్నామనే నమ్మకంతో ప్రార్థించాలి.

"ఆయనను బట్టి మనకు కలిగిన ధైర్యమేమనగా, ఆయన చిత్తానుసారముగా మనమేది అడిగినను ఆయన మన మనవి ఆలకించుననునదియే. మనమేమి అడిగినను ఆయన మన మనవి ఆలకించునని మనమెరిగిన యెడల మన మాయనను వేడుకొనినని మనకు కలిగినవని యెరుగుదుము." 1 యోహాను 5:14-15.

పరిశుద్ధాత్మతో నింపమని మనము ఎడతెగక దేవునిని అడుగని యెడల ఎంతో ప్రాముఖ్యమైన విషయాన్ని కోల్పోతున్నాము అనే విషయాన్ని ఈ ప్రత్యేకమైన ఆహ్వానం మనకు తెలియజేయుచున్నది. ఎడతెగక దేవుని ఆశీర్వాదములను పరిశుద్ధాత్ముడి ద్వారా మనము పొందవలెనని ప్రభువు కోరుచున్నాడు.

ప్రార్థన గురించి ప్రభువు చెప్పిన ఈ పాఠము చాలా ప్రాముఖ్యమైనది. పరిశుద్ధాత్మ అనునది దేవుని యొక్క అత్యుత్తమ బహుమానం. ఈ బహుమానం మిగతా దీవెనలన్నింటిని మనకు మోసుకొని వస్తుంది. పరిశుద్ధాత్మ అనే బహుమానమును దేవుడు తన శిష్యులకు కిరీటముగా యిచ్చాడు. ఇది దేవుని ప్రేమకు తార్కాణం. యింతటి విలువైన బహుమానం బలవంతముగా ఒకరి మీదకు నెట్టబడదు. ఎవరైతే ఈ బహుమానం పొందవలెనన్న ఆశను వ్యక్తపరిచి, దాని విలువను గ్రహిస్తారో వారికే అది లభిస్తుంది.

---

1. ఇ.జి. వైట్, "క్రీస్తు ఉపమాన పాఠములు" (1900), పి.145.3.

యేసుకు ఎవరైతే తమ జీవితములను సమర్పించుకుంటారో వారికే పరిశుద్ధాత్ముడు అనుగ్రహించబడతాడు. ఎవరైతే పరిశుద్ధాత్ముడు నిరంతరము నాకు కావాలి అనే సమర్పణ ఎవరు కలిగి వుంటారో వారికి అనుగ్రహించబడును. (యోహాను 15: 4-5).

**సమర్పణ గలిగిన వారి లక్షణములు ఈ విధంగా ఉంటాయి :**

1. దేవుని కొరకు బలమైన తృష్ణ ("ఎవడైనను దప్పిగొనిన యెడల" యోహాను 7:37)
2. దేవుని యందు విశ్వాసము ("నాయందు విశ్వాసముంచు వాడెవడో, లేఖనము చెప్పినట్టు" యోహాను 7:38)
3. దేవుని యందు విశ్వసించి పరిపూర్ణముగా సమర్పించుకొనుట. ("సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడి" రోమా 12:1)
4. ప్రతి విషయములో దేవుని వెంబడించటం. ("దేవుడు తనకు విధేయులైన వారికి" అపొస్తలుల కార్యములు 5:32)
5. సొంత మార్గములను విడిచి, దేవుని చిత్తానుసారమైన మార్గములలో నడుస్తారు. ("నమ్మి బాప్తీస్మము పొందుడి". అపొ. 2:38).
6. చెడును సంపూర్తిగా వదిలి వేయుదురు. ("నా హృదయములో నేను పాపమును లక్ష్యము చేసిన యెడల, ప్రభువు నా మనవి వినక పోవును." కీర్తన 66:18)
7. మన గొప్ప అవసరతను గ్రహించి, అంగీకరించుట. (నా యొద్ద ఏమియు లేదు" లూకా 11:6)
8. ఎడతెగక పరిశుద్ధాత్మ కొరకు ప్రార్థించుట (లూకా 11:9-13)

ఈ వాక్యముల ద్వారా దేవుడు మనమందరము అమూల్యమైన పరిశుద్ధాత్మ అనువరమును పొందవలెనని ఎంతగా ఆశిస్తున్నాడో గ్రహించగలిగామా? "పరిశుద్ధాత్మను పొందుకొనుటకు ముందు చేయవలసిన విషయములను ఆలోచిస్తున్నపుడు, నీలో ఉన్న కొరతలు ఏవో, లోపములు ఏవో గ్రహించగలుగుతావు. నాకు నేను ఒక అలవాటు చేసుకున్నాను, "ఎవడైనను దప్పిగొనిన యెడల నా యొద్దకు వచ్చి దప్పితీర్చుకొనవలెను" యోహాను 7:37 అనువాక్య ప్రకారముగా నన్ను పరిశుద్ధాత్మతో నింపమని ఆకాంక్షతో ప్రార్ధన చేసుకుంటాను.[2]

---

2. వాగ్దానములను ఉటంకించి ప్రార్ధన చేయుట ఎంతో మంచిది. ఈ విషయములు గురించి యింకా ఎక్కువగా తెలుసుకొన కోరినచో "వ్యక్తిగత ఉజ్జీవమునకు మెట్లు" అనే పుస్తకములోని 4వ అధ్యాయం చదవగలరు.

**మనం ప్రార్థించగలము :** "ప్రభువైన యేసు పరిశుద్ధాత్మతో నింపబడుటకు ముందు నేను చేయవలసిన పనులన్ని చేయుటకు అంగీకరించుచున్నాను. ఇప్పుడే ఈ దినమే నీ కార్యమును నాలో జరిగించమని బ్రతిమాలుకొనుచున్నాను" అద్భుతకరుడైన దేవుడు మనకు ముందుగా అవసరమైన వాటిని నెరవేర్చుటకు ఎల్లప్పుడు సిద్ధముగా ఉంటాడు.

**పరిపూర్ణమైన జీవితమునకు పరిశుద్ధాత్మయే మూలము :-**

యేసు ప్రభువు ఎందుకు ఈ లోకములోనికి వచ్చాడు? ప్రభువే యిలా చెప్పాడు. "గొఱ్ఱెలకు జీవము కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితినని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను". యోహాను 10:10). ఈ పరిశుద్ధాత్మ వరముతో నూతన జీవితమును పొందుకొని దానిలో కొనసాగుతూ ఒక ప్రత్యేకమైన పద్ధతిలో జీవించుచు ఆయన రెండవ రాకడ వరకు, నిత్యత్వంలో దేవుని రాజ్యం చేరుకునే వరకు పరిశుద్ధాత్మ అనుభవములో మనము ఉండవలెనని ఆయన కోరుచున్నాడు. అంతేగాక పరిపూర్ణమైన క్రైస్తవ జీవితమునకు పరిశుద్ధాత్మయే మూలము అని మనకు తెలియజేసాడు. "ఎవడైనను దప్పిగొనిన యెడల నా యొద్దకు వచ్చి దప్పితీర్చుకొనవలెను. నా యందు విశ్వాసముంచు వాడెవడో లేఖనము చెప్పినట్టు వాని కడుపులో నుండి జీవజల నదులు పారునని బిగ్గరగా చెప్పెను. తనయందు విశ్వాసముంచు వారు పొందబోవు ఆత్మను గూర్చి ఆయన ఈమాట చెప్పెను. యేసు యింకను మహిమ పరచబడలేదు గనకు ఆత్మ ఇంకను అనుగ్రహింపబడియుండలేదు. (యోహాను 7:37-39) "జీవజల ప్రవాహములు" అనే మాట సంపూర్ణమైన జీవితమునకు పోలికగా ఉన్నది.

**యేసు ఈ భూమి మీద జీవించిన కాలంలో మనకు మాదిరి చూపించాడా?**

"యేసు క్రీస్తు జనన విధమెట్లనగా, ఆయన తల్లియైన మరియ యోసేపునకు ప్రదానము చేయబడిన తరువాత వారేకము కాకమునుపు ఆమె పరిశుద్ధాత్మ వలన గర్భవతిగా ఉండెను." (మత్తయి 1:18).

**యేసు తన బాప్తీస్మము తరువాత ప్రార్థించాడు :**

"పరిశుద్ధాత్మ శరీరాకారముతో పావురము వలె ఆయన మీదికి దిగి వచ్చెను. (లూకా 3:22). ఇలాంటి పరిస్థితులలో ప్రతి దినము పరిశుద్ధాత్మను పొందుట యేసయ్యకు అవసరమా? "ప్రతి ఉదయమున ఆయన నూతనమైన పరిశుద్ధాత్మ బాప్తిస్మము కొరకు పరలోక మందున్న తండ్రికి ప్రార్థించేవాడు"[3]

3. ఇ.జి.వైట్, కాలసూచనలు నవంబరు 21, 1895, 3వ భాగము.

అపొస్తులుల కార్యములలో ఒక నిర్వచనం యివ్వబడినది: "పరిశుద్ధ పరచబడిన ప్రతి వానికి ఒక ఆశ్చర్యకరమైన జ్ఞానము దొరుకుతుంది. అదేమనగా క్రీస్తు ఈ లోకంలో జీవించిన కాలంలో నూతనమైన పరిశుద్ధాత్మ కొరకు ప్రతి దినము ఆయన కృపకొరకు క్రీస్తు ప్రార్ధించేవాడు"[4]

యేసు నిజముగా మనకు గొప్పమాదిరియై ఉన్నాడు. మనలను మనము ప్రశ్నించుకోవాలి : యేసు ప్రభువుకే పరిశుద్ధాత్మ ప్రతి దినము అవసరమైయున్నపుడు మీకు, నాకు యింకెంతగా పరిశుద్ధాత్మను పొందవలసిన అవసరత ఉన్నది?

అపొస్తులుడైన పౌలు యేసు యొక్క మాటల ఆవశ్యకతను గుర్తెరిగాడు. విశ్వాసులుగా మారిన వెంటనే పరిశుద్ధాత్మతో ముద్రించబడాలి అని ఎఫెసులో వున్న సంఘమునకు పౌలు లేఖ వ్రాసాడు. (ఎఫెసి 1:13).

ఎఫెసి 3:16,17లో దేవుని ఆత్మయందు వేరుపారి స్థిరపడాలి అని వ్రాసాడు. ఎఫెసి 5:18లో పౌలు ఎఫెసి సంఘమును దేవుని ఆత్మతో బలంగా ఉండాలని ప్రోత్సహించాడు. "దేవుని ఆత్మను పొందుట అనగా ఎడతెరిపి లేకుండా మరలా మరలా దేవుని ఆత్మతో నింపబడుతూ ఉండాలి."[5]

మన సబ్బాతు బడి పాఠములలో ఎఫెసి 5:18లో వ్రాయబడిన "పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందుట" అనగా ఏమి? అని ప్రశ్న ఇవ్వబడినది. యేసు ప్రభువు తానే వ్యక్తిగతముగా ఒక అర్ధాన్ని యిచ్చాడు. అపొస్తులుల కార్యములు 1:5. "పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునపుడు మీరు పరిశుద్ధాత్మలో బాప్తీస్మము పొందెదరు. బాప్తీస్మము పొందుట అనగా సంపూర్తిగా నీటిలో మునుగుట అని అర్ధము".[6] మునుగుటకు గానూ ఒక వ్యక్తి సంపూర్తిగా మమేకమవ్వాలి. పరిశుద్ధాత్మ బాప్తీస్మమనగా ఒక వ్యక్తి పరిశుద్ధాత్మతో ప్రభావితము చేయబడి, సంపూర్తిగా దేవునితో నింపబడుట అని అర్ధము. ఇది ఒక్కసారిగా వచ్చే అనుభవం కాదు. నిరంతరము ఎడతెరిపి లేకుండా "ఆత్మపూర్ణులై" నింపబడి యుండుడి అని పౌలు ఎఫెసి పత్రిక 5:18 లో వ్రాస్తూ, యేసు తన ముగింపు మాటలలో ఆయన స్ధానంలో పరిశుద్ధాత్ముడు వస్తాడు అనే ఆనందం, నిరీక్షణతో కూడిన విషయాన్ని తెలియజేసాడు. యోహాను 16:7 లో

4. ఇ.జి.వైట్, అపొస్తులుల కార్యములు (1911) పేజి.56.1.
5. జోహన్సేస్ మేజర్, ఆఫ్ డెన్ స్పూరెన్ డెస్ హెలిజిన్ గెస్టస్ (లన్‌బర్గ్ 1999) సీట్ 101.
6. సబ్బాతుబడి పాఠములు జూలై 17, 2014.

ఆశ్చర్యకరమైన విషయములను తన శిష్యులకు తెలియజేసాడు. "అయితే నేను మీతో సత్యము చెప్పుచున్నాను. నేను వెళ్ళిపోవుట వలన మీకు ప్రయోజనకరము. నేను వెళ్ళిన యెడల ఆయనను మీ యొద్దకు పంపుదును"

## ఒక లాభకరమైన క్రొత్త పరిష్కారం

యేసు "నేను వెళ్ళుట మీకు ప్రయోజనకరము" అనే ఆసక్తికర విషయాన్ని వారికి తెలియజేసాడు. వ్యక్తిగతంగా నేను మీతో వుండుట కంటె, పరిశుద్ధాత్మ రూపంలో నేను మీతో వుండుట మీకెంతో ప్రయోజనకరము అనే లాభకరమైన పరిష్కారమును వారికి తెలియపరిచాడు. యేసు తన్నుతాను మితపరచకోలేదు కాని పరిశుద్ధాత్మ రూపంలో అందరితో ఉండుటకు ఆయన సదుపాయం చేసి యున్నాడు.

## ఒక ఉపాధ్యాయుడు మరియు విద్యార్థి సాక్ష్యము

"వ్యక్తిగత ఉజ్జీవమునకు మెట్లు" అనే హెచ్.హౌబెల్ గారి పుస్తకము మా సంఘములో ఇవ్వగా సంవత్సరము క్రితము చదివాను. ఆ పుస్తకమును చదువుచుండగా అంతకు ముందెన్నడు లేని విధంగా దేవునిలో నాకు గొప్ప అనుభవాలు కలిగాయి. అది నన్నెంతో పురికొల్పి, ఉత్సాహపరిచినది. ఆ పుస్తకపు అనుబంధములో ఒక సలహ యివ్వడినది. "బోధన శాస్త్రపు పరిశోధనలో యిలా తెలియజేయబడినది. "ఒక విషయమును మనం సంపూర్తిగా అర్ధము చేసుకోవాలంటే, ఆ విషయమును మనము ఆరు నుండి పదిసార్లు చదవాలి లేక వినాలి." ప్రోత్సాహకరమైన ఈ మాటలు నాలో ఆసక్తిని పెంచి ఆకర్షించాయి. "దీనిని ఒక్కసారైన ప్రయత్నించి చూడండి. ఫలితము మిమ్మల్ని మెప్పిస్తుంది. నేను మూడవసారి ఈ పుస్తకమును చదువుచుండగా మన విమోచకుని ప్రేమ నన్ను బలంగా ఆవరించినది. రెండు నెలలలో నేను ఆరుసార్లు చదివి విలువైన ఆత్మీయ ఫలితములను పొందాను.

మనము ఆయనకు సమీపముగా వెళ్ళునపుడు, ఆయన పరిశుద్ధతను, దయను, ప్రేమను అర్ధము చేసికొనగలము. అప్పటి నుండి రక్షకుడు అనుగ్రహించే ఈ ప్రేమకు దూరం కావాలనుకొనలేదు.

ఉదయమున లేచిన వెంటనే ఆయన సన్నిధిని ఆకాంక్షించే వాడను. దినమంతయు నా తలంపులలో, పనిలో మాటలలో, విద్యా బోధనలో ఆత్మ నడుపుదల కొరకు ప్రార్థిస్తూనే ఉండేవాడను.

ఎవరైనా విద్యార్థి నా సహాయం నిమిత్తం ఎదురు చూస్తున్నపుడు, ఆ విద్యార్థిని పట్టించుకొనుటకు దేవుడు నాకు శక్తిని, జ్ఞానమును ప్రసాదించేవాడు. అప్పటి నుండి నా పని దినములన్నియు సృష్టికర్త యొక్క సన్నిధితో నింపబడినాయి. నా ప్రతి దినము నా దినచర్య అంతటిలో నాకు ప్రభువు సహాయం దొరికేది. ప్రతి దినము వేకువనే ప్రార్థించేవాడను మరియు దినమంతయు పరిశుద్ధాత్మ కుమ్మరింపునకై ప్రార్థించేవాడను. ఈ ప్రార్థనాత్మ అనుభవము నన్ను పరలోక ఆనందమును భూమి మీదనే రుచిచూచునట్లుగా సహాయపడినది. పాఠశాలలోని నా విద్యార్థులు కూడా ఈ పరలోకపు ఆనందమును రుచిచూస్తే ఎంత బాగుండు అనే ఆలోచన వచ్చినది. ఆస్ట్రియా దేశములోని వొరల్‌బర్ ఎడ్వెంటిస్ట్ పాఠశాలలో 10-15 సం॥ల మధ్య వయస్సు గల విద్యార్థులకు బోధిస్తూ ఉండేవాడను. అవకాశములు యివ్వమని దేవునిని ప్రార్థిస్తూ ఉండే వాడను. దేవుడు నా ప్రార్థనలను ఆలకించి పరిశుద్ధాత్మ కార్యములను యౌవనస్థులైన వారి మధ్యలో అద్భుతకరంగా జరిగించుకొనియున్నాడు.

## పదమూడు సం॥ల మూర్ఖపు విద్యార్థి మీద పరిశుద్ధాత్మ వచ్చుట.

పరిశుద్ధాత్మ గురించిన పుస్తకము చదవడానికి ఒక సంవత్సరానికి ముందు ఈ అనుభవం జరిగింది. ఒయాసిస్ వలె నెమ్మదిగా ఉండే మా పాఠశాలలో ఎప్పుడైతే క్రమశిక్షణలేని ఒక క్రొత్త విద్యార్థి చేరాడో, అప్పటి నుండి అల్లరి వాతావరణంలో తరగతి గది నిండిపోయినది. క్రొత్త విద్యార్థికి పదమూడు సంవత్సరములే అయినా మిగతా వారికంటే పెద్దవాడివలె, బలంగా ఉండేవాడు. పాఠశాలలో నేర్చుకున్న ఎన్నో నూతన విషయములు వాటి ఫలితము అంతా క్షణాల్లో నష్టమైపోయింది. **అతని మాటల్లోనే ఆ విషయం తెలుసుకుందాం :**

"నేను యిప్పుడు చదువుచున్న పాఠశాలకు వచ్చినపుడు ఏమి జరుగుబోవుచున్నదో నాకు తెలియదు. రెండవ రోజునే నేను కోపంతో రగిలిపోతూ మా తరగతి గదిలోని ఒక విద్యార్థిని కొట్టాను. ఆ విద్యార్థి నాకంటే బలహీనుడు అయినప్పటికి, అతనిని కొట్టి, మందలించి మరెన్నడు అతనిని చూడకూడదని అనుకున్నాను. తర్వాత నా తప్పు తెలుసుకొని అతనిని క్షమాపణ అడిగాను. ప్రధానోపాధ్యాయుడు నన్ను పిలిపించి మాట్లాడారు. ఆ వెంటనే నాలో నూతన క్రియ జరగడం ప్రారంభమైనది. నేనొక సంఘకాపరి కుమారుడను అయినా మార్పు అనేది పాఠశాలలో ప్రారంభమైనది. అప్పటి నుండి యేసు ప్రభువుతో సమయం ఎక్కువగా గడపడం ప్రారంభించాను".

నేనైతే ఈ విద్యార్థి మార్పుకు ఎంతో సమయం పడుతుంది అని అనుకున్నాను. మొదటిలో గొడవపడేవాడు, తన తప్పు లేమిటో అతనికి తెలుసు, పశ్చాత్తాపపడే వాడే కాని తన స్వశక్తితో తన బలహీనతల మీద జయం పొందలేక పోయాడు. మొదట్లో అయితే అతడు యితరులతో గొడవపడని రోజు లేదు. కాని రోజు రోజుకు కాస్త మార్పు చెందాడు.

ఆరు నెలల తర్వాత అతనిని కేవలం ప్రార్ధనే సంపూర్తిగా దేవునికి దగ్గరగా చేసినది అని చెప్పాడు. ప్రతి ఉదయం అతడు దేవుని శక్తి కొరకు ప్రార్ధించేవాడు. అతనిలో ఉన్న కోపం, దురుసుతనం చాలా వరకు తగ్గిపోతూ వచ్చింది. అతడు పాఠశాలలో చేరి పదకొండు నెలలు అయినది. అతనిలో చాలా వరకు మార్పు వచ్చింది కాని యింకా కోపం, దూకుడు స్వభావం శాశ్వతంగా పోలేదు. అతనికి ఆ స్వభావం సహజంగా వచ్చినది. కొన్ని సార్లు మంచిగా ఉండుటకు ప్రయత్నించేవాడు కాని అది తన వల్ల అయ్యేది కాదు. మా ప్రార్ధనల వలన కాస్త మార్పు వస్తున్నది కాని అతనిలో నూతన ఆత్మ, స్వభావం కనిపించేది కాదు.

ఒక వ్యక్తి కొంచెం సేపు మారిపోయిన వ్యక్తి వలె ఉండి, మరి కొంచెం సేపు పాత స్వభావములోనే ఉండుట వలన ఉపయోగమేమున్నది? అలాంటి సమయంలో "వ్యక్తిగత ఉజ్జీవమునకు మెట్లు" అను పుస్తకమును జ్ఞాపకము చేసుకున్నాను. మంచి సమయమునకు ఆ పుస్తకము నాకు లభించినది. మనలోని పొరపాట్లకు కారణం పరిశుద్ధాత్మ శక్తి లేక పోవడము. సహాయము చేయమని పరిశుద్ధాత్మను కనీసం మేము అడుగలేదనే విషయాన్ని గ్రహించాము.

"వ్యక్తిగత ఉజ్జీవమునకు మెట్లు" అనే పుస్తకము ద్వారా నేను మారిన వెంటనే, ఒక దినాన ఆ అబ్బాయిని తను ఎపుడైనా పరిశుద్ధాత్మ కొరకు ప్రార్ధన చేసుకున్నాడా అని అడిగాను. అతను ఎప్పుడు పరిశుద్ధాత్మ కొరకు అడుగలేదని చెప్పాడు. అప్పుడు అతనిని ఈ పుస్తకం చదువమని ప్రోత్సహించాను. అతనికి ఆ పుస్తకమును నేను యివ్వలేదు కాని అతనే ఆ పుస్తకం యివ్వమని అడిగాడు.

## మరలా అతని మాటలలోనే :

"2012" నవంబరులో మా టీచర్ గారు "వ్యక్తిగత ఉజ్జీవమునకు మెట్లు" అనే ఆసక్తికరమైన పుస్తకమును నాకు యిచ్చారు. చాలా ఆశగా దానిని చదువుటకు ప్రారంభించాను. అంత వరకు పరిశుద్ధాత్ముడు గురించి నాకు పరిచయమే లేదు.

మొదటి రోజే రెండు అధ్యాయాలు సంపూర్తి చేసి, నేను ఎన్నిసార్లు ఈ పుస్తకమును చదివానని అడిగాడు. అతను కూడా చదివిన అధ్యాయములనే మరల మరలా చదువుతూ, ఆ పుస్తకమును 6 నుండి 10 సార్లు వరకు చదవాలని తీర్మానించుకున్నాడు. ఆ పుస్తకం చదివిననాటి నుండి అతడిలో ఎంతో మార్పు వచ్చింది. 2012 డిశంబరు నుండి ఎలాంటి పిడిగుద్దులు, తోపులాటలు లేవు. ఈ మార్పును నేను నమ్మలేక పోయాను. మూర్ఖముగా వున్న ఈ బాలుడు ఎవరెవరిని కొట్టాడో, బాదించాడో యిప్పుడు వారందరితో స్నేహంగా కలిసిమెలిసి వుంటున్నాడు.

అతడు సంపూర్తిగా మారిపోవుటయే కాకుండా మర్యాదస్థుడిగా, సమాధానముగా ప్రవర్తించడం నేర్చుకున్నాడు. తనతోటి విద్యార్థులందరు దీనిని దేవుడు చేసిన కార్యముగా గుర్తించారు. దేవుని కార్యములను ప్రతి దినము చూస్తూ వున్నాము. 2013 జూన్ మాసములో బాప్తిస్మము తీసుకొనుటకు తీర్మానించుకున్నాడు. యిది పరిశుద్ధాత్మ కార్యము. ఒక విద్యార్థికి కారణాలను వివరిస్తూ, వారిని మార్చవచ్చును అని అనుకొనేవాడను. సహనం, వారితో ఎక్కువసేపు మాట్లాడడం వంటి వాటి ద్వారా దీర్ఘకాలిక ప్రయోజనములు వుండవు. దేవుడే నా జీవితములో కల్పించుకొని పరిశుద్ధాత్మ కార్యములను, అసాధ్యమైన విషయములను సుసాధ్యమైనవిగా చేయడం నాకు నేర్పించాడు.

ఒక రోజున ఈ విద్యార్థి పరలోకంలో వుంటాడు. అది దేవుడు చేసిన కార్యము. నేను నా జ్ఞానంతో స్వశక్తితో ఆ విద్యార్థికి సహాయం చేయలేని స్థితిలో ఉండగా, దేవుడు చాలా వేగంగా తన కార్యాన్ని జరిగించాడు. ఈ సంఘటన నన్ను చాలా ప్రోత్సాహపరచినది. దేవునికి అసాధ్యమైన సంఘటన ఏది వుండదని గుర్తెరిగితిని–సి.పి.

**ప్రార్థన : పరలోక మందున్న మా తండ్రి అత్యవసరకరమైన పరిశుద్ధాత్మ కొరకు అడుగమని నీవిచ్చిన ఆహ్వానమును బట్టి వందనములు. నా జీవితం యేసుతో నింపబడునట్టి దైవశక్తిని దయచేయుము. నా జీవితంలో ప్రతి విషయంలో దేవుని శక్తి నాకు దయచేయుము. నా వ్యక్తిత్వాన్ని మార్చి నన్ను దేవుని రాజ్య వారసునిగా చేసిన పరిశుద్ధాత్మకై నీకు వందనములు. నన్ను నేను నీకు సంపూర్తిగా సమర్పించుకొనుచున్నాను. నన్ను అంగీరించి నీ దీవెనలు దయచేయు చున్నందులకై వందనములు. నేను ఆత్మీయంగా ఎదుగుటకు యింకను పరిశుద్ధాత్మ గురించిన జ్ఞానమును దయచేయుము. ఆమేన్.**

# అధ్యాయము-2

## మన సమస్యలకు కేంద్ర బిందువు ఏమిటి?

## మన సమస్యలకు ఆత్మీయ కారణలేమైనా వున్నాయా?

## పరిశుద్ధాత్మ లేక పోవుటయే దానికి కారణమా?

## సమస్యలకు కారణాలు

**బైబిల్ చెప్పునదేమనగా :** "శరీరానుసారులు శరీర విషయముల మీద మనస్సు నుంతురు; ఆత్మానుసారులు ఆత్మ విషయముల మీద మనస్సు నుంతురు." (రోమా 8:5-7). "మీ భోగముల నిమిత్తము వినియోగించుటకై దురుద్దేశముతో అడుగుదురు" (యాకోబు 4:2-3)

మన ప్రియ ప్రభువు మనలను ప్రేమతో, ఎడతెరిపి లేకుండ పరిశుద్ధాత్మ కొరకు అడగమని ఆహ్వానించుచున్నాడు. (లూకా 11:9-13). ప్రతి దినము పరిశుద్ధాత్మ కొరకు ప్రార్ధించవలెనన్న విషయం మనం అర్ధం చేసుకోవాలి. మూడవ అధ్యాయంలో యింకా ఎక్కువగా ఈ విషయం తెలుసుకుంటాము.

"చాలా మంది క్రీస్తు గురించి, పరిశుద్ధాత్మ గురించి మాట్లాడతారు కాని ఏలాంటి లాభము పొందరు. వారు తమ ఆత్మను సంపూర్తిగా పరలోక శక్తికి లోబరచరు"[7]. "మేము ఉజ్జీవము కొరకు గత కొంతకాలముగా ప్రార్ధనచేయుచున్నాము. యిది చాలా విలువైనది. "పరిశుద్ధాత్మతో బాప్తిస్మము పొందిన సంఘాలు ఈరోజున మనకు కావాలి".[8] "దేవుని శక్తిని సంపాదించుకొనుటకు ఒకే ఒక మార్గమైన పరిశుద్ధాత్మను బహుమానంగా మన మెందు వలన దానిని సంపాదించుకోవాలనే ఆకలి దప్పులు లేకుండా వుంటున్నాము? మన మెందువలన పరిశుద్ధాత్మ గురించి మాట్లాడుకొనడం లేదు, ప్రార్ధించుట లేదు, బోధించుట లేదు?"[9] ఉజ్జీవం రావాలంటే ప్రార్ధన చేయాలి, ప్రార్ధన చేయడమే కాదు కాని "పరిశుద్ధ గ్రంథంలో వున్న వాక్యానుసారమైన జీవితమును మనం ఆచరణలో జీవించాలి"[10] అని మార్క్ ఫిన్లీ గారు చెప్పారు. నేనిప్పుడు మిమ్మును వ్యక్తిగత ఉజ్జీవము కొరకు మెట్లు ఎక్కుటకు ఆహ్వానించవచ్చునా?

---

7. ఇ.జి.వైట్ యుగముల ఆకాంక్ష (1898) పేజి. 672.
8. ఇ.జి.వైట్ మాన్యుస్క్రిప్ట్ రిలీజెస్, వాల్యూం 7, పేజి.267.
9.ఇ.జి.వైట్, 'సంఘ సాక్ష్యములు' వాల్యూం 8, పేజి. 22
10. మార్క్ , ఏ.ఫిన్లీ, "మరలా ఉజ్జీవింప చేయును" పేజి. 25

అనేక మంది ఈ మెట్లు ఎక్కి శక్తివంతమైన, విజయవంతమైన జీవితాలను గడుపుచున్నారు.

మొదటగా సమస్యను అంచనా వేద్దాము. సరిగా అంచనా వేయని యెడల అనవసరమైన ప్రాముఖ్యతలేని విషయాలను పరిగణలోనికి తీసుకునే ప్రమాదం వుంటుంది. మనం పరిష్కారము కొరకు దేవునివైపు చూడాలి. ఆ పరిష్కారము గొప్ప ఆశీర్వాదము వైపు మనలను నడిపిస్తుంది.

పరిశుద్ధాత్మ మనలో లేదు అంటే మనం చేసే ప్రతి ఒక్క పని వ్యర్ధమై పోయిందని అర్ధం కాదు. మనం ఎన్నో మంచి పనులు చేసాము, యింకను చేయబోవుచున్నాము. మన ప్రయత్నము లన్నిటిని దేవుడు ఇంతవరకు దీవిస్తూనే వున్నాడు. కాని మనం పరిశుద్ధాత్మతో నింపబడినచో యింకను గొప్పవైన ఫలితాలను, దీవెనలను సంపాదించుకొని, పరిశుద్ధాత్మతో దగ్గరగా జీవిస్తాము..

"అరవై సం॥లు దేవుడు లేకుండా బ్రతికిన వారికంటే, దేవుని యెడల భయభక్తులతో సమర్పించుకున్న వారిని ఆరు నెలలలో గొప్పచేసి దీవించగలడు"[11] అని హెన్రీ. టి. బ్లాక్ ఎబి అన్నారు.

మనము వెంటనే దేవుని యొక్క సరియైన మార్గములో ఆయన నాయకత్వం క్రిందకు వెళ్ళిన యెడల ఫలితములు ఎంతో ఆశాజనకముగా వుండి, అదే సమయంలో మనం దేవుని ఆత్మతో నింపబడతాము.

ఉదా: ఒక వ్యక్తి యొద్ద ఒక ప్రసంగం వుంది. బోధించిన తర్వాత ఒకరో, యిద్దరో లేక ఎవరూ అంగీకరించలేదు లేదా అందరూ అంగీకరించారు అనుకుందాం. ఒకవేళ అందరూ ఆ వాక్యమును విని మారిపోయి, క్రియాత్మకమైన క్రైస్తవ జీవితం జీవిస్తే అది ప్రభావంతమైన ప్రసంగం, పరిశుద్ధాత్మ వలన దొరికిన ప్రసంగం అని అర్ధం.

**మూడు రకముల వ్యక్తులు-దేవునితో వారికి ఉన్న వ్యక్తిగత సంబంధములు :**

దేవునితో వ్యక్తులకున్న సంబంధ బాంధవ్యాలను బట్టి ఈ మూడు రకముల వ్యక్తులను ప్రత్యేకిస్తుంది. ఈ మూడు గుంపులలో ఉన్న వారిలో ఒక్కొక్క గుంపులో ఉన్న వ్యక్తులకు వివిధములైన వ్యక్తిత్వాలు, తల్లిదండ్రుల ప్రవర్తన, వారికిచ్చిన తర్ఫీదు, వయస్సు, సంస్కారము, విద్య మొ॥గు వాటిని బట్టి ప్రజల జీవన సరళి ఉంటుంది. ఇన్ని రకముల వ్యక్తులలో మూడు రకములైన భావాలు దేవుని యెడల కలిగి ఉంటారు.

11. హెన్రీ టి.బ్లాక్ ఎబి, డెన్ విల్లెన్ గొట్టిస్ ఎర్కెన్నెన్ అండ్‌టన్ (దేవునిని అనుభవించుట: దేవుని చిత్తం చేయుట), (క్యాసెల్, 2002) పేజీ 31.

1. దేవునితో సంబంధం లేని వారు- పరిశుద్ధ గ్రంథం వీరిని ఒక వ్యక్తి అని పిలుస్తుంది.
2. సంపూర్ణంగా దేవునితో సంబంధం గలవారు-వీరిని పరిశుద్ధ గ్రంథం ఆత్మానుసారులు పిలుస్తుంది.
3. కొందరిలో నటనతో కూడిన సంబంధం వుంటుంది. పరిశుద్ధ గ్రంథం వీరిని శరీరానుసారులని పిలుస్తోంది.

"వ్యక్తి" "ఆత్మీయం" "శారీరక" అనే పదాలు రూపాంతరం చెందినవి కాదు. అవి కేవలం ఒక వ్యక్తికి దేవునితో వున్న వ్యక్తిగత సంబంధాన్ని తెలియజేస్తాయి. 1 కొరింధి 2:14-16, మరియు 1 కొరింధి 3:1-4 వచనములలో ఈ మూడు గుంపుల వారు మనకు కనిపిస్తారు. యిప్పుడు మనము ఒక సహజమైన వ్యక్తి గురించి మాత్రమే పరిశీలిద్దాము. ఈ వ్యక్తి లోకంలో జీవిస్తుంటాడు. సంఘంలో వుండే రెండు రకముల గుంపుల వారిని గమనిస్తే అసలు సమస్య ఎక్కడ దాగి వుంది అనే విషయం మనం గ్రహించగలము. మనము ఏ వర్గమునకు చెందిన వారమో గ్రహించుకొనడం ప్రాముఖ్యమైన విషయం. ఈ విధంగా పరిశీలించుకొనుట వలన మనలను మనము పరీక్షించుకుంటాము. యితరుల జీవితముల వైపు కాకుండా మన జీవితాలను పరిశీలించుకుంటాము.

## ప్రకృతి సంబంధమైన మనుష్యుడు

"ప్రకృతి సంబంధమైన మనుష్యుడు దేవుని ఆత్మ విషయములను అంగీకరింపడు. అవి అతనికి వెఱ్ఱితనముగా ఉన్నవి. అవి ఆత్మానుభవము చేతనే వివేచింపదగును గనుక వాటిని గ్రహింపజాలడు".(1కొరింధి 2:14). ప్రకృతి సంబంధమైన మానవులకు పరిశుద్ధాత్మతో ఏ సంబంధము ఉండదు. వారు ప్రపంచములో లోకస్థులవలె జీవిస్తూ దేవుని గురించి పట్టించుకొనకుండా చాలా అరుదుగా మాత్రమే దేవుని గురించి వెదకెదరు.

## సంఘములో వుండు ఆత్మానుసారులు-శరీరాను సారులు

సంఘములో ఈ రెండు వర్గములవారు వుందురని 1 కొరింధి 2,3 అధ్యాయములలోను,రోమా 8:1-17 మరియు గలతి 4 మరియు 6 అధ్యాయములలో వ్రాయబడినది. ఈ రెండు వర్గముల వారు దేవునితో సంబంధమును కోరుకుంటారు. ఎందుకనగా మనకు పరలోకమునకు సంబంధము కలిగించేది కేవలం పరిశుద్ధాత్మ మాత్రమే. "మన హృదయములు పరిశుద్ధాత్మ, కార్యములకు ప్రభావితం చేయబడకపోతే, దేవుని దీవెనలను పొందలేము". [12]

12. ఇ.జి.వైట్, వ్యాక్టెండే స్వూరెన్ (స్టెప్స్‌టు క్రైస్ట్) పేజి. 69.

# ఆత్మానుసారుడైన సంఘ సభ్యుడు

"ఆత్మ సంబంధియైన వాడు అన్నిటిని వివేచించును గాని అతడెవని చేతనైనను వివేచింపబడదు. ప్రభువు మనస్సు ఎరిగి ఆయనకు బోధింపగల వాడెవడు? మనమైతే క్రీస్తు మనస్సు కలిగిన వారము". 1 కొరింథి 2:15-16 చదువుదాము.

యెషయా 40:13 "యెహోవా ఆత్మకు నేర్పిన వాడెవడు? ఆయనకు మంత్రియై ఆయనకు బోధపరిచిన వాడెవడు? "

ఆత్మానుసారుడైన వ్యక్తే నిజమైన క్రైస్తవుడు. అతడు "ఆత్మానుసారుడు" ఎందుకనగా అతడు పరిశుద్ధాత్మచే నింపబడ్డాడు. ఆత్మానుసారుడైన వ్యక్తిని గుర్తించాలంటే కావాల్సిన కొలమానం ఏదనగా పరిశుద్ధాత్మతో అతనికి వున్న సంబంధము. అటువంటి వ్యక్తి పరిశద్ధాత్మతో మంచి ఎదుగుదలతో నిండిన సంబంధము కలిగి యుంటాడు. యేసును తన జీవితంలో కేంద్ర బిందువుగా కలిగి ఉంటాడు. వారి హృదయ సింహాసనము మీద యేసు ఆసీనుడై యుంటాడు. ఆత్మీయ అనుభవముతో నింపబడిన వ్యక్తి ప్రతి ఉదయం తనను తానుగా తనకున్న సమస్తమును ప్రభువుకు సమర్పించుకొనడము ఒక నియముగా ఉంచుకుంటాడు. అటువంటి వ్యక్తిని లవొదికయ సంఘ భాషలో "వెచ్చగా" "వేడిగా" వున్న వ్యక్తి అనియు పదిమంది కన్యకల ఉపమానము ప్రకారము అతనిని "బుద్ధిగలిగిన వ్యక్తి అనియు పిలువబడతాడు. రోమా పత్రిక 8:1-17 మరియు గలతీ 5వ అధ్యాయము ఆత్మానుసారుడైన వ్యక్తి గురించి మరి ఎక్కువగా వివరిస్తుంది. ఆత్మానుసారుడైన ఈ వ్యక్తి "సమృద్ధియైన జీవంతో" (యోహాను 10:10) నింపబడిన అనుభవములను మరియు పౌలు చెప్పినట్లుగా "దేవుని సంపూర్ణతయందు పరిపూర్ణతను" కలిగియుంటాడు. (ఎఫెసి 3:19, కొలస్సి 2:9)

# శరీరానుసారుడైన సంఘ సభ్యుడు

ఒక వ్యక్తి గత కొంత కాలంగా కావొచ్చు లేక అనేక సంవత్సరములుగా శరీరానుసారముగా నడుచుకుంటూ వుండవచ్చు. అలాంటి వ్యక్తులను చూచినపుడు నేను కూడా శరీరానుసారమైన వ్యక్తినేమో అని సహజంగా అన్పిస్తుంది కాని చింతించనవసరం లేదు ఎందుకనగా నీవు వెంటనే ఆ పరిస్థితిని తప్పించుకొనగలవు. పరిశుద్ధాత్మతో నీ జీవితం నిండి వుంటే ఆ ఆత్మ నిన్ను పూర్ణానందముతో నిండిన అనుభవంలోనికి నడిపిస్తుంది. శరీరానుసారంగా వుండే అనేక మంది క్రైస్తవులు

గొప్ప విశ్వాసం సంపాదించుకోవాలని కోరుకుంటారు. వారి అమాయకత్వం వారి తప్పుకాదు. పరిశుద్ధాత్మ ద్వారా నీవు క్రీస్తులో జీవించినపుడు మాత్రమే నీవు పరిపూర్ణమైన ఆనందమును పొందగలవు. యేసు ప్రభువు యోహాను 15:11లో ఈ విధంగా అన్నాడు. "మీ సంతోషము పరిపూర్ణము కావలెను" పరిపూర్ణ సంతోషము నీలో వుంటే నీవు జీవితంలో సమృద్ధి జీవమును పొందుకుంటావు. (యోహాను 10:10), నీకు నిత్యజీవమునకు సంబంధించిన స్థిరమైన పునాదిని ఏర్పరచుకుంటావు.

ప్రార్థన : **"పరలోకపు తండ్రి, నా యిష్ట పూర్వకంగా నన్ను నేను ఒక ప్రశ్న అడుగుకునే మనస్సునివ్వండి. నేనొక శరీరానుసారుడైన క్రైస్తవుడనైతే, ఆవిషయమును గ్రహించే శక్తిని నాకు దయచేయుము. నీ చిత్తము మాత్రమే చేయు మనస్సును నాకు ప్రసాదించుము. సంతోషకరమైన క్రైస్తవ జీవితమునకు నన్ను నడిపించుము. సమృద్ధి జీవమును, నిత్యజీవమును ప్రసాదించుము. దయచేసి నా హృదయమును నూతన పరచుము. దేవా నా ప్రార్థన ఆలకించినందుకు వందనములు". ఆమేన్.**

అపొస్తలుడైన పౌలు శరీరానుసారులు గురించి కొరింథీయులకు ఏమి సెలవిచ్చాడో పరిశీలిద్దాము."సహోదరులారా, ఆత్మ సంబంధులైన మనుష్యులతో మాట్లాడినట్లు నేను మీతో మాటలాడలేక పోతిని. శరీర సంబంధులైన మనుష్యులే అనియు, క్రీస్తునందు పసిబిడ్డలే అనియు, మీతో మాటలాడవలసి వచ్చెను. అప్పటిలో మీకు బలము చాలకపోయినందున పాలతోనే మిమ్మును పెంచితిని గాని అన్నముతో మిమ్మును పెంచలేదు. మీరింకను శరీరసంబంధులై యుండుట వలన ఇప్పుడును మీరు బలహీనులైయున్నారు కారా? మీలో అసూయయు కలహమును ఉండగా, మీరు శరీర సంబంధులై మనుష్యరీతిగా నడుచుకొనువారు కారా? ఒకడు నేను పౌలు వాడను, మరియొకడు-నేను అపోల్లో వాడను, అని చెప్పునపుడు, మీరు ప్రకృతి సంబంధులైన మనుష్యులు కారా? " 1 కొరింథి 3:1-4. "యిక్కడున్న వర్గపు ప్రజలకు పరిశుద్ధాత్మ ఒక ప్రమాణముగా వున్నది. అని చెప్పగలమా? ఈ కొన్ని వచనములలో పౌలు నాలుగు సార్లు "శరీరానుసారమైన" అను మాటను ఉపయోగించాడు. శరీర సంబంధమైన అనగా అర్థము ఏమిటి? ఒక వ్యక్తి తన స్వశక్తి మీద, తన సామర్థ్యం మీద ఆధారపడి జీవిస్తాడు. కనుక అతను పరిశుద్ధాత్మను పొందుకోడు. లేక సంపూర్తిగా పరిశుద్ధాత్మతో నింపబడడు.

ఈ వర్గములో వుండేవారు ఏదో పాపపు సందడితో నింపబడి వుంటారు అని

అనుకుంటాము. కాని అనేకమైన కారణాల్లో అదొక్క కారణం మాత్రమే. మానవులలో వుండే వర్గాలలో ఒక వర్గానికి, మరో వర్గానికి మధ్య ఎన్నో వ్యత్యాసాలు వుంటాయి.

శరీరానుసారులైన మనుష్యులను పౌలు "ప్రియమైన సహోదరులారా" అని సంభోదిస్తున్నాడు. తద్వారా మనకు పౌలు సంఘస్థులతో సంభాషిస్తున్నాడని తెలుస్తుంది. ఆత్మానుసారమైన మనుష్యులతో మాట్లాడురీతిగా శరీరానుసారులతో పౌలు మాట్లాడలేకపోయాడు. ఎందుకనగా వారు పరిశుద్ధాత్మతో నింపబడలేదు. సరిగా దేవుని ఆత్మ వారిలో పనిచేయుట లేదు. వారిని "క్రీస్తునందు పసిబిడ్డలు" అని పిలుచుచున్నాడు. దీనిని బట్టి వారు సరిగా విశ్వాసములో ఎదగలేదు. కొందరికి పరిశుద్ధ గ్రంధపు పరిజ్ఞానము విస్తారంగా వుంటుంది కాని వారు దేవుని ఆత్మతో నింపబడరు. ఆత్మీయ ఎదుగుదల అనేది మనము సంపూర్తిగా దేవునికి సమర్పించుకొని, పరిశుద్ధాత్మతో ఎల్లప్పుడు కొనసాగుట ద్వారా పొందగలము.

శరీర సంబంధమైన క్రైస్తవులు అసంతృప్తితో, నిరాశతో, లక్ష్యములు లేకుండా ఆత్మీయ జీవితంలో కొనసాగుతూ వుంటారు. మన సంఘాలలో యింకొంత మంది వుంటారు " మేము పాపులము" పాపము పోగొట్టుకొనుటకు మేమేమి చేయలేము అని సరిపెట్టుకునే వారు కొందరుంటారు. యింకొంతమంది శరీరానుసారులు అయిన క్రైస్తవులు చాలా ఉత్సాహంగా వుంటారు. వారికి బైబిల్ తెలుసు కనుక సంతోషంగా వుంటారు. శరీరానుసారులైన సంఘ సభ్యులు సంఘ కార్యక్రమాలలో చాలా చురుకుగా వుంటారు. కొందరు నాయకులుగా స్థానిక సంఘాలలో వుంటారు. యింకొందరు పరిపాలకులుగా వుంటారు. యింకా ఏదో చేస్తుంటారు దేవుని కొరకు.

"ఆ దినమందు అనేకులు నన్ను చూచి–ప్రభువా, ప్రభువా మేము నీ నామమున ప్రవచింపలేదా? నీ నామమున దయ్యములను వెళ్ళగొట్టలేదా? నీ నామమున అనేక అద్భుతములు చేయలేదా? అని చెప్పుదురు. అప్పుడు నేను మిమ్మును ఎన్నడును ఎరుగను, అక్రమము చేయువారలారా, నా యొద్దనుండి పొండని వారితో చెప్పుదును." మత్తయి 7:22,23

ఇక్కడ సమస్య ఎక్కడున్నది? యేసు చెప్పాడు "నేను మిమ్మును ఎరుగను" అని. దేవునితో వారికి నిజమైన సంబంధం లేదు, సంబంధం వున్నట్లుగా నటించారు. వారికి నిజమైన సమర్పణ కాని దానిని కొనసాగించుకొనుట కాని జరుగలేదు. యేసు పరిశుద్ధాత్మ రూపంలో వారి హృదయములలో నివసించలేదు. వారికి క్రీస్తుతో వ్యక్తిగత సంబంధము లేదు"[13] "కనుక క్రీస్తుతో వారికి బహిరంగ సంబంధము

13. ఇ.జి.వైట్, యుగముల ఆకాంక్ష (1898) 676 పుట.

వుండదు" క్రీస్తు ఎప్పుడు మన హృదయంలో ఉంటాడు? దీనిని గురించి నేను కొన్ని గంభీరమైన విషయములను చదివాను. వాటిని ప్రస్తావించకముందు, మనము పరిశుద్ధాత్మను పొందియుంటే, బలహీనతల నుండి ఎలా విడుదల పొందగలమో చూద్దాము. "దేవుని ఆత్మ, పరిశుద్ధాత్మ కాని ఆత్మతో విభేదిస్తుంది. చెడు మాట్లాడుట ద్వారా కొందరు క్రీస్తును తృణీకరించవచ్చు, మరి కొందరు బుద్ధిహీనపు మాటల ద్వారా, అసత్యము, నిర్దయతో కూడిన మాటల ద్వారా, పాపపు సంతోషము వెనుక పరుగిడుతూ జీవిత బాధ్యతలను తృణీకరించేవారు. అమర్యాదస్థులుగా, లోకస్థులుగా, తన స్వంత ఆలోచనలను ఆధారం చేసుకుని, తమ్మును తాము సమర్ధించుకొనుచు, అనుమానములను పెంచి పోషించుకుంటూ, బాధలు కొనితెచ్చుకునే వారిగా చీకటిలో నివసిస్తూ వుంటారు. ఈవిధంగా జీవించే వారు బాహాటంగా క్రీస్తు మాలో లేడు అని దేవుని తృణీకరించుచున్నారు".[14]

దేవుని కృప ద్వారా ఆ స్థితిని మార్చుకోవచ్చు. ఈ విషయాలను మరలా 3వ మరియు 5వ భాగములలో చూడబోతున్నాము.

## మన జీవితములను దేవునికి సమర్పించు కొనడానికి తీర్మానించుకొనుట ఎందుకు ముఖ్యము?

దేవుని వాక్యము రోమా 12:1 లో ఈ విధముగా సెలవిచ్చుచున్నది:
"కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమును బట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది."

"దేవుడు మనలను స్వస్థపరచాలని కోరుకుంటున్నాడు. మనలను అహంభావం నుండి పాపపు బానిసత్వం నుండి విడిపించాలని కోరుకుంటున్నాను. కాని మనము సంపూర్ణమైన మార్పును కలిగి యుండాల్సిన అవసరం వుంది. మన స్వభావం సంపూర్తిగా మారిపోవాలి. మనలను మనము సంపూర్తిగా దేవునికి సమర్పించుకోవాలి".[15] మన అహంభావం, ద్వేషం, కోపం, చిరాకులు అను బలహీనపు ప్రవర్తన నుండి మనలను విడిపించాలని దేవుడు కోరుకుంటున్నాడు.

"మనలను మనము దేవునికి సమర్పించుకోవాలని దేవుడు మనలను ఆహ్వానిస్తూ వున్నాడు. ఆయన చిత్తాన్ని మనలో నెరవేర్చాలని దేవుడు ఎదురుచూస్తున్నాడు. పాపము నుండి విడుదలను పొంది దేవుని కుమారులవలె స్వాతంత్ర్యమును అనుభవించాలని దేవుని ఆశయై యున్నది"[16]

14. ఇ.జి.వైట్, యుగముల ఆకాంక్ష (1898) 349వ పుట.
15. ఇ.జి.వైట్, క్రీస్తు యొద్దకు మెట్లు (1892) 43వ పుట.
16. ఇ.జి.వైట్, క్రీస్తు యొద్దకు మెట్లు (1892) పుట. 43.

"కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవయాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని, దేవుని వాత్సల్యమును బట్టి మిమ్మును బతిమాలు కొనుచున్నాను." రోమా 12:1

నూతన జన్మద్వారా మనం చేసుకున్న తీర్మానానికి దేవుడు జవాబిస్తాడు (యోహాను 3:1-21). దీని తర్వాత దేవునికి సంపూర్తిగా లొంగిపోవాలి. (యోహాను 15:1-17). దీని గురించి యింకా సవివరంగా 3వ భాగంలో ధ్యానిద్దాం.

**దేవునికి సంపూర్ణంగా సమర్పించుకొనుటను గురించి మోరిస్ వెండెన్ యిలా అన్నారు:**

"పాక్షికంగా దేవునికి సమర్పించుకోవడం అనేది లేనే లేదు. ఏదో పాక్షికంగా దేవునికి సమర్పించుకున్నాను అని ఎవరైనా అంటే, అది ఎలా వుంటుందంటే, ఏదో నేను కాస్త గర్భం ధరించానని చెప్పినట్లుగా వుంటుంది. నీవు లేక నీవు కాకుండుట అనేది ఉంటుంది కాని, మధ్యస్థం అనేది ఉండదు."[17]

అనుదిన సమర్పణ గురించి ఎలెన్ వైట్ యిలా అన్నారు: "దేవునితో సహ పనివారుగా వుండేవారు మాత్రమే, దేవా నేను, నాకున్నదంతా నీదే అని చెప్పగలిగే వారందరు దేవుని కుమారులుగా, కుమార్తెలుగా పిలువబడతారు" [18]

కనుక ఒక వ్యక్తి సంఘంలో వుంటూనే తప్పిపోయిన స్థితిలో వుంటాడు. ఎంత విచారము! (10 మంది కన్యకల ఉపమానము మరియు లవొదికయ సంఘ పరిస్థితులు దీనికి ఉదాహరణగా నిలుస్తాయి.)

## శరీరానుసారమైన క్రైస్తవ్యాన్ని గుర్తించడం ఎందుకు కష్టసాధ్యము?

శరీరానుసారుడైన మనుష్యుడు "మతము" అనే ముసుగులో వుండుట వలన దేవునితో వ్యక్తిగత సంబంధాన్ని, రక్షణ భాగ్యాన్ని తన జీవితంలో కోల్పోతున్నాను అనే విషయాన్ని గ్రహించడు. మన జీవితాన్ని పరిపాలించడానికి మనం క్రీస్తును అనుమతించకపోతే, దేవుడు తలుపు వెలుపల నిలబడతాడు. (ప్రకటన 3:20) ఆయన యింకా ఏమంటున్నాడంటే నీలో మార్పు రాకుంటే, నానోట నుండి ఉమ్మివేస్తానని హెచ్చరించాడు.

ఇంకొక ముఖ్యమైన విషయం ఏమనగా, బలమైన బైబిల్ సిద్ధాంతములు, బలమైన నడిపింపు మనకున్నది. యింకా మనము నేర్చుకొనుటకు సంసిద్ధులమైయున్నాము.

17. మోరిస్ వెండెన్, 95 "విశ్వాసం ద్వారా నీతినొందుట" పుట 63.
18. ఇ.జి. వైట్, యుగముల ఆకాంక్ష, 623 పుట.

మనము సత్యాన్ని అనుసరించు చున్నాము. అది మనలను విస్మయ పరచుచున్నది. మనకు విస్తారమైన జ్ఞానమున్నది. మనం మంచి విషయములను మాట్లాడతాము. అందుకే శరీర సంబంధ విషయములను మాట్లాడానికి యిబ్బంది పడతాము. నేను పరిశుద్ధాత్మతో నిజమైన సంబంధం కలిగివుంటే యిలా జరుగుతుందా? లేని యెడల నేనెప్పుడు ఈ వ్యత్యాసమును గ్రహించుకుంటాను?

**ఒక సంఘకాపరి యిలా వ్రాసారు:** "నాకు ఒక సహోదరి యొద్ద నుండి ఫోను వచ్చింది. ఆమె మా 40 దినముల ఉపవాస ప్రార్ధనలలో పాల్గొనుచున్నది. (5వ అధ్యాయములో 40 దినముల ప్రార్ధన వివరములు యివ్వబడ్డాయి.) ఈఉపవాస ప్రార్ధనలు ఆమెను మార్చివేసినట్లు మాకు సమాచారమిచ్చారు. తన ఆధ్యాత్మిక జీవితంలో యిన్నాళ్ళు ఏం కోల్పోయినదో గ్రహించి ఆశ్చర్యమునకు లోనైనది. ఇప్పుడైతే తను పరిశుద్ధాత్మను సంపాదించుకున్నానన్న విషయం ఆమెకు తెలుసు. మీరందరు ఆమె సాక్ష్యం వింటే బాగుండని కోరుకుంటున్నాను. మొదటి సారిగా నేను దేవునితో సంబంధమును కలిగియుండుటను గ్రహించానని ఆమె చెప్పింది. చుట్టు ప్రక్కల వారు కూడా ఆమెలో వచ్చిన మార్పును చూడగలిగారు".[19] ఒక వ్యక్తి తను ఏదో పోగొట్టుకుంటున్నానని అనుకుంటున్నాడు కాని అదేంటో గ్రహించుకోలేకపోతున్నాడు. చాలా మందికి కోరిక వున్నది కాని ఏమి కావాలి? దానిని పొందుట ఎలా? అనే గ్రహింపు లేకుండా ఉంటున్నారు. 1కొరింధి 3:1-4 వచనములలో "యింకను" అనే మాటను బట్టి దేవునికి వందనములు. "మీరింకను శరీర సంబంధులై యుండుట వలన" అనే మాటలను బట్టి శరీర సంబంధియైన మానవుడు ఆత్మీయ అనుభవము పొందుటకు అవకాశమున్నది అని తెలియచేయుచున్నది. ఎవరూ శరీర సంబంధిగా నుండనవసరం లేదు. శరీర సంబంధి సంఘములోనే వున్నాడు కనుక ఈ విషయమును గ్రహించుకొని, తనను తాను మార్పు చేసుకోవాలి. నీవు యింకా ఎలా ఆత్మసంబంధివిగా ఎదగగలవో యింకొంచెం ముందుకు వెళ్ళాక తెలుసుకుందాము.

**అసూయలు, వివాదములు గురించి**: 1కొరింధి 3:3లో "మీలో అసూయయు, కలహమును ఉండగా మీరు శరీర సంబంధులై మనుష్యరీతిగా నడుచుకొనువారు కారా?" శరీర సంబంధులు దేవుని ఆత్మ వున్న వారు కారని పౌలు ఋజువు చేసాడు.

---

19. ఈమెయిల్ ద్వారా హెచ్.హౌబియల్, ఫిబ్రవరి 15, 2012న అందినది.

అంతేకాక "మీరు శరీర సంబంధులై మనుష్యరీతిగా నడుచు కొనుచున్నారు. యితరుల వలె అని అన్నాడు. మత సంబంధ కార్యకలాపాలలో కూడా వారు ప్రకృతి సంబంధులుగా నడుచుకుంటూ వస్తున్నారు. శరీర సంబంధులైన వారి వలననే సంఘములో విబేధములు వచ్చున్నాయనా దీని అర్ధం? (యూదా 1:19).

యేసు ప్రభువు రోజులలో పరిసయ్యులు సద్దూకయ్యుల మధ్యలో విబేధములు ఉండేవి. అనగా సాంప్రదాయక విశ్వాసాలను అనుసరించునట్టి వ్యక్తులను మరియు ప్రగతి పూర్వక అవగాహనతో కూడిన వ్యక్తుల మధ్య విభేదములు ఉండేవి ఆరోజుల్లో. ఒక వర్గం వారు కొన్ని విషయములను ఖచ్చితంగా పాటించేవారు, మరొక వర్గం అంతంత మాత్రంగా పాటించేవారు. కాని ఈ యిరువర్గాల వారు ఎవరికి వారే తాము పరిశుద్ధ గ్రంధాన్ని పాటిస్తున్నామనే భావనలు కలిగి యుండేవారు. కాని యేసు ఈ యిరు పక్షాల వారు శరీర సంబంధులు అని చూపించారు అనగా వారు పరిశుద్ధాత్మతో నింపబడినవారు కారని దీని అర్ధము. అదే విషయం, ఈరోజుల్లో కూడా సాధ్యము. సాంప్రదాయక రీతిని అనుసరించే క్రైస్తవులు కూడా శరీర సంబంధులైన క్రైస్తవులు.

దురదృష్టవశాత్తు ఈరోజుల్లో ప్రజలు సాంప్రదాయక వాదులు మరియు ఉదారవాదులు అనే రెండు కళ్ళాద్దాలలో నుండే చూస్తున్నారు కాని పరిశుద్ధ గ్రంధము ప్రకారము శరీర సంబంధులు మరియు ఆత్మ సంబంధులు అనే వర్గీకరణను చేయాలి. ఒక ఆత్మీయ సమగ్ర జాబితాను ఏర్పాటు చేసుకోవాలనే సవాలు మనకు యివ్వబడింది. దీనిని మన మంచి కొరకు చేయాలి.

**గలతీ 6:7-8 లో ప్రభువు స్పష్టముగా సెలవిచ్చాడు:** "మోసపోకుడి దేవుడు వెక్కిరింపబడడు. మనుష్యుడు ఏమి విత్తునో ఆ పంటనే కోయును. ఏలాగనగా తన శరీరేచ్ఛలను బట్టి విత్తువాడు తన శరీరము నుండి క్షయమను పంట కోయును, ఆత్మను బట్టి విత్తువాడు ఆత్మ నుండి నిత్యజీవమను పంటకోయును".

శరీర సంబంధులు దేవునిని మెప్పించడానికి వెంబడిస్తూ వుంటారు. కాని యేసుకు తమ జీవితాలను సమర్పించరు. అంతేకాక ఆత్మీయంగా జారిపోయి ఉంటారు. గలతీ 3:3, ప్రకటన 2:4,5. అనగా అజ్ఞానంగా దేవుని చిత్తమును చేస్తున్నామని అనుకుంటూ తమ యిచ్ఛలను నెరవేర్చుకుంటూ వుంటారు. కాని అది పనిచేయదు. చివరగా తన జీవితాన్ని తన చేతులతోనే మోసు కుంటున్నాడు. ఒక సామెత వున్నట్లు

అతని హృదయంలో రెండు ఆత్మలు వుంటాయి. అటువంటి వ్యక్తికి దేవుడు పరిశుద్ధాత్మను పంపగలడా? యాకోబు 4:3 ఈ విధంగా సెలవిచ్చుచున్నది. "మీరడిగినను మీ భోగముల నిమిత్తము వినియోగించుటకై దురుద్దేశముతో అడుగుదురు గనుక మీకేమియు దొరకుటలేదు" నేనిక ముగింపుకు వస్తున్నాను. యిక్కడ అడుగుట అనగా శరీర సంబంధమైన మనస్సుతో అడుగుతున్నారు. యిలాంటి దురాశలకు సమాధానం అహంభావం అని అనుకోవచ్చును గదా? యిలాంటి వారిని పరిశుద్ధ గ్రంథంలోని ప్రకటన 3:16. "నులివెచ్చని" స్థితిలో వున్న వారనియు మత్తయి 25 వీరిని "బుద్ధిహీనుల" నియు పిలుచుచున్నది.

## శరీర సంబంధులను దేవుడు ఎందుకని నులివెచ్చని సంఘస్థులని పిలుచుచున్నాడు?

అనేక మంది క్రైస్తవులకు పరిశుద్ధాత్మ అనుభవము లేక పోవుటకు కారణాలేమి? ఈ ప్రశ్నకు సమాధానము యివ్వాలంటే లవొదికయ సంఘమును పరిశీలించాలి. లౌవొదికయ సంఘములోని విశ్వాసులను యేసుప్రభువు ఎందుకని వారిని నులివెచ్చని వారని పిలిచాడు? ప్రకటన 3:20 ప్రభువు మనకొక ఖచ్చితమైన సంకేతాన్ని యిచ్చాడు. "ఇదిగో నేను తలుపునొద్ద నిలుచుండి తట్టుచున్నాను".

విశ్వాసుల జీవితాల్లో ఆయన కేంద్ర బిందువుగా లేడు కాని బయట వున్నాడు. ఆయన బయట తలుపు ముందు నిలబడి యున్నాడు. ఆయన లోపలకు ఎందుకు వెళ్ళలేదు? ఎందుకనగా ఆయనను ఆహ్వానించనందు వలన ఆయన బలవంతాన తోసుకొని లోపలకు వెళ్ళడు. ఎందుకనగా మన యిష్ట పూర్వకంగా నిర్ణయించుకొని ఆయనను ఆహ్వానిస్తామని మన ఎంపికను గౌరవిద్దామని చూస్తూవున్నాడు.

తలుపుముందు విశ్వాసులు ఎందుకు యేసును విడిచిపెట్టారు? దీనికి అనేకమైన కారణాలు, హేతువులు వున్నాయి. కొంతమంది తమ తెలివిని ఆధారం చేసుకొని ఆత్మీయ జీవితంలో కొనసాగుతుంటారు నికోదేము వలె. అంతేకాని క్రైస్తవ జీవితం అనగా ఏంటి అనే విషయాన్ని అర్థం చేసుకొని గ్రహించరు. యోహాను 3:1-10 వచనములను పోల్చిచూడండి. కొంతమందికి శిష్యత్వపు విలువ అధికంగా వుంటుంది. ధనవంతుడైన యౌవనస్థుని విషయంలో చెప్పబడినట్లు అన్నీ వదిలివేయాల్సి వస్తుంది. (మత్తయి 19:16-24 వరకు చదవండి.) యేసును వెంబడించుటకు కావాల్సినది

స్వీయ చిత్తము వదిలి వేయుట మరియు జీవితంలో మార్పుచెందాలి అనే అభిలాష కలిగి వుండడం ముఖ్యమైనవి. (మత్తయి 16:24,25) రోమా 12:1 ప్రకారము సజీవ యాగముగా సమర్పించుకొనవలెను. యేసు ప్రభువును తలుపు వెలుపల వుంచుటకు కారణం మన నిర్లక్ష్యం మరియు యేసుతో సరియైన వ్యక్తిగత సంబంధం లేక పోవడము. నేను మరలా చెప్పుచున్నాను. మనలోని నులివెచ్చని తనానికి కారణం "ఆయన తలుపు వెలుపల వుండుట" (ప్రకటన 3:20). యేసు వారి జీవితాలలో కేంద్ర బిందువు కాదుకాని ఆయన బయటనే ఎక్కడో ఒక ప్రక్కన వుంటున్నాడు. అందువలననే నులివెచ్చని స్థితి క్రీస్తుతో వ్యక్తిగత సంబంధం లేకుండా చేస్తుంది. యింకొంత మంది మరికొన్ని విషయాలలో నులివెచ్చగా వుంటారు.

ఉదా: ఒక పురుషుడు తన ఉద్యోగంలో ఎంతో సమయాన్ని గడుపుతూ, తన భార్యను నిర్లక్ష్యం చేస్తుంటాడు. అతను ఉద్యోగం చాలా నమ్మకంగా చేస్తున్నాడు కాని తన వివాహ సంబంధములో నులివెచ్చగా వుంటున్నాడు.

ఒక వ్యక్తి నమ్మకమైన సంఘ సభ్యుడిగా, నమ్మకమైన సంఘ నాయకుడిగా, కాపరిగా, అధ్యక్షుడిగా వుండవచ్చు కాని క్రీస్తుతో అతని సంబంధం నులివెచ్చగా వుంటున్నది. ఎంతో కష్టపడి, ఎన్నో గొప్ప పనులు సాధించుచున్నారు గాని, క్రీస్తుతో వ్యక్తిగత సంబంధము కొనసాగించే విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఈ నులివెచ్చని స్థితినే యేసు కూకటి వ్రేళ్ళతో పెకలించాలనుకున్నాడు. విచారకరమైన విషయం ఏంటంటే ఒక వ్యక్తి దేవుని పనిలో చాలా చురుగ్గావుంటూ, సంఘ పనుల్లో, పరిచర్య విషయాల్లో ఆశక్తిగా వుంటూ, పని జరిగించే ప్రభువును నిర్లక్ష్యం చేయుచున్నాడు.

## 10 మంది కన్యకల ఉపమానం

సంఘంలో వుండే ఆత్మానుసారులకు శరీర సంబంధులకు ఎలాంటి వ్యత్యాసమును 10 మంది కన్యకల ఉపమానం తెలియజేయుచున్నది?

1) అందరు అనగా 10 మంది కన్యకలే
2) అందరికి స్వచ్ఛమైన బైబిల్ విశ్వాసం వుంది.
3) అందరికి దివిటీలు వున్నాయి.
4) అందరికి బైబిల్ వుంది.
5) అందరు పెండ్లి కుమారుడిని ఎదుర్కొనుటకు వెళ్ళారు.
6) అందరు రెండవ రాకడకు ఎదురుచూస్తున్నారు.

7) అందరు కునికి నిద్రించారు.

8) అందరు స్వరం విని లేచారు.

9) అందరు దివిటీలు సిద్ధం చేసారు.

10) అందరు దీపాలు వెలుగుతున్నాయి.

11) అందులో సగం మంది తమ దివిటీలు ఆరిపోతున్నాయని గుర్తించారు.

అందరు దివిటీలు సిద్ధం చేసుకున్నారు. అన్ని దివిటీలు వెలుగుతున్నాయి కాని వెలుగుతున్న దివిటీలకు నూనె అవసరం. ఇంధనం ఖర్చు అయిపోయినది. కొంచెం సేపటి తరువాత అయిదుగురు తమ దివిటీలు ఆరిపోతున్నాయని గ్రహించుకున్నారు. బుద్ధిలేని కన్యకల దివిటీలు కొంచెం సేపు వెలిగి ఆరిపోవడము దేనిని సూచించుచున్నదనగా వారు కూడా ఎంతో కొంతే పరిశుద్ధాత్మను కలిగియున్నారు. వారి యొద్ద కొంచెము నూనె వున్నది. అది ఒక్కటే వ్యత్యాసము.

తరువాత ఆ అయిదుగురు వచ్చి తలుపుతీయమని అడుగగా యేసు "మీరెవరో నేనెరుగను" అని జవాబిచ్చాడు. 'పరిశుద్ధాత్మ' అనే నూనెను సమకూర్చుకొనడానికి వారు చాలా ఆలస్యం చేసారు. తలుపు వేయబడింది. దేవునితో మన వ్యక్తిగత సంబంధమునకు, పరిశుద్ధాత్మకును దగ్గర సంబంధము వున్నదని యేసు యొక్క ప్రకటన తెలియచేయుచున్నది. పరిశుద్ధాత్మను ఎవరైతే పొందరో, వారు యేసు ద్వారా అంగీకరించబడరు. రోమా 8:8-9 వచనములలో ఈ విధముగా వ్రాయబడినది. "కాగా శరీర స్వభావము గలవారు దేవుని సంతోషపరచ నేరరు...ఎవడైనను క్రీస్తు ఆత్మలేని వాడైతే వాడాయన వాడు కాడు".

"యేసుతో నిజమైన సంబంధము కేవలం పరిశుద్ధాత్మ వలననే లభిస్తుంది. 1యోహాను 3:24 ప్రకారం "ఆయన మనయందు నిలిచి యున్నాడని ఆయన మనకనుగ్రహించిన ఆత్మ మూలముగా తెలిసికొనుచున్నాము" అని వ్రాయబడింది. అనగా నేను పరిశుద్ధాత్మను పొందియుంటే, నేను యేసు నందున్నానని, యేసు నాయందు వున్నాడనే హామీ దొరుకుతుంది.

నలుబది దినముల ఉపవాస ప్రార్థన దినములలో పాల్గొనిన ఒక సహోదరి యిటువంటి అనుభవమునే పొందియున్నారు. పరిశుద్ధాత్మ సన్నిధి వలన ఆమె జీవితం క్రొత్త మలుపు తిరిగినది. ఆమె దేవునితో సంబంధమును కలిగియుండుటను బట్టి వచ్చిన మార్పును యితరులు గమనించగలిగారు. ఈపుస్తకమును చదివిన ఒక సహోదరి దక్షిణ జర్మనీ నుండి ఈ విధంగా వ్రాసారు: "డెన్నిస్ స్మిత్ గారి ద్వారా

వ్రాయబడిన "రెండవ రాకడకు సిద్ధపడుటకు ఉపయోగపడు నలుబది దినముల ప్రార్ధనా ధ్యానములు అనే ఈ చిన్న పుస్తకము నేను ఎంతో కాలంగా ఎదురు చూచిన గొప్ప దీవెనను నాకు యిచ్చినది." అదే విధంగా అనేకులు సాక్ష్యమిచ్చారు. మా సంఘము నుండి కూడా ఒక సహోదరి తన అనుభవమును వ్రాస్తూ "మా విశ్వాస జీవితములో ఏదో కోల్పోయిన బాధతో వుండే వారము కాని యిప్పుడు యేసు మా జీవితములోనికి వచ్చాడు, ఆయన మమ్ములను మార్చుచున్నాడు. అంచెలంచెలుగా దేవుడు మాలో పనిచేయుచు, ఆయనకు సమీపముగా మమ్ములను చేర్చుకొనుచున్నాడు."[20]

**ఒక సహోదరుడు యిలా వ్రాసాడు:** "వ్యక్తిగత ఉజ్జీవమునకు మెట్లు" అను పుస్తకము నన్ను లోతుగా సంధించినది. పదిమంది కన్యకల అధ్యాయము, మరియు రోమా 8:9. ...ఎవడైనను క్రీస్తు ఆత్మ లేనివాడైతే వాడాయనవాడు కాడు" అనే విషయములు నన్ను విభ్రాంతికి గురిచేసాయి. అకస్మాత్తుగా నన్ను నేను పరిశీలించుకున్నాను నాలో పరిశుద్ధాత్మ వున్నదా లేదా? ఆత్మ ఫలాలను ఫలించుటలో నేను ఎంతగానో తప్పిపోయాను అను విషయములు నాకు చాలా బాధను కల్గించాయి. ఈ సబ్బాతు మధ్యాహ్నము, ఈ పుస్తకమును చదువుట ముగించాక లోతైన విచారము నన్ను క్రమ్ముకొన్నది. అప్పుడు 108వ పుటలో వున్న ప్రార్ధనను చదివాను. అప్పుడు పరిశుద్ధాత్మను పొందాలి అనే బలమైన కోరిక నాలో మొదలైనది తద్వారా నా హృదయం మారబోతుంది. అంతేకాకుండా తండ్రియైన దేవుడు తన చిత్తానుసారంగా నన్ను మార్చబోతున్నాడు అనే విషయాలు నాకు సంతోషాన్ని కలుగజేసాయి. ఈ పుస్తకము కొరకు అందులోని మాటలు కొరకు వందనములు. ఆ మాటలు నన్ను లోతుగా కదిలించాయి." ఆర్.పి. అనే సహోదరుడు వ్రాసాడు.

శరీరానుసారుడు ఎదుర్కొననున్న విషాదమేమంటే, తన జీవితాన్ని మార్చుకొనకపోతే నిత్య జీవమును స్వతంత్రించకొనలేడు. "ఎవడైనను క్రీస్తు ఆత్మ లేని వాడైతే వాడాయనవాడు కాడు." రోమా 8:9

సారంశమేమనగా: ఆత్మ గలిగిన సంఘ సభ్యునికి, శరీరానుసారుడైన వ్యక్తికి బేధమేమనగా 'పరిశుద్ధాత్మను' కలిగి వుండుటను బట్టియే తెలుస్తుంది. ఆత్మానుసారుడైన వ్యక్తి పరిశుద్ధాత్మతో నింపబడి ఉంటాడు. శరీరాను సారుడు సరిగా

---

20. ఈ–మెయిల్ మార్చి 31, 2013

ఆత్మతో నింపబడి ఉండదు.

నీవును ఒక శరీరానుసారుడవైన క్రైస్తవుడవని గుర్తెరిగావా? కోపపడవద్దు. దేవుడు "పరిశుద్ధాత్మ" అనే పరిష్కారాన్ని నీకు యివ్వదలిచాడు.

కొన్ని ప్రాంతాల్లో పరిశుద్ధాత్మకు ఎక్కువ ప్రాధాన్యతను యిచ్చి బోధిస్తారు. మరికొన్ని ప్రాంతాల్లో పరిశుద్ధాత్మను నిర్లక్ష్యం చేయుచున్నారు. వాక్యానుసారంగా ప్రభువు మనందరిని తన మార్గములో నడిపించును గాక!

## ఆదిమ సంఘానికి అంత్యకాల సంఘానికి గల పోలికలు

ఆదిమ సంఘముతో, మన అంత్యకాల సంఘమును పోల్చిచూస్తూ, ఆదిమ సంఘము ఎంతో ఆత్మీయులైన వారితో నింపబడి యుండుటను గమనిస్తాము. వారు చాలా త్వరితముగా, సంపూర్ణముగా ఎదుగుటకు వారి ఆత్మీయ స్థితే కారణమని అపొస్తులుల కార్యములలో చదువుతాము. వారికే సహాయము లేదు పరిశుద్ధాత్మ వరము తప్ప. కాని ఈ రోజుల్లో మనకు ఎంతో సమృద్ధిగా సహాయం, సహకారాలున్నాయి. అయినా మనము ఎంతో పరిశుద్ధాత్మ లేమితో జీవిస్తున్నాము.

ఎ.డబ్ల్యు.టోజర్ మాటలు జ్ఞాపకం చేసుకుందాం: "ఒకవేళ పరిశుద్ధాత్మ మన సంఘాలలో నుండి తొలగిపోతే, 95% శాతం మందికి అసలు ఆ విషయమే గ్రహించుకోకుండా కొనసాగుతారు. అదే ఒక వేళ ఆదిమ సంఘములో పరిశుద్ధాత్ముడు తొలగిపోయి వుంటే 95 శాతం మందికి ఆ వ్యత్యాసం తెలిసి వుండేది. వారి చేయుచున్న పనికూడా ఆగిపోయి ఉండేది."[21]

**పరిశుద్ధాత్మ లేకుండా సాగిపోవుటకు అలవాటు పడ్డామా? ఈనాటి సంఘమంతయు శరీరానుసారులతో నిండి వున్నదా?**

మన జీవితాల్లో విజయాలు లేక పోవడానికి శక్తిహీనులుగా అగుటకు శరీరానుసారం వలన వచ్చిన పర్యావసానమా? అనేక స్థలములలో సంఘాభివృద్ధి బలహీనంగా వుండుటకు కారణము మన శరీరానుసారమైన వైఖరే కారణమా? అనేక ప్రాంతములలో వచ్చుచున్న కఠిన సమస్యలకు కారణము శరీరాను సారమేనా? పరిశుద్ధాత్మ లేమి వలననే ఈ సమస్యలు అధికమగుటకు కారణము అనే విషయాలను

21. డా.ఎస్.జోసఫ్ కిడ్డర్, "ఎన్‌లైటుంగ్ జుమ్ గెష్ఠ్‌లిచెన్ లెబన్" (అంద్రూస్ యూనివర్సిటి) పుట :2

మనము తెలుసుకొన బోవుచున్నాము. వ్యక్తిగతంగా అయితే త్వరితముగా దేవుని సహాయం ద్వారా మార్పును సాధిస్తాము.

సంఘకాపరుల కొరకు చెప్పబడిన ఈ క్రింది మాటలు ప్రతి ఒక్కరికి వర్తిస్తాయి. యెహన్నస్ మెజర్ యిలా అన్నారు: "పౌలు-ఆత్మను కలిగిన వారెవరో, శరీరానుసారులెవరో వ్యత్యాసం తెలుపుచూ, పరిశుద్ధాత్మను పొందినవారు కొందరు, పరిశుద్ధాత్మకు తమ జీవితాల్లో స్ధానం లేని వారు కొందరు, పరిశుద్ధాత్మ బాప్తిస్మం పొందినవారు కొందరున్నారు కాని వారు పరిశుద్ధాత్మతో నింపబడలేదు".[22]

**ఒక సంఘకాపరికి దీని అర్ధమేమనగా :** నాకు మంచి మతపరమైన విద్యతో కూడిన పాండిత్యము వుండవచ్చు. పురాతన బైబిలు భాషల పాండిత్యము, వ్యాఖ్యానములు చేయగల నైపుణ్యమును కలిగియుండవచ్చు అనేక తరములకు సంబంధించిన గొప్ప బైబిల్ సత్యాల జ్ఞానము లేక వేదాంత జ్ఞానము వుండవచ్చు. ధర్మోపదేశ ప్రసంగములు చేయగల సత్తా, సమయాను కూలమైన ప్రసంగములు చేయగల తలాంతు నాకుండ వచ్చును, కాని ఈ జ్ఞానమంతా పరిశుద్ధాత్మతో నింపబడినది కాదు. పోగొట్టుకున్న ఆత్మీయస్ధితిని, పుస్తకములు, చదువు, సాంకేతిక నిపుణత, ఆకర్షణీయత అనేవి ఆక్రమించుకుంటున్నాయి. పరిశుద్ధాత్మ లేకుండా ప్రసంగాలు చేయవచ్చు, బహిరంగ ప్రార్ధనలు చేయవచ్చు, సువార్తిక కార్యక్రమములు ఏర్పాటు చేయవచ్చు యివన్ని పరిశుద్ధాత్మ లేకుండా సాధనతో నేర్చుకొనవచ్చు. "ఈ విపత్కర పరిస్ధితులను ఈ విధంగా పనిచేయుటకు కారణం, సంఘకాపరులు పరిశుద్ధాత్మ లేకుండా సేవ చేయడం నేర్చుకున్నారు". (ఇ.జి.వైట్, సంఘ సాక్ష్యములు, వాల్యూం 1 (1868) 383 పుట.

**సారంశం :** శరీరాను సారత అనగా స్వశక్తితో పరిశుద్ధాత్మ లేకుండా సరియైన ఆత్మ నింపుదల లేకుండా భక్తి చేయడము అని అర్ధము.

# శరీరానుసారమైన క్రైస్తవ్యములో ముఖ్యమైన ఆటంకం

పరిశుద్ధ గ్రంధంలో చెప్పబడిన గొప్ప నైతిక విషయములైన శత్రువును ప్రేమించడం, యితరులను క్షమించడము, పాపాన్ని జయించడము, మొదలగు నియమములు, పరిశుద్ధాత్మను కలిగి యుండుట ద్వారానే సాధ్యము కాని మానవుల

22.జోహన్నస్ మాజర్, ఆఫ్డెన్ స్పూరెన్ డెస్ హెలిజన్ గెస్టస్ (పరిశుద్ధాత్మ అడుగులలో నడుచుట పుటలు 102-103) జోహన్నస్ మాజర్ గారు సంఘకాపరిగా, సువార్తికునిగా వేదాంత శాస్త్రములో ప్రొఫెసర్‌గా చాలా కాలం పనిచేసారు. చివరగా స్విడ్జర్‌లాండ్‌లో యూరో బెర్నలో ఆఫ్రికన్ డివిజన్ కార్యదర్శిగా సేవా పరిచర్య విభాగములో పనిచేసారు. యిప్పుడు పదవీ విరమణ తరువాత జర్మనీ దేశంలోని ఫ్రెడెన్‌సాన్ అనే పట్టణంలో జీవిస్తున్నారు"

కృషి ద్వారా సాధ్యంకాదు. శరీరాను సారమైన క్రైస్తవ్యంలో మన సమస్య ఏదనగా–మనశక్తి యుక్తులతో భక్తి చేస్తాము అంతేగాని దేవుని చిత్తమును జరిగించము. ఈ అంశమునకు సంబంధించిన కొన్ని పరిశుద్ధ లేఖనములను పరిశీలిద్దాము.

**యెషయా 64:6** : "మా నీతి క్రియలన్నియు మురికి గుడ్డల వలె నాయెను"

**యిర్మీయా 13:23 :** కూషు దేశస్థుడు తన చర్మమును మార్చుకొనగలడా? చిరుతపులి తన మచ్చలను మార్చుకొనలదా? మార్చుకొనగలిగిన యెడల కీడు చేయుటకు అలవాటు పడిన మీరును మేలు చేయ వల్ల పడును"

**యెహెజ్కేలు 36:26-27:** "నూతన హృదయమును మీకిచ్చెదను, నూతన స్వభావము మీకు కలుగజేసెదను, రాతి గుండె మీలో నుండి తీసివేసి మాంసపు గుండెను మీకిచ్చెదను. నా ఆత్మను మీ యందుంచి నా కట్టడల ననుసరించు వారినిగాను నా విధులను గైకొను వారిని గాను మిమ్ములను చేసెదను".

రోమా 8:7 "ఏలయనగా శరీరాను సారమైన మనస్సు దేవునికి విరోధమై యున్నది. అది దేవుని ధర్మశాస్త్రమునకు లోబడదు. ఏమాత్రమును లోబడనేరదు."

"ధర్మశాస్త్రమును అనుసరిస్తూ ఎవరైతే పరలోకమునకు వెళ్ళాలని అనుకుంటారో అది అసాధ్యమైన పని. విధేయత లేకుండా ఒక వ్యక్తి రక్షింపబడడు. తన క్రియలు తన వద్దనే వుంటాయి. అతడు దేవుని చిత్తమును జరిగింపడు కాని అతని స్వకీయ సంతోషము కొరకు పనులు చేస్తుంటాడు".[23]

పరిశుద్ధాత్మ లేకుండా మనం దేవుని చిత్తమును జరిగించలేము అనే విషయాన్ని అనేక వచనముల ద్వారా తెలుసుకున్నాము. మన ముఖ్యోద్దేశము దేవుని చిత్తమును జరిగించడమై వుంటే, కార్యసిద్ధిని పొందడానికి దేవుడు తన శక్తిని మనకు అనుగ్రహిస్తాడు. నీతి సంబంధమైన ఈ సిద్ధాంతము మనకు విడుదల కలిగించుటలో ప్రధానమైనది.

## ఒక వ్యక్తి శక్తికి మించిన పనిచేస్తే అతనికేమి జరుగుతుంది?

ఇది నేను చేయలేను! నేను మరలా ఓడిపోయాను అని ఎన్ని సార్లు మనం బాధ చెందలేదు? ఎంతో కొంత మనందరం నిరాశను చవిచూసిన వారమే. ఈ సమస్య పెద్దవారి కంటే యువతలో ఎక్కువగా కన్పిస్తూ వుంది. అనుభవజ్ఞులైన వారికి తమ విధుల నిర్వాహణ గురించి, కుటుంబ మర్యాద గురించి, పాఠశాల లేక వ్యాపార విషయాలలో బలమైన అభిప్రాయాలను కలిగి వుంటారు. కనుక వారు

23. ఇ.జి.వైట్, రివ్యూ అండ్ హెరాల్డ్, జూలై 1, 1890.

యౌవనస్థులవలె ప్రతి చిన్నదానికి చిరాకుపడరు. సమస్యలు అనేవి యౌవనస్థులకు, పెద్దవారికి కూడా వస్తాయి. అయితే యౌవనస్థులైన వారు ప్రతి సమస్యను పెద్దదిగా భావిస్తారు. శరీరాను సారులైన క్రైస్తవునికి తన స్వశక్తితో ఆలోచిస్తే విశ్వాస యాత్ర చాలా పెద్ద సమస్యగా వుంటుంది.

ఈ సమస్యకు పరిష్కారము ఏవిధంగా పొందగలము? కొందరు భారముతో దేవుని ప్రార్థించి ఆయన సహాయం పొందాలని తీర్మానించుకుంటారు. యింకో వ్యక్తి నేను సంకుచిత స్వభావంతో వుండకూడదనుకుంటాడు. యింకోవ్యక్తి ప్రతి విషయాన్ని తేలికగా తీసుకొని వృధాగా గడుపుతుంటాడు. యింకొందరు విశ్వాసాన్ని వదిలివేసి, నేను బాగానే వున్నానని అనుకుంటారు. మనకి కన్పిస్తున్న ఈ పరిష్కారాలు అసత్యమైనవి. వీటి పర్యవసానం తరువాత వుంటుంది. సరియైన విధానమేమనగా దేవుని ఆజ్ఞలను అతి జాగ్రత్తగా గైకొనవలెను. అవి మన మంచి కొరకు ప్రేమతో యివ్వబడినవి. దేవుని ఆజ్ఞలను గైకొనుటకు మనకు దేవుని శక్తి కావాలి. ఆనందము, ముందుకు కొనసాగుట, ఫలభరితంగా వుండుట, విజయవంతముగా వుండుట అనేవి పరిశుద్ధాత్మతో జీవించుటకు సరియైన మార్గము.

## ప్రధాన సమస్య

సమస్యలకు కారణము శరీరానుసారమైన క్రైస్తవ్యం. యేసు ప్రభువుకు నులివెచ్చని అనుచరులు అంటే యిష్టం లేదు అనే విషయం మనకు స్పష్టంగా కన్పిస్తుంది. దేవుడు మనకివ్వాలనుకుంటున్న సమృద్ధి జీవం వారిలో వుండదు. శరీరానుసారులు మాదిరిలేని జీవితాలు జీవిస్తున్నాము అనే విషయం కూడా తెలియకుండా వుంటారు. మనమనుకున్న దానికంటే ఈ సమస్య తీవ్రమయినది. “భక్తి లేని క్రైస్తవులు మతరహితుల కంటే ప్రమాదకరమైన వారు. వారు మోసపూరితమైన బోధలు చేస్తూ అనేక మందిని దారి తొలగిపోయేలా చేస్తారు.”[24]

“నిర్దేశిక సూత్రాలను అనుసరించడం కేవలం మోసపూరితమైనది మరియు వినాశకరమైనది. యిదొక ఊహించని మలుపులో దాగి వున్న ప్రమాదకరమైన కొండవలె అనేక శతాబ్దాలుగా సంఘాన్ని భయపెడుతున్న సమస్య. అందుకే పౌలు 2 తిమోతి 3:5లో “పైకి భక్తి గలవారివలె ఉండియు దాని శక్తిని ఆశ్రయించనివారునై యుందురు”. దేవుని ఆత్మ లేకుండా సౌఖ్యముగా, తమ్మును తాము మోసము చేసుకుంటూ ఆఖరి దినాల్లో మనుష్యులు వుంటారని పౌలు హెచ్చరించాడు”[25]

24. ఇ.జి.వైట్, లెటర్ 44, 1903. ఎడ్వెంటిస్ట్ బైబిల్ కామెంటరీ, పుట 963, వాల్యూం 7
25. ఆర్థర్ జి.డానియేల్స్, “క్రీస్తు మన నీతి” పుట 20

# శరీరానుసారమైన క్రైస్తవ్యానికి ముఖ్యకారణములు

శరీరానుసారమైన క్రైస్తవ్యానికి ఈ క్రింది కారణాలు ముఖ్యమైనవి :

**1. అమాయకత్వం :** మనం పరిశుద్ధాత్మను గురించిన అంశానికి యివ్వాల్సినంత ప్రాధాన్యత యివ్వకపోవడం లేదా అనుసరించడానికి అవసరమైన తాళపు చెవి మన యొద్ద లేకపోవడం.

**2. అవిశ్వాసము :** పరిశుద్ధాత్మతో నింపబడాలి అని అనుకుంటే మొదటిగా మనలను మనము యేసు క్రీస్తుకు సంపూర్తిగా సమర్పించుకోవాలి. కొన్నిసార్లు మన అవిశ్వాసము వలన నేను అనుకున్నట్లు ప్రభువు నన్ను నడిపిస్తాడో లేదో అని సంశయిస్తూ వుంటాము. దీని అర్ధమేమనగా దేవుని ప్రేమను గాని జ్ఞానమును గాని మనం విశ్వసించడం లేదు.

**3. పొరబెట్టే భ్రమ :** నిజమైన భక్తి చేస్తున్నా లేకున్నా నేను పరిశుద్ధాత్మను పొందుతాను అని ఒక వ్యక్తి భ్రమపడడం అనేదే తరచుగా వచ్చుచున్న సమస్య.

**4. తీరిక లేక పోవడం :** మనుష్యులు తీరికలేకుండా అనేక పనులు పెట్టుకుని క్రీస్తుతో సమయం గడపడానికి సమయం లేదని అంటారు. ఒకవేళ సమయం దొరికినా క్రీస్తుతో తమ సంబంధమును ముందుకు కొనసాగించుట లేదు.

**5. దాచబడిన పాపములు :** దేవుని శక్తితో మరలా బాగుపడుటకు దేవునితో సంబంధం పెట్టుకొనక పోవడం దీనికి కారణము.

**6. వారి ఊహలకనుగుణంగా నడుచుకొనుట :** దేవుని మాటలు చెప్పునదేమనగా "నీతిమంతుడు విశ్వాస మూలముగా బ్రదుకును". దేవుని కనుగుణమైన నిర్ణయాలు తీసుకుంటున్నానా లేక నా ఆలోచనల ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటున్నానా? రోజర్ మోర్గ్నే మాటలు నా మనస్సు మీద ముద్ర వేసాయి. క్రీస్తు మాటలు ఆయన ప్రవక్తల మాటలు వినకుండా దురాత్మలు తమ మాటలు వినేలా ప్రజలను ప్రోత్సహిస్తాయి. ప్రజలకు ఏమి జరుగుచున్నదో తెలియకుండానే దురాత్మలు ప్రజల మనస్సులను వశపరచుకుంటున్నాయి". [26]

---

26. రోజర్‌మోర్న్, "ఎట్రిబ్యుటు సూపర్ న్యాచురల్" రెవ్యూ ఎండ్ హెరాల్డ్, 1982, పుట 43.

# పరిశుద్ధాత్మను పొందిన నేను మరలా పరిశుద్ధాత్మ కొరకు ఎందుకు ప్రార్ధించాలి?

మనలో నివసించుటకు పరిశుద్ధాత్మ మనకు యివ్వబడినది. రెండవదిగా ఎల్లప్పుడు ఈ పరిశుద్ధాత్మ కొనసాగులాగున మనము విశ్వాసము ద్వారా ప్రార్ధించాలి. ఈ సమస్యకు పరిష్కారము ఎలా పొందగలము.

**మొదటిగా :** యేసుప్రభువు యోహాను 14:17లో ఈవిధంగా చెప్పాడు. "ఆయన మీతో కూడ, నివసించును, మీలో ఉండును". అపొస్తులులు 2:38 ప్రకారం "మీరు మారుమనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి. అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు".

**రెండవదిగా :** యేసు ప్రార్ధన నేర్పించినపుడు ఈ విధంగా చెప్పాడు. లూకా 11:9-13 "అటువలె మీరును అడుగుడి, మీకియ్యబడును...పరలోకమందున్న మీ తండ్రి తన్ను అడుగు వారికి పరిశుద్ధాత్మను ఎంతో నిశ్చయముగా అనుగ్రహించుననెను" ఎఫెసి 5:18 "ఆత్మపూర్ణులై యుండుడి" గ్రీకు భాషలో ఈ రెండు అంశములు ఎప్పుడు విన్నపములు చేస్తూ వుండాలి అనే అర్ధములో వ్రాయబడింది.

**పరిష్కారము :** "పరిశుద్ధాత్ముడు ఎప్పుడు వాక్యములో చెప్పబడినట్లుగా పనిచేస్తూ వుంటాడు. సహజంగాను, ఆత్మీయ ప్రపంచములోను పరిశుద్ధాత్ముడు పనిచేస్తాడు. సామాన్య జీవితము క్షణ క్షణము దైవశక్తితో కాపాడబడుతుంది. యిది ఒక ప్రత్యక్ష అద్భుతముగా కనబడదు కాని దీవెనల రూపములో మన దగ్గరగా పరిశుద్ధాత్మ పనిచేస్తాడు. ఆత్మీయ జీవితము ఈ విధంగా దైవ శక్తితో నడిపించబడుతుంది. యేసును వెంబడించు శక్తితో నడిపించబడుతుంది. యేసును వెంబడించు వ్యక్తి ఎఫెసీ 4:13 లో చెప్పబడినట్లుగా "పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకు" అతను జీవాహారమును తినుచు, రక్షణాధారమైన నీటిని త్రాగుచూ వుంటాడు. అతను ఎడతెగక ప్రార్ధనలో కనిపెడుతూ, పనిచేస్తూ వుంటాడు, ప్రతి విషయములోనూ దేవుని వాక్యానుసారంగా దేవుని సూచనల ప్రకారము జీవిస్తూ వుంటాడు". [27]

27. ఇ.జి.వైట్, అపొస్తులుల కార్యములు, 1811 పుట 284.

మన జన్మద్వారా ఒక జీవితాన్ని పొందాము. జీవితాన్ని కొనసాగించుటకు తినాలి, నీరు త్రాగాలి, వ్యాయామం మొ॥నవి చేయాలి. ఆత్మీయ జీవితంలో కూడా యిదే విధంగా చేయాలి. మనము మారుమనస్సు పొంది బాప్తిస్మం తీసుకొనుట ద్వారా పరిశుద్ధాత్మను పొందుతాము కనుక ఈ ఆత్మీయ జీవితము మన జీవితమంతా కొనసాగాలి. ఆత్మీయ జీవితపు కొనసాగింపు కొరకు దేవుడు అనుగ్రహించు ఆత్మీయ విధానములైన పరిశుద్ధాత్మ, దేవుని వాక్యం, ప్రార్ధన, సాక్ష్యం మొ॥నవి మనకవసరం.

**యోహాను 15:4లో యేసు ఈ విధంగా చెప్పాడు:** “నాయందు నిలిచి యుండుడి. మీయందు నేనును నిలిచి యుందును”. “క్రీస్తులో నిలిచి యుండుట అనగా ఆయన ఆత్మను నిత్యము పొందుకొనుట, ఆయన సేవకై ఆటంకములేని విధముగా సమర్పించుకొనుట” [28]

కనుక మనము ప్రతి ఉదయము లేచుట తోడనే మనలను మనము ప్రభువునకు సమర్పించుకొని, విశ్వాసముతో పరిశుద్ధాత్మ కొరకు ప్రార్ధన చేయాలి.

# నేనెక్కడ నిలుస్తాను?

యిప్పుడు అర్ధం చేసుకోవాల్సిన విషయం ఏమంటే– ఏ పక్షముగా నేను వున్నాను? నేనెక్కడ నిలబడగలను?

నా తల్లిగారు 20 సం॥ల వయస్సులో వుండగా ఒకాయన అడిగిన ప్రశ్నకు సమాధానంగా “నాకు విశ్వాసం అంటే ఆశక్తి లేదు” అని జవాబిచ్చారు. ఆయన ఏమని బదులిచ్చారంటే “నీవు ఈ రాత్రి చనిపోతే?” అని అడిగిన ప్రశ్న ఆమెను బలంగా తాకింది. దానికి ఆమె సానుకూలంగా స్పందించారు. దీని ప్రభావం వలన ఆమె యేసు కొరకు, ఆయన సంఘం కొరకు ఒక తీర్మానం చేసుకున్నారు. నీకు కూడా ఈ ప్రశ్న సహాయం చేయగలదు.ఒకవేళ నీవు ఈరోజు మరణిస్తే? గుండె జబ్బుతోనో ప్రమాదంలోనో మరణిస్తే? యేసుక్రీస్తుతో నిత్యత్వంలో ప్రవేశిస్తాననే నమ్మకం నీకుందా? అనిశ్చయతలో ఉండి పోవద్దు.

## భయము పుట్టించు విషయం

నేను నా సమస్య తీవ్రతను అర్ధం చేసుకున్నపుడు ఎంతో భయమునకు గురి అయ్యాను. నేను ఈ విషయాన్ని యిక్కడ వ్రాయాలా వద్దా అని చాలా ఆలోచించాను,

28. ఇ.జి.వైట్, “యుగముల ఆకాంక్ష” 1898, పుట 676.

ప్రార్థించాను. నేను ఈ అవకాశమును ఉపయోగించుకొని నేనిప్పుడు అనుభవించుచున్న ఆనందము, నిత్యజీవపు ఆనందము నా వివాహ జీవితం, కుటుంబ జీవితము, సంఘము, ఉద్యోగములపై పరిశుద్ధాత్మ చాలా ప్రభావాన్ని చూపించింది. యిది ఎవరికి ఉపయోగపడబోవున్నదో నాకైతే తెలియదు. నాకు సమయం అవసరమైనపుడు, నాకు సహాయం దొరికినది కనుక నా అనుభవం పంచుకుంటాను. శరీరానుసారుడైన వ్యక్తి ఈ విషయాన్ని గ్రహించుకొనకపోతే, దేవుని శక్తిని కూడా గ్రహించుకొనకుండా వుంటాడు. యేసుక్రీస్తుతో సంబంధం వలన పరిశుద్ధాత్మ ద్వారా దేవుడు మనలను ఎంతో ఉన్నతంగా దీవించాలని కోరుకుంటున్నాడు. దీని వలన మనకు పెనుప్రమాదం తప్పి, ఊహించలేనన్ని దీవెనలు మనము అనుభవిస్తాము. యింకొక అద్భుతమైన విషయమేమంటే, దేవుని సహాయంతో వెంటనే పరిస్థితులకు పరిష్కారాన్ని పొందుతాము. (యింకా ఎక్కువ విషయాలు 3 మరియు 5వ అధ్యాయాల్లో వున్నాయి.)

శరీరానుసారమైన క్రైస్తవ్యం గురించి పరిశుద్ధ గ్రంథంలో అనేక రకాలుగా వివరించబడివుంది. కొందరు వ్యక్తిగతమైన వర్గాలు, సమూహాలుగా ఏర్పడి వ్యత్యాసకరమైన అంశాలను కలిగి వుంటారు. కాని వారందరి ముఖ్య సమస్య ఒకటే, వివిధములైన ఉదాహరణలు చూస్తే :

**"శరీరానుసారమైన లేక లోకానుసారమైన వారు"**

రోమా 8:1-17, 1 కొరింధి 3:1-4, గలతీ 5:16-21 మరియొక వాక్యములో

**"బుద్ధి హీనులు"** 10 మంది కన్యకల ఉపమానము మత్తయి 25:1-13. "ఈ దినాన సంఘ పరిస్థితి బుద్ధిలేని కన్యకల పోలికతోను, లౌవొదికయ సంఘ పోలికతోను చెప్పబడినది."[29]

**"నులివెచ్చని"** లవొదికయ సంఘానికి వ్రాసిన ఉత్తరము ప్రకటన 3:14-21. "నీవు చల్లగా నైనను వెచ్చగా నైనను ఉండిన మేలు" (ప్రకటన 3:15). యిది ఆశ్చర్యకరమైన విషయం కాదా? చల్లగానైనా, నులివెచ్చగానైనా అనే పదాలను యేసు ఎంపిక చేసాడు. దీనికి గల కారణాలేమి? "భక్తిలేని క్రైస్తవులు, అవిశ్వాసుల కంటే దుర్భరమైన పరిస్థితుల్లో వుండి తమ మోసపూరితమైన మాటలతో, ప్రజలను దేవుని నుండి తప్పిస్తున్నారు. అవిశ్వాసి తన చెడు ప్రవర్తనను బయలు పరచుకుంటాడు.

29. ఇ.జి.వైట్, రివ్యూ ఎండ్ హెరాల్డ్, ఆగష్టు 19, 1890.

నులివెచ్చని క్రైస్తవుడు యిరువర్గాల వారిని మోసపరుస్తాడు. అతడి మాటలు మంచివి కావు అతను మంచి క్రైస్తవుడు కాడు. ఇలాంటి వ్యక్తిని సాతానుడు బలంగా వాడుకుంటాడు." [30]

**"తిరిగి జన్మించని"** లేక ఆ స్థితిలో లేనివారు" యోహాను 3:1-21.

"తిరిగి జన్మించుట అనే విషయం నేటి ప్రపంచంలో అరుదైన అనుభవం అయ్యింది. అందువలననే సంఘములలో అనేక గందరగోళములు ఎక్కువయ్యాయి. చాలామంది క్రీస్తు నామమును పెట్టుకొని అపరిశుద్ధులుగా, నటించే వారిగా జీవిస్తున్నారు. వారు బాప్తిస్మం పొందారే కాని సజీవంగా సమాధి చేయబడినవారిగా వున్నారు. వారిలోని స్వీయచిత్తం మరణించలేదు, అందువలన క్రీస్తులోని నూతనత్వపు అనుభవములోనికి వారు లేపబడలేదు". [31]

**దైవత్వ రూపము** "పైకి భక్తి గలవారివలె ఉండి దాని శక్తిని ఆశ్రయించని వారు "2 తిమోతి 3:5. ఆర్థర్ జి. డానియేల్సు గారు ఈ విధంగా చెప్పారు. "ఆచార భక్తి చేసేవారు మోసపూరితమైన, వినాశనకరమైన పరిస్థితులు కలుగజేస్తారు. అనేక శతాబ్దాలుగా వీరు ప్రమాదకరమైన మలుపులలో పొంచివున్న కొండలుగా ఉంటూ వున్నారు. "పైకి భక్తిగల వారి వలె" వుండేవారి గురించి, దేవుని శక్తి లేకుండా అనగా పరిశుద్ధాత్మ లేకుండా వుండుట అనేది అంత్యదినాల్లో ప్రమాదకరమైనది అని పౌలు హెచ్చరిస్తున్నాడు. యిలాంటి సౌఖ్యవంతమైన, మనల్ని మనం మోసపుచ్చుకునే పరిస్థితి నుండి బయటపడమని హెచ్చరించాడు" [32]

**ఎలెన్‌వైట్ గారు మరికొన్ని విభ్రాంతిని కలిగించే విషయాలను వ్రాసారు:**

**చాలా చాలా తక్కువమంది :** "నా కలలో ఒక పెద్ద భవనం ముందు ఒక కావలి వానిని చూసాను. ఆ ప్రవేశం ద్వారం వద్దకు వచ్చిన ప్రతి వానిని "నీవు పరిశుద్ధాత్మను పొందావా?" అని అడుగతున్నాడు. అతని చేతిలో ఒక కొలమానం వున్నది. ఆ భవనంలోనికి చాలా చాలా తక్కువమంది మాత్రమే ప్రవేశించారు" [33]

**ఇరవై మందికి ఒకరి చొప్పున కూడా సిద్ధంగా లేరు :** "సంఘానికి నేనొక ముఖ్య ప్రకటన చేస్తున్నాను, సంఘ పుస్తకములలో నమోదు కాబడిన ప్రతి ఇరువది మందిలో

---

30. ఇ.జి.వైట్, లెటర్ 44, 1903, సెవంత్‌డే బైబిల్ కామెంటరీ, వాల్యూం 7, పుట 963.
31. ఇ.జి.వైట్, ఎమ్.ఎస్.148, 1897, సెవెంత్‌డే ఎడ్వెంటిస్ట్ బైబుల్ వ్యాఖ్యానము, వాల్యూం-6, పుట 1075.
32. ఎ.జి.డానియేల్స్, "సజీవంగా పాతిపెట్టిబడిన అనేకులు" క్రీస్తు మన నీతి, పుట 20
33. ఇ.జి.వైట్, ఎంపిక చేయబడిన వర్తమానములు, వాల్యూం 1 (1958) పుట 109:2

ఒకరు కూడా ఈ భూమిమీద తమ జీవిత కాలాన్ని ముగించుటకు సిద్ధంగా లేరు, వారు దేవుడు లేనివారిగా, నిరీక్షణ లేనివారిగా, సాధారణ పాపులవలె ఈ లోకంలో జీవిస్తూవున్నారు".[34] ఎందుకు మనం యింత నిద్రమత్తులై ఉన్నాము? "క్రీస్తు యొక్క సైనికులు ఎందుకింత నిద్రావస్థలో, నిర్లక్ష్యములో వున్నారు? ఎందుకనగా నిజజీవితంలో వారికి క్రీస్తుతో అతి తక్కువ సంబంధం వున్నది గనుక. పరిశుద్ధాత్మ లేని అనాధలవలె వుంటున్నారు."[35]

**అతి గొప్ప ప్రమాదం:** "అనిశ్చయ, అతిచిన్నదైన ఈ జీవితంలో నేను జీవించబోవడం లేదు. ముందు అతి గొప్పప్రమాదం పొంచి వున్నది. ఆ ప్రమాదం నేను సరిగా అర్ధంచేసుకోలేకపోతున్నాను. అది పరిశుద్ధాత్మను పొందుటలో అలసత్వం వహించడం, బ్రతిమాలుతున్న పరిశుద్ధాత్మ స్వరాన్ని నిర్లక్ష్యం చేస్తూ, పాపంలో కొనసాగుతూ వున్న ఈ నిర్లక్ష్యపు అలక్ష్యం చాలా ప్రమాదకరమైనది".[36] పాపపు ఫలితమేమి? యోహాను 16:9 ప్రకారం "వారు నన్ను విశ్వసించరు". యేసునందు మనం విశ్వసించామనుటకు గుర్తు ఏదనగా మనలను మనము ఆయనకు సంపూర్ణ సమర్పణ, ప్రతి విషయములో ఆయనను వెంబడించాలి అనే సంకల్ప బలం మనకుండాలి.

**మరలా మీతో చెప్పాలనుకుంటున్నాను :** ఈ విషయాలు మన వ్యక్తిగత ఆనందమనకు, పరలోక విషయాలను, వివాహంలో, కుటుంబంలో సంఘంలో మనకు అవసరమైన విషయములు గనుక నేను ఈ విషయాలను మీతో పంచుకున్నాను.

## ఎక్కువ ప్రశ్నలు

ముఖ్యమైన ప్రశ్న ఏదనగా– నీవు పరిశుద్ధాత్మను పొందావా? లేదా? ఒక వ్యక్తి పరిశుద్ధాత్మను ఎప్పుడు పొందుతాడు? దీనికి ముందస్తుగా అవసరమైన విషయాలేమి? పరిశుద్ధాత్మను పొందుట వలన వచ్చే విశేషమైన ఫలితము లేవి? నేను పరిశుద్ధాత్మను పొందాన్లే అని తప్పుగా ఊహించుకుంటుటే దాని పర్యావసానమేంటి?

---

34. ఇ.జి.వైట్, క్రైస్తవసేవ (1925) పుట 41.1
35. ఇ.జి.వైట్, మహా గొప్ప సంఘర్షణ (1911), పుట 507.3
36. ఇ.జి.వైట్, ఎంపిక చేయబడిన ప్రసంగములు, వాల్యూం 1 (1958) పుట 109.2.

## సంజ్ఞల విషయములో కృతజ్ఞత కలిగి వుండండి.

ఉజ్జీవము అనే అంశము గురించి చాలా లోతుగా ధ్యానించుకొనుచున్నందుకు దేవునికి వందనములు చెల్లించండి. ఉజ్జీవమునకు కారణాలను మనము ధ్యానించుటకు మన అద్భుతకరుడైన దేవునికి గొప్ప ఉద్దేశ్యము మన యెడల వున్నది. ఈ క్రిందివి ముఖ్య కారణాలు:-

1. లవొదికయలో వున్న లోపం నుండి మనలను విడిపించుటకు దేవుడు యిష్టపడుచున్నాడు.
2. రెండవ రాకడకు ముందుగా వుండాల్సిన అత్యవసర సమయానికి దేవుడు మనలను సిద్ధపరచుచున్నాడు.
3. అంత్య కాలములో వుండవలసిన ఉజ్జీవమును ఆయన తీసుకొని రాబోవుచున్నాడు. ప్రకటన 18:1-2, ప్రకటన 12:17 ప్రకారం "దేవుని ఆజ్ఞలు గైకొనుచు యేసును గూర్చి సాక్ష్యమిచ్చుచున్న వారికి" గొప్ప ఉజ్జీవమును తీసుకొని రాబోవుచున్నాడు.

మనం దేవుని స్తుతించాలి ఎందుకంటే త్వరలో దేవుడు ప్రతి శరీరానుసారుడైన క్రైస్తవుడిని ఆత్మను పొందిన క్రైస్తవుడిగా మార్చబోతున్నాడు. పరిశుద్ధాత్మతో వున్న ప్రతి ఒక్కరు క్రీస్తు యొక్క సంపూర్ణతలోనికి ఎదుగుతారు. యిది మన తదుపరి పని. ఈ అధ్యాయం ముగింపులో మరియొక అనుభవమును చదువుదాము.

## క్రొత్త కదలిక మరియు అంతర్గత సంతోషం

"వ్యక్తిగత ఉజ్జీవమునకు మెట్లు" అనే పుస్తకమును ఒక సహోదరి నాకిచ్చారు. ఆ పుస్తకములో ఉన్న అంశాలను చదివి ఆనందించాను. ఎంతో కాలంగా నేను దీని కొరకు వెదుకుతున్నాను. చివరకు నాకు దొరికింది. అప్పటి నుండి నా ఆత్మీయ జీవితాన్ని క్రమబద్ధీకరించుకొనుట ప్రారంభించాను, యింకా ఎంతో నేర్చుకోవాలి అని గ్రహించుకున్నాను. నన్ను నేను సంపూర్తిగా యేసుకు సమర్పించుకున్నాను. అప్పటినుండి ప్రభువే నన్ను ఉదయముననే నిద్ర మేల్కొలిపి నా వ్యక్తిగత ధ్యానమునకు కావాల్సిన సమయమును అనుగ్రహించుచున్నాడు" ప్రతి దినము 40 దినముల ధ్యానముల పుస్తకము నుండి ఒక అధ్యాయం పఠించే దానను. దేవునితో నా వ్యక్తిగత సంబంధం ఎంతో అభివృద్ధి చెందడం గ్రహించాను. నేను ఎంతో లోతుగా, దేవునికి

దగ్గరగా వెళ్ళాను. పరిశుద్ధాత్ముడు నామీద పనిచేస్తున్నాడు. నలుబది దినములు పుస్తకము తరువాత 'నలుబది దినములు' రెండవ భాగాన్ని చదివాను. వాటి ఫలితాలు ఎంతో అద్భుతంగా ఉన్నాయి. ఎందుకనగా నా నూతన కదలికలు, నా అంతరంగ సంతోషం యితరులు గమనించగలిగేవారు. ఆ సమయంలోనే దేవుని దగ్గర నుండి ఎన్నో అనుభవములను నేర్చుకున్నాను. యేసుతో సన్నిహిత సంబంధం వలన అనవసర విషయాలను వదిలివేసాను. అవసరమైన పరిష్కారాలను పొందాను. నేను పొందిన అనుభవాలనే అనేకమంది పొందాలని నా ప్రార్ధన, నిరీక్షణ" హెచ్.ఎన్.

# అధ్యాయము-3

## మన సమస్యలు: అవి పరిష్కరించబడగలవా? ఎలా?
## ఎలా మనము సంతోషకరమైన, బలమైన క్రైస్తవులుగా వుండగలము?
## మన జీవితాలను పరిశుద్ధాత్ముడు ఎలా నింపగలడు?

**యేసు చెప్పాడు :** "నాయందు నిలిచి యుండుడి నేను మీయందు నిలిచి యుందును" యోహాను 15:4.

"యేసులో నిలిచి యుండుట అనగా నిత్యము పరిశుద్ధాత్మతో నింపబడుట, ఆయన సేవకు సంపూర్ణముగా సమర్పించుకొనుట" [37]

మన ముఖ్య సమస్యలకు ఈ రెండు విధాలైన దైవిక పరిష్కారాలను సూచిస్తూ, మనం సంతోషకరమైన క్రైస్తవ జీవితం జీవించేలా చేస్తుంది. ఎలా? యేసు ఈ విధంగా చెప్పాడు : యోహాను 15:11 "మీయందు నా సంతోషము ఉండవలెననియు, మీ సంతోషము పరిపూర్ణము కావలెననియు ఈ సంగతులను, మీతో చెప్పుచున్నాను" ఈ రెండు విషయాలు అనగా నిత్యము పరిశుద్ధాత్మను పొందుట మరియు సంపూర్ణ సమర్పణ ద్వారా క్రీస్తు మనలో జీవిస్తూ సంపూర్ణ ఆనందమును అనుగ్రహిస్తాడు. కొలస్సీ 1:17 ప్రకారం "ఆయన సమస్తమునకు ఆధారభూతుడు"

**నీలో వున్న క్రీస్తు :** యెహాను సువార్త 14లో వున్న ద్రాక్షవల్లి ఉపమానం, యోహాను 16లో చెప్పబడిన పరిశుద్ధాత్మ దేవుడు నీలో నివసించడం ఆశ్చర్యకరమైన విషయం. ఒక ముఖ్యమైన విషయం ఏంటంటే ప్రతి దినము ఒక క్రమంలో మనలను మనకు కలిగిన వాటన్నిటితో కూడా దేవునికి సమర్పించుకొని, విశ్వాసముతో పరిశుద్ధాత్మ నింపుదల కొరకు దేవునిని అడగాలి.

## ఎందుకు మనల్ని మనం ప్రతి దినము సమర్పించుకొనుట అవసరము?

లూకా 9:23లో యేసు ఈవిధంగా చెప్పాడు. "ఎవడైనను నన్ను వెంబడింపగోరిన యెడల తన్నుతాను ఉపేక్షించుకొని, ప్రతి దినము తన సిలువను ఎత్తికొని నన్ను వెంబడింపవలెను". శిష్యత్వం అనేది ప్రతి దినము అనుసరించాల్సిన విషయం అని యేసు చెప్పాడు. తన్నుతాను ఉపేక్షించుకొనుట అనగా నాజీవితం మీద అధికారమును

---

37. ఇ.జి.వైట్, యుగముల ఆకాంక్ష (1898), పుట 676.2.

యేసుకు సమర్పించుట. ప్రతి దినము సిలువను మోయుట అనగా ప్రతి దినము మనకు కష్టాలుంటాయని అర్థంకాదు. దీనర్థం ఏమంటే ప్రతి దినము మన అహంభావమును తీసివేసికొని, సంతోషంగా యేసుకు మనలను సమర్పించుకొనుట. అనగా పౌలు చెప్పినట్లు" నేను ప్రతి దినము మరణించుచున్నాను" అని అర్థము. యేసు ప్రభువు దినములలో ఎవరైనా సిలువను మోసారు అని అంటే ఆవ్యక్తికి సిలువ మరణం విధించారని అర్థము. కనుక దీని మరొక అర్థం యేసును వెంబడించున్నందున మనకు వచ్చే సమస్యలను స్వీకరించడము అని.

మన పుట్టుక ద్వారా మన భౌతిక దేహాన్ని పొందాము. మన జీవితాన్ని కొనసాగించడానికి బలం, ఆరోగ్యం పొందుటకు ప్రతి దినము ఆహారాన్ని తీసుకుంటాము. మనము మారుమనస్సు పొందినపుడు ఆత్మీయ జీవితాన్ని పొందుకున్నాము. మన ఆత్మీయ జీవితము బలంగా, ఆరోగ్యంగా వుండాలంటే మన అంతరంగము (ఆంతర్య పురుషుడు) గురించి కూడా జాగ్రత్త వహించాలి. మన శరీర విషయములోను, ఆత్మీయ విషయములోను అనుదిన జాగ్రత్తలు పాటించని యెడల మనం బలహీనపడి, అనారోగ్యం పాలవుతాము మరియు మరణం కూడా సంభవిస్తుంది. సమయానికి ముందే అతిగా భోజనము చేయలేము అలానే పరిశుద్ధాత్మను పెద్ద కుప్పగా సమకూర్చుకోలేము.

అపొస్తలుల కార్యములు అను పుస్తకములో విలువైన సలహా యివ్వబడినది: "సహజముగా ఏమి జరుగుతాయో, ఆత్మీయంగా కూడా అలానే జరుగుతుంది. సహజమైన జీవితము క్షణక్షణము దైవశక్తితో కాపాడబడుతుంది. అది ప్రత్యక్షముగా జరిగే అద్భుతం కాదు గాని మన అందుబాటులోవున్న ఆశీర్వాదములను వాడుకొనుటను బట్టి దీవెనలు దొరకుతాయి. మనకివ్వబడిన అవకాశములను సక్రమంగా వాడుకొనుట ద్వారా ఆత్మీయ జీవితము బలపరచబడుతుంది."[38] "యుగముల ఆకాంక్ష" అనే పుస్తకములో వున్న ఈ మాటలు నన్ను ప్రభావితం చేసాయి. ప్రతి దినము మనము క్రీస్తును వెంబడించాలి. దేవుడు రేపటి సహాయం ఈ రోజు వరుసలో వుంచడు".[39]

**ఎలెన్ వైట్ యిలా చెప్పారు:** "యేసును వెంబడించటానికి హృదయ పూర్వకంగా మార్పు చెందాలి".[40] ప్రతి దినము ఈమార్పు తిరిగి తిరిగి పొందాలి. "సంపూర్ణత

38. ఇ.జి.వైట్, అపొస్తులుల కార్యములు (1911), పుట. 284.2 39. ఇ.జి.వైట్" యుగముల ఆకాంక్ష (1898) పుట 313.4.
40. ఎడిటర్ ఫ్రాన్సిస్ డి.నికొలస్, అడ్వెంటిస్ట్, బైబిల్ కామెంటరీ, వాల్యూం 1 (రివ్యూ ఎండ్ హెరాల్డ్, 1976) పుట 1113.

అను దానికి మన మారుమనస్సు సమయంలో ప్రత్యేక పరచుకున్న అనుభవము చాలదు కాని ప్రతి దినము నూతన పరచబడాలి”[41] ప్రతి దినము ఉదయముననే నిన్ను నీవు దేవునికి సమర్పించుకో, దినములో యిది మొదటి పనిగా పెట్టుకో. మీ ప్రార్థన “దేవా, నన్ను సంపూర్తిగా నీ వానిగా అంగీకరించు. నా ప్రణాళికలన్ని నీ పాదాలముందు సమర్పించుకొనుచున్నాను. నీ సేవలో నన్ను బలంగా వాడుకో. నాయందు నిలిచి యుండు, నా కార్యములన్నీ నీ వలన జరుగనివ్వు” ఈ ప్రార్థన అనుదిన చర్యగా వుండాలి. అనుదినము ఉదయముననే నిన్ను నీవు ప్రత్యేకపరచుకో. నీ ప్రణాళికలన్ని ఆయనకు సమర్పించు. ఈ విధంగా దిన దినము నీ జీవితమును దేవుని చేతులకు సమర్పించుకుంటావు. తద్వారా నీ జీవితము క్రీస్తు జీవితము వంటి రూపమును సంతరించుకుంటుంది.

**మోరిస్ వెండెన్ యిలా చెప్పారు:** “నీకు అనుదిన రక్షణ ఆవశ్యకత తెలియకుంటే, అది నీ జీవితంలో సరిచేసుకోవాల్సిన విషయం. “పర్వత శిఖరము” అను పుస్తకములో 101వ పుటలో ఈవిధంగా వ్రాయబడింది: “నీవు దేవునిని వెదకిన యెడల, అనుదిన రక్షణను సంపాదించుకున్న యెడల నీ సణుగుడు అంతా సద్దుమణుగుతుంది, కష్టాలన్ని తొలగించబడతాయి. నిన్ను వేదించుచున్న సమస్యలన్నిటికి పరిష్కారము దొరుకుతుంది.” [43]

మనము మొదటి సారిగా దేవుని దగ్గర ఎలా నూతన పరచబడ్డామో అదేవిధముగా ప్రతి దినము నూతన పర్చబడుట అంతే ముఖ్యమైనది.

మోరిస్ వెండెన్ యింకా యిలా అన్నారు: “దేవునితో నిలిచియుండు సంబంధము, దేవునికి సమర్పించుకొనుటకు దారితీస్తుంది. క్షణ క్షణము ఆయన మీదే ఆధారపడేలా చేస్తుంది”. [44]

మనకు నిశ్చయత దొరుకుతుంది. ప్రతి దినము మనల్ని మనము దేవునికి సమర్పించుకున్నపుడు, దేవుని చిత్తమును మనం చేస్తాము. ఎందుకనగా “నా యొద్దకు రండి...” (మత్తయి 11:28) అన్నాడు. మరియు “నా యొద్దకు వచ్చు వానిని నేనెంత మాత్రమును త్రోసి వేయను” అని యోహాను 6:37లో ప్రభువు చెప్పాడు.

---

41. ఇ.జి.వైట్, రివ్యూ ఎండ్ హెరాల్డ్, జన.6, 1885.
43. మోరిస్ వెండెన్, 95 విశ్వాసము ద్వారా నీతి, (పసిఫిక్ ప్రెస్ 1987) పుట 96.
44. మోరిస్‌వెండెన్ 95, విశ్వాసము ద్వారా నీతి (పసిఫిక్ ప్రెస్ 1987) పుట 233.

"దేవుడు మన కొరకు గొప్ప కార్యములు చేయుటకు సంసిద్ధముగా వున్నాడు. సంఖ్యా బలముచేత లేక మనము బలముచేతనో మనము విజయము సాధించము గాని యేసుకు మన ఆత్మను సంపూర్ణ సమర్పణ చేయుట ద్వారా విజయాలు సాధించగలము. ఆయన బలముతో ముందుకు కొనసాగాలి. ఆయన ఇశ్రాయేలునకు బలమైన దేవుడు అని నమ్మాలి".[45]

జాన్‌వెస్లీ గారు మనలను మనము సంపూర్తిగా సమర్పించుకొనునపుడు ఏం జరుగుతుందో యిలా చెప్పారు: 99% శాతమే దేవునికి సమర్పించుకున్న సైన్య సమూహము కంటె 100 శాతం దేవునికి సమర్పించుకున్న వారి ద్వారా దేవుడు గొప్ప కార్యములను చేస్తాడు".[46]

"ఎవరైతే క్రీస్తు జత పనివారిగా వుంటారో, దేవా-నేను, నా సమస్తం అంతా నీదే అని ప్రార్థించే వారు దేవుని కుమారులుగా, కుమార్తెలుగా మారతారు."[47]

ఎవరైతే సంపూర్ణంగా ప్రాణాత్మ దేహములు దేవునికి సమర్పించుకుంటారో వారు ఎడతెగకుండా శారీరక, మానసిక శక్తిని పొందుతారు. పరిశుద్ధాత్మ యొక్క అత్యున్నత శక్తి హృదయం మీద మనసు మీద పనిచేస్తుంది. దేవుని దయ వారి సామర్థ్య మంతటి మీద పనిచేస్తూ, ప్రతి విషయములో సంపూర్ణత, దైవిక స్వభావము పొంది ఆత్మలను రక్షణలోనికి నడిపించెదరు. మానవ బలహీనత లున్నప్పటికి సర్వశక్తుని కార్యములను వారు నిర్వహించెదరు."[48]

యింతవరకు మనము అనుదిన "పవిత్రీకరణ' 'సమర్పణ' 'మారుమనస్సు' అనే అంశాలను పరిశీలన చేసాము.

**ఎందుకు ఒక వ్యక్తి ప్రతి దినము నూతన పరిశుద్ధాత్మ బాప్తిస్మము కొరకు ప్రార్థించాలి?**

దేవా నన్ను పరిశుద్ధాత్మతో నింపు అని మనము చేసే విన్నపము, యేసు నీవు నాతో వుండు అని ప్రార్థించడమే. ఎందుకనగా పరిశుద్ధాత్మ ద్వారా ఆయన నాలో నివసిస్తాడు. కాని ప్రతి దినము ఎందుకు ప్రార్థించాలి?

**ఇ.జి.వైట్ అపొస్తలుల కార్యములు అనే పుస్తకములో యిలా వ్రాసారు:** "యేసు ఈ భూమి మీద జీవించిన కాలములో ప్రతిదినము నూతనమైన కృప కొరకు తండ్రికి ప్రార్థించేవాడు. ఆయన యొక్క మాదిరి, దేవుని మీద వున్న అచంచలమైన విశ్వాసం ఆయనను సంపూర్తిగా దేవుని మీదనే ఆధారపడేలా చేసింది. కనుక ఆయన సేవలో పరిశుద్ధత వుండేది. పాపముతో పోరాడే మానవులను విడిపించి, పరిశుద్ధాత్మ సదుపాయమును అనుగ్రహించెను".[49]

45. ఇ.జి.వైట్, "దేవుని కుమారులు, కుమార్తెలు, పుట 279. 46. డా.ఎస్.జోసెఫ్ కిడ్డర్, ఎన్‌లైటింగ్ జుమ్ గైస్ట్‌లిచెన్ లెబెన్ (ఆండ్రూస్ యూనివర్సిటి) పిపిపిస్లైడ్ 14. 47. ఇ.జి.వైట్, యుగముల ఆకాంక్ష (1898) పుట 523.1. 48.ఇ.జి.వైట్, యుగముల ఆకాంక్ష (1898) పుట 827.3. 49. ఇ.జి.వైట్, అపొస్తులుల కార్యములు (1911) పుట 56.1

యేసు ప్రభువునకే పరిశుద్ధాత్మ నింపుదల ఆవశ్యకత ఉన్నచో మన మింకెంత ఎక్కువగ ఆత్మను పొందాలి?

2 కొరింధి 4:16లో ఒక ప్రాముఖ్యమైన విషయం వుంది: "కావున మేము అధైర్యపడము, మా బాహ్య పురుషుడు కృశించుచున్నను, ఆంతర్య పురుషుడు దినదినము నూతన పరచబడుచున్నాడు".

మన ఆంతర్య పురుషుని గురించి అనుదినము శ్రద్ధ తీసుకోవాలి. ఏవిధంగా ప్రతి దినము మనము నూతన పర్చబడతాము? ఎఫెసి 3:15-17, 19 ప్రకారం "మీరు అంతరంగ పురుషుని యందు శక్తి కలిగి ఆయన ఆత్మవలన బలపరచబడునట్లు గాను, క్రీస్తు మీ హృదయములలో విశ్వాసము ద్వారా నివసించునట్లుగాను, తన మహిమైశ్వర్యము చొప్పున మీకు దయచేయ వలెననియు, మీరు దేవుని సంపూర్ణతయందు పూర్ణులగునట్లుగా, ప్రేమయందు వేరుపారి స్థిరపడి, సమస్త పరిశుద్ధులతో కూడా దాని వెడల్పు, పొడుగు, లోతు, ఎత్తు ఎంతో గ్రహించుకొనుటకును తగిన శక్తిగలవారు కావలెననియు ప్రార్ధించుచున్నాను"

## పర్యవసానములు :

1. విధిగా ప్రతి దినము నూతన పరిశుద్ధాత్మ శక్తి కొరకు ప్రార్ధన చేసుకోవాలి.
2. ఫలితంగా క్రీస్తు మనలో జీవిస్తాడు.
3. ఆయన ఆత్మ సమృద్ధితో మన ఆంతర్యపురుషుడు పరిపూర్ణత సాధించాలి. దేవుని శక్తి అసాధారణమైనది.
4. తద్వారా దేవుని ప్రేమ మనలో పెట్టబడుతుంది.
5. యిది "దేవుని పరిపూర్ణతకు మార్గమౌతుంది. (యోహాను 10:10, కొలస్సి 2:10).

ఎఫెసి 5:18లో యింకో ముఖ్యమైన వచనం వున్నది. "ఆత్మపూర్ణులై యుండుడి" యిది ఒక సలహాకంటే కూడా ఉన్నతమైనది. యిది దైవికమైన ఆజ్ఞ. దేవుడు మనము ఆత్మతో నింపబడిన జీవితం జీవించాలని ఎదురుచూస్తున్నాడు. గ్రీకు పండితుల మాటలను జోహెన్నస్ మాజర్ గారు యిలా వ్రాసారు: మీరు నిత్యము క్రొత్తదైన ఆత్మతో నింపబడుడి". [50]

50. ఎడిటర్ వెర్నర్ ఇ.లాంగ్ "అన్సర్‌గ్రోబెటెస్ బెడుర్ఫెన్స్ (ల్యూన్‌బర్గ్, 2011) పుట.42.

మన సబ్బాతుబడి పాఠములలో "పరిశుద్ధాత్మ బాప్తిస్మ మనగా పరిశుద్ధాత్మ ప్రభావము క్రిందయుండి, సంపూర్తిగా ఆయనతో నింపబడియుండుట. యిదేదో ఒకసారి పొందే అనుభవం కాదు, యిది నిత్యము జరగాల్సిన ప్రక్రియ అని పౌలు ఎఫెసి 5:18లో గ్రీకు మాట నుపయోగించి 'నింపబడుడి' అని వ్రాసాడు". [51]

అపొస్తులుడైన పౌలు ఎఫెసి 5వ అధ్యాయములోను, ఎఫెసి 1:13లో "క్రీస్తునందు విశ్వాసముంచి వాగ్దానము చేయబడిన ఆత్మచేత ముద్రింపబడితిరి" అని వ్రాసాడు. ఎఫెసి వారు అప్పటికే దేవుని ఆత్మను పొందియున్నారు. కనుక వారు పరిశుద్ధాత్మతో బలవంతులుగా వుండుట ఆవశ్యకము. "ఆత్మపూర్ణులై యుండుడి" "ఎడతెగక అనుదినము నూతనముగా ఆత్మతో నింపబడుడి" అనే మాటలు పౌలు వ్రాసాడు. ఎఫెసి4:30లో "దేవుని పరిశుద్ధాత్మను దుఃఖపరచకుడి" అని హెచ్చరించాడు.

"అనుదిన పరిశుద్ధాత్మ బాప్తిస్మము కొరకు ప్రతి సేవకుడు తన విన్నపములను దేవునికి సమర్పించు కోవాలి". [52] "మనము క్రీస్తు నీతిగా మారుటకు అనుదినము ఆత్మ యొక్క ప్రభావము క్రింద వుండుట అత్యవసరం. అప్పుడు మాత్రమే దైవిక స్వభావం మనకు ఆపాదించబడుతుంది. ఆ దైవిక స్వభావము మన అనుభవాలను ఉన్నత స్థితికి తీసుకొని వెళ్ళి, హృదయశుద్ధీకరణ జరిగించి, మనలను సంపూర్ణ మానవులుగా తీర్చిదిద్దుతుంది" [53]

ప్రభువు ఆమె ద్వారా యిలా చెప్పారు: "పరిశుద్ధ లేఖనములను దేవుని స్వరముగా భావించి ఆయన వాక్యమును బోధనలను ఎవరు వెంబడించాలని అనుకుంటారో వారు అనుదినము నేర్చుకోవాలి, ఆత్మీయ శక్తిని పొందుకోవాలి. ప్రతి నిజమైన విశ్వాసికి పరిశుద్ధాత్మ ఈ వరమును అనుగ్రహిస్తాడు." [54]

**యింకా ఆమె చెప్పిన మాటలు:-** "క్రీస్తును అనుదినము వెంబడిస్తూనే వుండాలి తప్ప రేపటి సహాయం ఈరోజే దేవుని యొద్ద నుండి దొరకదు." [55]

**మరొకచోట యిలా వ్రాసారు:** "మన ఆత్మీయాభివృద్ధికి దేవునితో అనుక్షణం సంబంధం కలిగి వుండాలి".

"మనము యిప్పటికే కొంత వరకు దేవుని ఆత్మను పొంది యుండవచ్చు. కాని ప్రార్థన, విశ్వాసం ద్వారా ఎడతెగక ఆయన ఆత్మను కలిగి వుండవచ్చు" [56]

---

51. సబ్బాతు బడి పాఠము, జూలై 17, 2014. 52. ఇ.జి.వైట్, అపొస్తుల కార్యములు (1911), పుట 50.2 53. ఇ.జి.వైట్, ఎంపిక చేయబడిన వర్తమానములు, (1958) పుట 374.1 54. ఇ.జి.వైట్ "కాల చిహ్నములు" మార్చి 8, 1910. పార్టు 1. 55. ఇ.జి.వైట్, "యుగముల ఆకాంక్ష" (1898), పుట 313.4. 56. ఇ.జి.వైట్, ది.రివ్యూ ఎండ్ హెరాల్డ్, మార్చి2, 1892, పార్ట్

యింకొక అద్భుత మాటను కూడా చదివాను: " ఏక మనస్సుతో అపొస్తలులు ఎలా అయితే అనుదిన ఆత్మ బాప్తిస్మము కొరకు ప్రార్థించారో అలాంటి అవసరం ప్రతి ఒక్కరికి వున్నది". [57]

రోమా 5:5 ప్రకారం "మనకు అనుగ్రహింపబడిన పరిశుద్ధాత్మ ద్వారా దేవుని ప్రేమ మన హృదయములలో కుమ్మరింపబడియున్నది". ఎఫెసి 1:17లో కూడా ఈ విషయాన్ని చూస్తాము. అనుదిన పరిశుద్ధాత్మ బాప్తిస్మం అనగా పరిశుద్ధాత్మతో నింపబడియుండు లాగున మనకు సహాయం చేస్తుంది. అదే సమయంలో అనుదిన బాప్తిస్మము ప్రేమతో నిండినదైతే అది దేవుని అగాపే ప్రేమతో మనలను నింపుతుంది. గలతీ 5:16 ప్రకారం "ఆత్మానుసారముగా నడుచుకొనుడి, అప్పుడు మీరు శరీరేచ్ఛను నెరవేర్చరు" అనగా పరిశుద్ధాత్మ వలన పాపపు సంకెళ్ళు తెగిపోతాయి.

## వ్యక్తిగత ఆరాధన ప్రాముఖ్యత

వ్యక్తిగత ఆరాధనకు ప్రాముఖ్యత వుంటే, నేను అనుదినము నన్ను నేను యేసుకు సమర్పించుకొని పరిశుద్ధాత్మతో నింపబడతాను..

ప్రతి దిన ఆరాధన, సబ్బాతు ఆచారం సరియైన ఆత్మీయ జీవితమునకు పునాది. వీటి గురించి మనము అనేక బైబిల్ వచనములను, యితర ఉదాహరణలను చదివాము. ఈ ఉదాహరణలన్ని అనుదినము మనలో వున్న ఆంతర్య పురుషుడు నూతన పర్చబడుటను గూర్చి తెలియచేస్తున్నాయి. వ్యక్తిగత ఆరాధన ప్రాముఖ్యతను ఈ వాక్యములన్ని వివరిస్తున్నాయి.

గుడారపు సేవకు పునాది ఉదయసాయంకాలపు దహన బలులు. సంఖ్యాకాండము 28: 4,10 వచనములలో చెప్పబడినట్లు "నిత్యమైన దహన బలియు దాని పానార్పణమును గాక యిది ప్రతి విశ్రాంతి దినమున చేయవలసిన దహనబలి" దహన బలి యొక్క ప్రాముఖ్యత ఏమి?

"దహన బలి యొక్క ప్రాముఖ్యత ఏదనగా ఒక పాపి దేవునికి సంపూర్ణముగా సమర్పించుకొనుటకు సూచనగా వున్నది. యిక్కడ ఒక వ్యక్తి తన కొరకు ఏమి వుంచుకొనడు, అంతయు దేవునికే చెందుతుంది." [58]

---

57. ఇ.జి.వైట్, సంఘ సాక్ష్యములు (1904), వాల్యూం. 8, పుట 191
58. ఫ్రిట్జ్ రెయినెక్కర్, లెక్సికన్ జుర్‌బైబిల్ (ఉప్పరేటల్, 1964) పుట. 1017.

ఉదయ సాయంకాల బలులు చాలా పవిత్రమైనవి. యూదా దేశమంతా ఏర్పాటు చేయబడిన సమయాలలోనే బలులను అర్పించేవారు. ఈ ఆచారము క్రైస్తవులకు ఉదయ సాయంకాల ప్రార్ధన ఆవశ్యకతను తెలియచేయుచున్నది.

దేవుని యెడల భయభక్తులు లేకుండా జరిగించుచున్న ఆచార సాంప్రదాయములను దేవుడు ఖండించాడు. ఆయనను ప్రేమించు వారిని, ఉదయ సాయంకాలములలో తమ పాపక్షమాపణ నిమిత్తము ప్రార్ధించు వారి యెడల, వారికి కావలసిన దీవెనల కొరకు ప్రార్ధించు వారు దేవునిని సంతోషపెట్టు వారిగా వుందురు. అలాంటి వారిని దేవుడు దృష్టిస్తాడు". [59]

అనుదిన ఆరాధన సబ్బాతుకు, మన ఆత్మీయ జీవితమునకును ఆధారమై యున్నది. యిప్పటికి స్పష్టముగా ఒక విషయం అర్ధంచేసుకోవాలి. అదేమనగా యేసుక్రీస్తుకు మనము ప్రతి దినము సమర్పించుకొనుట ద్వారా పరిశుద్ధాత్ముడు మన హృదయములలో నివసించుటకు ఇష్టపడుచున్నాడు.

ముఖ్యమైన ఈ ఆత్మీయ సత్యాన్ని నీ స్వంత విషయముగా అంగీకరించావా? ప్రతి దినము ప్రతి విషయములో దేవునికి ప్రథమ స్ధానము ఇవ్వడం అలవాటు చేసుకున్నావా? కొండమీద ప్రసంగములో యేసుప్రభువు యిలా అన్నారు: "దేవుని రాజ్యమును, నీతిని మొదట వెదకుడి అప్పుడు అవన్నియు మీకు అనుగ్రహింపబడును." (మత్తయి 6:33).

క్రీస్తు యిప్పుడు నీ హృదయములో వుంటే దేవుని రాజ్యములో నీవున్నట్లే. అందుకే ఆరాధన సమయంలో ప్రతి దినము మనము ఆయనకు సమర్పించుకొని పరిశుద్ధాత్మ కొరకు అడుగవలెను.

మనం దేవుని ముందు నిలబడినపుడు ఒక నిర్ణయాన్ని తీసుకోవాలి: దేవునితో నాకు వ్యక్తిగత సంబంధం వున్నదా? నేను దేవునిలో నిలిచి యున్నానా? యోహాను 15:1-17 నీ విశ్వాసం యింకను ఎదగాలని కోరుకుంటున్నావా?

దేవుని సన్నిధిలో ఎవరైతే బహు స్వల్ప సమయమును లేక చాలి చాలని ఆరాధనను చేస్తారో వారి ఆరాధన వారానికి ఒకసారో రెండుసార్లో వుంటుంది. యిది ఎలా వుంటుందంటే ఒక వ్యక్తి వారానికి ఒకసారి మాత్రమే తిండి తిన్నట్లుగా వారానికి కొకసారి మాత్రమే నేను తిండి తింటాను అంటే అది అసంభవమైన విషయం.

59. ఇ.జి.వైట్, పితరులు ప్రవక్తలు (1890) పుట 353.3.

ఆరాధన లేని క్రైస్తవుడు కూడా శరీరానుసారుడే కదా?

"మనము క్రీస్తు నీతి యగునట్లుగా, ప్రతి దినము పరిశుద్ధాత్మ సహాయముతో రూపాంతరము చెంది, దైవిక స్వభావమును సంపాదించుకోవాలి"

ఆరాధన లేని క్రైస్తవుడి పరిస్థితి రక్షించబడలేదు అని అర్ధము. శరీరానుసారమైన క్రైస్తవులుగా మనం ఉంటే ఆరాధన అనేది కేవలం ఒక ఆచారంగా మాత్రమే మారుతుంది. మనము ఆత్మీయంగా ఆరాధన చేసే వారమైతే ఆరాధన మనకు అత్యవసరము అవుతుంది.

కొన్ని సంవత్సరముల క్రితము జిమ్‌వాస్ గారు రచించిన పుస్తకమును చదివాను: దాని పేరు నేనొక గూండాను". అతనొక నేరస్థుడు. తరువాత రక్షించబడ్డాడు. అతను హృదయ పూర్వకముగా తన పాపములను ఒప్పుకున్నాడు. అతను దొంగగా అబద్ధాల కోరుగా వున్నాడు. పాపములు ఒప్పుకున్నపుడు బలంగా దేవుని ఆత్మ అతనిని సంధించినది. యిది నాకు చాలా నచ్చినది. నాలో నేను ఏమనుకున్నానంటే ప్రతి విషయంలో నేను మంచిగా జీవిస్తున్నాను. కాని అతని వంటి ఆత్మీయ అనుభవములు నాకు లేవు. అప్పుడు దేవునికి నేను యిలా ప్రార్ధన చేసాను: "పరలోక మందున్న తండ్రి, నాకు తెలిసి చేసిన పాపములన్నిటిని ఒప్పుకొనుచున్నాను. నేనింకా ఏమైనా మర్చిపోయి వుంటే ఆ పాపములను చూపించు, నేను ఒప్పుకుంటాను. దీనికి తోడుగా ఒక గంట ముందు నేను నిద్రలేచి ప్రార్ధనలోను, వాక్యములోను నా సమయాన్ని గడుపుతాను. అప్పుడు నేను కూడా నన్ను పరిశీలించుకుంటాను. నీవు నన్ను సరిచేయుము అని యిలా నేను ప్రార్ధనలో వేడుకున్నాను.

దేవునికి స్తోత్రము! ఆయన నన్ను దర్శించాడు. అప్పటి నుండి ఉదయ కాలము నా ఆరాధన సమయము దేవునితో నా జీవితమునకు ఆధారమైనది.

ప్రతి దిన సమర్పణ జీవితం, పరిశుద్ధాత్మను పొందుకోవడం మేలుకరమైన మార్పును మన జీవితాల్లో తీసుకొని వస్తుంది. మన వ్యక్తిగత ఆరాధన సమయంలో ఈ మార్పులు జరుగుతాయి.

## ఆత్మతో సత్యముతో ఆరాధన

ఆరాధన యొక్క ముఖ్య ఉద్దేశమును పరిశీలిద్దాము. దేవుని యొక్క ఆఖరి వర్తమానములో మానవులందరు సృష్టికర్తను మాత్రమే ఆరాధించాలి కాని మృగమును

కాదు (ప్రకటన 14:6-12) బాహ్యమైన ఆరాధన విధానము సబ్బాతు (సృష్టికర్తను) ఆరాధించడము. అంతర్గత ఆరాధన అనేది యోహాను 4:23,24లో తెలియజేయబడింది. "అయితే యదార్ధముగా ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను తండ్రిని ఆరాధించు కాలము వచ్చుచున్నది. అది యిప్పుడును వచ్చే యున్నది. తన్ను ఆరాధించువారు అట్టివారే కావలెనని తండ్రి కోరుచున్నాడు. దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను ఆరాధించవలెననెను"

ఆత్మతో ఆరాధించుట అనగా మన ఆరాధన స్పృహతో కూడినదై, పరిశుద్ధాత్మతో నిండినదై యుండాలి. సత్యముతో ఆరాధించుట అనగా సమర్పణ జీవితము జీవించడము, అంటే సత్యము కలిగిన వ్యక్తిగా వుండడము. యేసు చెప్పెను: "నేనే సత్యమును" (యోహాను 14:6). యేసు మనలో నివసించుట ద్వారా మనము దేవుని వాక్య ప్రకారము, దేవుని ఆజ్ఞల ప్రకారము జీవిస్తాము. ఎందుకంటే "ఆయన వాక్యము సత్యము" (యోహాను 17:17). మరియు కీర్తన 119:142 "నీ ధర్మశాస్త్రము సత్యము" అని చెప్పుచున్నది.

యిప్పుడు మనకు నిజమైన ఆరాధన లేకుంటే, కష్ట సమయంలో మనం ప్రమాదంలో పడిపోతాము కదా? శరీరానుసారులైన క్రైస్తవులకు యిదొక పెద్ద సమస్య కాబోతుంది.

దేవుని సహాయంతో జ్ఞానములో ఎదుగుచూ మనము ముందుకు కొనసాగాలి. కొందరికి క్రింద చెప్పబడిన అసత్య విశ్వాసము వారికి ఆటంకము కల్గించుచున్నది.

## బాప్తిస్మము మరియు పరిశుద్ధాత్మ

కొంతమంది ఏమనుకుంటారంటే నేను బాప్తిస్మము పొందాను కనుక నేను పరిశుద్ధాత్మతో నింపబడ్డాను, యిక నేనేమి చేయనక్కరలేదు అని అనుకుంటారు. డి.యల్.మూడీ గారు యిలా వ్యాఖ్యానించారు: "చాలా మంది మేమొకసారి ఆత్మతో నింపబడ్డాము కనుక ఈ నింపుదల శాశ్వతముగా మాతో వుంటుందని అనుకుంటారు. ఓ స్నేహితుడా, మనము ఖాళీ కుండలము. మనము ఎల్లప్పుడు నీటి ధార క్రింద వుంటూ, నింపబడుతూ వుండాలి". [60]

60. డి.యల్.మూడి, "వారు రహస్యాన్ని చేధించారు" పుట 85,86,"10 రోజుల ప్రార్ధన-ధ్యానములు" అనే పుస్తకము నుండి సేకరణ-రచించినవారు డెన్నిస్ స్మిత్. పుట 23.

"బాప్తిస్మమే పరిశుద్ధాత్మ వరము అని భావించిన వారందరిని సాతానుడు మరలా శరీరానుసారమైన పాపములోకి దించి వారికి జోలపాడుతున్నాడు. బాప్తిస్మము అనేది నాకు దేవుని కృప అని నమ్ముతాడు. బాప్తిస్మము అయితే తీసుకున్నాడు కాని పరిశుద్ధాత్మ సాక్ష్యము అతనికి వుండదు."[61]

బాప్తిస్మము అనేది గొప్ప నిర్ణయము. యిది దేవుని చిత్తము చేయుటకు గుర్తు. బాప్తిస్మమునకు గొప్ప గుర్తింపు ఉన్నది. మనము వెనుతిరిగి నాకు గతంలో పరిశుద్ధాత్మ పొందిన ఆనవాలు వుంది అని అనుకొనకూడదు. దానికి బదులుగా నాకు యిప్పుడు పరిశుద్ధాత్మ కావాలి, నేను యిప్పుడు పరిశుద్ధాత్మతో నింపబడాలి అనే అనుభవం మనకు వుండాలి.

కొందరు బాప్తిస్మమునకు ముందే పరిశుద్ధాత్మను పొందియున్నారు. ఉదాహరణకు కోర్నేలీయు, అతని యింటి వారందరు మరియు సౌలు యింకొందరు బాప్తిస్మము తర్వాత దేవుని ఆత్మను పొందారు. ఉదాహరణకు సమరయులు లేక ఎఫెసులో వున్న 12 మంది. బాప్తిస్మమునకు ముందు గాని తరువాత గాని దేవుని ఆత్మపొందుట అనేది ఒకటే. అయితే ముఖ్య విషయం ఏంటంటే ఇదివరకు పరిశుద్ధాత్మను పొందాము. యిప్పుడు కూడా ఆయన మాలో వున్నాడు అని చెప్పడం ప్రాముఖ్యమైనది. గతంలో పరిశుద్ధాత్మను పొందుట ముఖ్యము కాదుకాని ఈరోజున నా ఆత్మీయ పరిస్థితి ఎలా వున్నది? అని పరిశీలన చేసుకోవాలి.

మరలా మీకు జ్ఞాపకం చేస్తున్నాను: మనము మన శరీరాలను పుట్టుక ద్వారా పొందాము. మన జీవితములో రోజూ ఆహారం, నీరు తీసుకొనుట ద్వారా వ్యాయామం, నిద్ర మొ॥వాటి ద్వారా బ్రతుకుచున్నాము. యిలా చేయకపోతే ఎక్కువ కాలము బ్రతుకము. యివే ధర్మాలు మన ఆత్మీయ స్థితికి వర్తిస్తాయి. పరిశుద్ధాత్మ వలన మనము క్రొత్త జీవితాన్ని పొందాము, క్రీస్తుకు సంపూర్తిగా సమర్పించుకొనుట ద్వారా మన ఆత్మీయ జీవితము పరిశుద్ధాత్మ ద్వారా, ప్రార్ధన, వాక్యము మొ॥లగు వాటి ద్వారా కొనసాగించబడుతుంది.

"మన సామాన్య జీవితము దేవుని శక్తి ద్వారా కొనసాగించబడుతుంది. కాని యిది అద్భుతము కాదు, దేవుడు దీవెనలను మన అందుబాటులో వుంచి మనకు సహాయపడుతుంటాడు. ఆత్మీయ జీవితము మాత్రము దేవుని సహాయపు సరఫరా ద్వారా నిలబడుతుంది." [62]

---

61. జోసెఫ్ హెచ్ వ్యాగనర్, "దేవుని ఆత్మ" (బ్యాటిల్ క్రీక్, మిషిగన్ 1877) పుట 35. 62. ఇ.జి.వైట్ " అపోస్తులుల కార్యములు" (1911) పుట 284.2

భౌతిక జీవితము, ఆత్మీయ జీవితములు అసహజంగా మనలో నివసించుట లేదు. దేవుడు మనకు అనుగ్రహించిన సదుపాయములను ఉపయోగించుకొనవలెను. దేవుడు యిచ్చిన "సదుపాయములను" మనము వాడని యెడల ఏ ఫలితము వస్తుంది?

ఈ సదుపాయములన్నిటికి ప్రాముఖ్యమైనది పరిశుద్ధాత్మ. దీనితో పాటు ప్రార్ధన, వాక్యము ఆరాధన కార్యక్రమములలో, మిగతా ఆత్మీయ కార్యక్రమములలో పాలుపొందడం.

ఆంతర్య పురుషుని గురించి జాగ్రత్త వహించాలి అనే విషయాన్ని మనందరము గుర్తించాము. మనము యిది చేయని యెడల బాధపడే పరిస్థితులను ఎదుర్కొనవలసి వస్తుంది. మనము పరిశుద్ధాత్మను దాచుకొని తరువాత తినేది కాదు. దేవుడు పరిశు ద్ధాత్మను ముందుగానే దాచి వుంచడు." [63]

ప్రతి దినము మనము దేవునికి సమర్పించుకొనుట ముఖ్యమనే విషయం స్పష్టంగా అర్ధమైనది. మన జీవితాలలోకి పరిశుద్ధాత్మను అనుదినము ఆహ్వానించాలి.

**ఈ రెండు విషయాలు ఒక ఉద్దేశ్య పూర్వకమైనవి:–** దేవునికి నన్ను నేను సమర్పించు కుంటున్నాను మరియు ప్రార్ధన ద్వారా అడిగి పరిశుద్ధాత్మను నా హృదయంలోనికి ఆహ్వానించుచున్నాను అను రెండు విషయములు ఒకే నాణానికి గల యిరు పార్శ్యముల వంటివి. 1యోహాను 3:24, యోహాను 14:17,23 వచనముల ప్రకారము యేసు పరిశుద్ధాత్మ రూపంలో మనలో జీవిస్తాడు. ఆయన మన యందు నిలిచియున్నాడని ఆయన మన కనుగ్రహించిన ఆత్మమూలముగా తెలిసికొనుచున్నాము."

## పరిశుద్ధాత్మ ప్రభావము

పరిశుద్ధాత్ముడు నాలో వుంటే, క్రీస్తు ఏమి సాధించాడో అవి నేను కూడా చేయడానికి సాధ్యమవుతుంది. రోమా 8:2 ప్రకారం: "క్రీస్తు యేసు జీవము నిచ్చు ఆత్మయొక్క నియమము పాప మరణముల నియమము నుండి నన్ను విడిపించెను. ఎట్లనగా ధర్మశాస్త్రము దేనిని చేయజాలక పోయెనో దానిని దేవుడు చేసెను." క్రీస్తుకు సంపూర్తిగా సమర్పించి నటువంటి హృదయములో "ఆత్మ యొక్క నియమము"

63. ఇ.జి.వైట్, "యుగముల ఆకాంక్ష" (1898) పుట 313.4

కార్యము జరిగిస్తుంది. క్రీస్తు పొందినవి నేనును పొదులాగున పరిశుద్ధాత్మ మాత్రమే సహాయము చేయగలడు. పరిశుద్ధాత్మ మనకు పునరుద్ధరణ జరిగించే కారకముగా వుంటుంది. "ఈ కారకము మనలో లేకుంటే క్రీస్తు యొక్క త్యాగము మనకు ఉపయోగం లేకుండా పోతుంది. ప్రపంచమునకు విమోచకుడు చేయు కార్యమును పరిశుద్ధాత్ముడు ప్రభావవంతముగా మనకు అందుబాటులోనికి తీసుకొని వస్తాడు. పరిశుద్ధాత్మ వలననే మన హృదయం పరిశుద్ధంగా వుండగలదు. ఆత్మవలననే ఒక విశ్వాసి దైవ స్వభావములోనికి మారగలడు. విశ్వాసి యొక్క కోరిక స్వీకరించే విధానమును బట్టి ఒక వ్యక్తితో దేవుని శక్తి పనిచేస్తుంది". [64]

తామస్ ఎ.డేవిస్ ఈ విధానమును యిలా వివరించారు:– "క్రీస్తు యొక్క పరిచర్య ప్రజలమీద అంత ప్రభావవంతముగా వుండుటకు కారణం పరిశుద్ధాత్మ మీద ఆధారపడుటను బట్టియే. ఒకవేళ పరిశుద్ధాత్మ లేకుండా యేసు పనులు చేసి వుంటే–గెత్సెమనే వనంలో కాని, సిలువమీద కాని, పునరు త్థానమందు కాని, పరలోకపు యాజకత్వములో కాని యేసు విజయం సాధించే వాడు కాడు అంతేకాక ఏ మత స్థాపకుడుగానో, నీతి సూత్రాలు చెప్పిన ఒక గొప్ప నాయకుడు గానో క్రీస్తు పని మిగిలిపోయి వుండేది. యేసు మానవుడుగా ఈ లోకములో వున్నపుడు, తన మాదిరి ద్వారా, బోధనల ద్వారా ప్రజల మధ్య పని చేయడం ఆవశ్యకంగా భావించాడు. ఈ కార్యము పరిశుద్ధాత్మ వలన జరిగింది, ఆయన ప్రజల హృదయములను మార్చుట యివన్నీ యేసుద్వారా సాధ్యం చేయబడినాయి."[65]

ఈ మంచి కారణమును బట్టిచే మనం పరిశుద్ధాత్మతో నింపబడుట అవసరము కదా? మన హృదయము దేవుని ఆత్మచే ఆవరించబడినపుడు, మన జీవితము సంపూర్తిగా రూపాంతరం చెందుతుంది. పాపపు ఆలోచనలు ప్రక్కన పెట్టబడతాయి. దుష్టక్రియలు వదిలి వేస్తాము. ప్రేమ, తగ్గింపు, సమాధానము అనేవి కోపం, ద్వేషం, కలహాల స్థానాన్ని ఆక్రమిస్తాయి. విచారం స్థానాన్ని ఆనందం ఆక్రమిస్తుంది. మన ముఖములు పరలోక కాంతిని ప్రతిబింబిస్తాయి". [66]

పరిశుద్ధాత్మనితో కలిసి నడిచే జీవితంలో ఎన్నో విలువైన ఫలితాలు దొరుకుతాయి. అలానే పరిశుద్ధాత్మ లేకుంటే తీవ్ర నష్టాలు, కొరతలు ఎదురౌతాయి. పరిశుద్ధాత్మ

64. ఇ.జి.వైట్, యుగముల ఆకాంక్ష, (1898) పుట 313.4.
65. తామస్ ఎ.డేవిస్, అల్స్ క్రైస్ట్ సెగ్రిక్ లెబెన్, (హెచ్ డబ్ల్యు వెర్లాగ్) సీయట్ 43
66. ఇ.జి.వైట్ "యుగముల ఆకాంక్ష" విజయవంతమైన క్రైస్తవుడుగా వుండుట ఎట్లు? (1898) పుట 173.1.

కలిగిన జీవితం, లేని జీవితాల బేధములు 4వ అధ్యాయములో వివరంగా వ్రాయబడ్డాయి.

# నేను పరిశుద్ధాత్మతో నింపబడ్డానా?

పరిశుద్ధాత్మను నేనుపొందానా లేదా అనే ప్రశ్నను మీకు మీరు వేసుకొనండి." [67]

1. పరిశుద్ధాత్మను పొందిన నాటి నుండి నాలో ఏమైనా కనిపించే మార్పు వుందా? ఉదాహరణకు యేసును నిజంగా వెంబడిస్తూ, ఆయనను గొప్పగా లోకానికి చూపిస్తున్నానా? (యోహాను 15:16)
2. పరిశుద్ధాత్మ స్వరము నేను వినగలుగుచున్నానా? నేను తీసుకొనుచున్న చిన్న, పెద్ద నిర్ణయాలలో ఆయన నన్ను నడిపించుచున్నాడా? (రోమా 8:14)
3. నా పొరుగు వారి పట్ల నాకు ప్రేమ ఉన్నదా సాధారణముగా నేను స్నేహం చేయని వారి యెడల పరిశుద్ధాత్ముడు నాకు వారి పట్ల సున్నితమైన జాలి, ప్రేమను కలిగించుచున్నాడా? (గలతి 5:22, యాకోబు 2:8,9).
4. నాతోటి వారితో నాకు వున్న బాంధవ్యంలో పరిశుద్ధాత్ముడు నన్ను నడిపించున్నాడా? బాధలలో, యిరుకులలో వున్న వారిని పరామర్శిం చుటకు కావలసిన మాటలను ఆయన నా నోటిలో వుంచుతున్నాడా?
5. నాలో వున్న పరిశుద్ధాత్ముడు యితరులను యేసు వద్దకు నడిపించుటకు బలపరచుచున్నాడా?
6. నా హృదయంతరంగములో వున్న ఆలోచనల పైన నా ప్రార్ధనా జీవితం ప్రభావితం చేయడం గమనించుకో గల్గుతున్నానా?

ఈ ప్రశ్నలను మనల్ని మనం వేసుకున్నపుడు, పరిశుద్ధాత్మతో ఎదగాల్సిన గొప్ప అవసరతను తెలుసుకుంటాము. అప్పుడు ఆయనను యింకా ప్రేమించాలి అని గ్రహింపు కూడా కల్గుతుంది.

**ఒక సహోదరుడు యిలా వ్రాసారు :** నేను నా తండ్రి సమాధాన పడ్డాము. "వ్యక్తిగత ఉజ్జీవమునకు మెట్లు" "40 దినములు ఒకటి మరియు రెండు" భాగములు చదివాక పరిశుద్ధాత్మతో అద్భుతమైన అనుభవములను పొందుకున్నాను. పరిశుద్ధాత్ముడు ఎలా పనిచేస్తాడు, నా జీవితంలోని ప్రతి విషయంలో పరిశుద్ధాత్ముడు పనిచేస్తున్న విధానం అనుభవిస్తుంటే నేను చాలా ఆనందానికి గురి అవుతున్నాను.

67.క్యాథరిన్ మార్షల్, డెర్‌హెల్ఫర్ (ఎర్జవ్‌సెన్, 2002) పేజి. 24

# తండ్రి కుమారుడు సమాధానపడుట

నా తండ్రితో నా సంబంధం చాలా సమస్యా పూరితంగా వుండేది. నా బాల్యంలో, యౌవ్వనంలో నేను ప్రార్థించేటప్పుడు నాతండ్రితో నాకు మంచి సంబంధం వుండాలని ప్రార్థించే వాడిని. కాని యింకా యింకా సమస్యల ధికమయ్యాయి. ఆరు ఏడు సం॥లు గడచిపోయాయి. నా హృదయంలో వున్న శూన్యంను దేవుడు నింపాడు. దేవుని వాక్యమును చదువుకుంటూ, ప్రార్థన చేసుకునేటప్పుడు నేను, నాభార్య పరిశుద్ధాత్మ గురించి ఎన్నో గొప్ప అనుభవాలు సంపాదించుకున్నాము. మేము మా కుటుంబము గురించి మరి ప్రత్యేకముగా మా తండ్రి నిమిత్తము ప్రార్థన చేసాము. ఈ సమయములో నేను నా తండ్రిని క్షమించగల శక్తిని పొందాను. నా చిన్ననాటి నుండి ఏయే విషయములలో ఆయనను క్షమించలేకపోయానో, ఆ విషయాలన్నిటిలో ఆయనను సంపూర్తిగా క్షమించాను. ఇప్పుడు నేను నాతండ్రి మంచి స్నేహితులము. ఆయన కూడా లోతైన ఆత్మీయతను సంపాదించుకుంటూ, ఇతరులకు దేవుని గురించి చెబుతున్నారు. ఇప్పటికి రెండు సంవత్సరములు గడిచి పోయాయి. నా తండ్రితో నా సంబంధము యింకా మెరుగుపడింది. ఈ అనుభవము నిమిత్తము నేను దేవునికి వందనస్థుడను. దీనికి ముందు నేను శక్తిహీనుడుగా, ఒంటరి వాడిగా వున్నట్లు భావించేవాడిని. ఎప్పటి నుండి అయితే పరిశుద్ధాత్మ కొరకు అనుదినము ప్రార్థించడము ప్రారంభించానో అప్పటి నుండి నా జీవితములో నూతనమైన అద్భుతమైన ఆత్మీయ అనుభవములతో నింపబడ్డాను"(ఈ సహోదరుడు పేరు తెలియపర్చలేదు).

ప్రార్థన: **ప్రియ ప్రభువా, పరిశుద్ధాత్మ ద్వారా నీవు నాలో ఉండుటకు యిష్టపడుచున్నందుకు నీకు వందనములు. అనుదిన సమర్పణ, విశ్వాసము వలన ప్రేమానుబంధము పెరుగుచున్నందుకు నీకు వందనములు. ప్రభువా-పరిశుద్ధాత్మ గురించి ఎక్కువగా తెలుసుకొనుటకు సహాయము చేయుము. దేవా-ప్రతి దినము నీ ఆత్మకై మేము ప్రార్థించుచుండగా నా కొరకు, నా కుటుంబము కొరకు, నా సంఘము కొరకు నీవు చేయబోవుచున్న కార్యములకై వందనములు. ఆమేన్.**

**ఆత్మతో నింపబడుడి-ఎఫెసి 5:18 కి అనుబంధము:** ఆత్మతో నింపబడుడి అనే మాట ఆజ్ఞా పూర్వకంగా వ్రాయబడింది. కనుక ఈ ఆజ్ఞ అందరికి కొరకు పనిచేయడం మనందరి కర్తవ్యం. గ్రీకు భాషలో ఈ మాట యింకా స్పష్టంగా వ్రాయబడింది.

జోహెన్నెస్ మాజర్‌గారు యిలా అన్నారు: "నూతన నిబంధన పత్రికలలో ఒకచోట మాత్రమే పరిశుద్ధాత్మతో నింపబడుడి అని వ్రాయబడివుంది. "ఆత్మ పూర్ణులై యుండుడి" (ఎఫెసి 5:18). అపొస్తలుల కార్యములలో పరిశుద్ధాత్మతో నింపబడడం ఒక వరముగా ఉండేది. ప్రత్యేకమైన సందర్భములలో బలమైన రీతిలో పరిశుద్ధాత్ముడు వాడబడేవాడు. పౌలుగారు పరిశుద్ధాత్మతో నింపబడుడి అనే మాటను ఆజ్ఞాపూర్వకంగా వ్రాసాడు, యిది పరిస్థితుల ప్రభావము నుండి స్వతంత్రించబడినది, యేసు అనుచరులందరికి చెందినది. బహు చిన్నదైన ఈ ఆజ్ఞ చాలా ముఖ్యమైనదై, నాలుగు అతి ప్రధానమైన దశలను కలిగియున్నది.

1. "నింపబడు" అనే క్రియ ఆజ్ఞాపూర్వకంగా వ్రాయబడింది. పౌలు యిక్కడ స్నేహ పూర్వకమైన సలహా యిచ్చినట్లు వ్రాయలేదు. నింపబడితే నింపబడండి లేకుంటే లేదు అన్న సలహా రూపంలో వ్రాయలేదు. శక్తితో నింపబడిన అపోస్తలుడు వలె ఆజ్ఞాపూర్వకంగా వ్రాసాడు. ఆజ్ఞ అనేది ఒక వ్యక్తి యొక్క మనస్సును ప్రభావితం చేసేది. ఒక క్రైస్తవుడు పరిశుద్ధాత్మను పొందితే ఆ వ్యక్తి నిర్ణయాలపైన అతని భక్తి ఉంటుంది. ఆత్మతో నింపబడుడి అనే మాటకు క్రైస్తవుడు విధేయత చూపించాలి. పరిశుద్ధాత్మను పొందుకొనుట, మన అందరి బాధ్యత.

2. "నింపబడుడి" క్రియ బహువచనంలో వాడబడింది. ఏవో ప్రత్యేక బాధ్యతలున్న ఒక వ్యక్తికి యిది వ్రాయబడలేదు. ఆత్మతో నింపబడుడి అనే మాటలు ఎవరికో కొందరు యిష్టమైన వారికొరకు చెప్పబడిన మాటలు కాదు. సంఘమునకు సంబంధించిన ప్రతి ఒక్కరి కొరకు ఎల్లప్పుడు ప్రతి చోట ఈ పిలుపు యివ్వబడింది. యిందులో ఎలాంటి సడలింపులు లేవు. అందరు క్రైస్తవులు పరిశుద్ధాత్మతో నింపబడాలి అని చెప్పిన విషయం పౌలుకు సాధారణమైనదే.

3. ఈ క్రియ కర్మార్థకములో చెప్పబడింది. "మిమ్మల్ని మీరు ఆత్మతో నింపుకొనండి" అని చెప్పబడలేదు. "ఆత్మపూర్ణులై యుండుడి" అని చెప్పబడింది. అనగా ఎవరికి వారు పరిశుద్ధాత్మతో నింపుకోలేరు. అది కేవలం పరిశుద్ధాత్ముని పని, ఇక్కడ ఆయన సార్వభౌమత్వం మనకు కన్పిస్తుంది. ఒక వ్యక్తి తనకు తాను కొన్ని నియమములలో జీవిస్తుంటే పరిశుద్ధాత్మతో నింపబడతాడు. ఒక వ్యక్తి యొక్క వ్యక్తిగత అభీష్టం లేకుండా పరిశుద్ధాత్ముడు అతనిలో పనిచేయడు.

4. గ్రీకులో ఈ ఆజ్ఞ వర్తమాన కాలంలో వ్రాయబడివుంది. ఈ ఆజ్ఞతో వున్న వర్తమానపు క్రియ అర్ధమేమనగా ఒక పని ఎడతెగకుండా జరుగుతుంది అని చెప్పడానికి వాడబడుతుంది. దీని ప్రకారం 'ఆత్మపూర్ణులై యుండుడి" అనగా, పరిశుద్ధాత్మ ఒక సారితో పని ముగించుకునేది కాదు. ఎడతెగకుండా జరిగే ప్రక్రియ అని అర్ధం. ఒక క్రైస్తవుడు ఒకే ఒక్కసారి నింపబడిన పాత్రకాదు. కాని ఎల్లప్పుడు 'నింపబడుతుండాలి'. ఈ వాక్యమును ఈ విధంగా చెప్పవచ్చు. మీరెల్లప్పుడు ఎడతెగకుండా నూతనమైన ఆత్మను పొందుతూ ఉండాలి అని అర్ధం.

"ఆత్మపూర్ణులై యుండుడి" అని చెప్పబడిన మాట ద్వారా బాప్తీస్మము తీసుకున్నపుడు పొందినటువంటి ఆత్మ శాశ్వతంగా మనతో వుండదు అని వివరిస్తుంది. ఒకవేళ మనము ఆ ఆత్మను పోగొట్టుకున్నామంటే, మరలా సాధించుకోవాలి అని అర్ధం. ఆత్మతో నింపబడండి అనగా మరలా మరలా ఆత్మతో నింపబడుతూ ఆత్మీయంగా బలహీనంగా కాకుండా వుండాలి. పరిశుద్ధాత్మ మన జీవితాల్లో అన్ని ప్రదేశాలలో పనిచేయాలి. ఆత్మతో నింపబడుటను ఒక మోతాదుతో కొలిచేది కాదు కాని ఆత్మను యింకా యింకా ఎక్కువగా పొందుతూ వుండాలి. అందు వలననే పౌలు విశ్వాసులందరిని ఎడతెగకుండా ఆత్మపూర్ణులై యుండుడి అని హెచ్చరించాడు. ఒక క్రైస్తవునికి యిది సాధారణ విషయం. ఒకే బాప్తిస్మం కాని అనేక సార్లు నింపబడుతూ" వుండాలి.

"ప్రభువైన యేసు తానే మనకు ఆజ్ఞ ఇచ్చాడు. కనుక మీరు ఎడతెగకుండా, మరలా మరలా కొత్తగా ఆత్మతో నింపబడుతూ వుండాలి." [68]

68. జోహన్నెస్ మాజెర్ ఒక సంఘకాపరి, సువార్తికుడు చాలాకాలం విశ్వవిద్యాలయంలో ఆచార్యునిగా పని చేసాడు వేదాంత శాస్త్రములో యిప్పుడు పదవీ వివరమణ గావించి, ఫ్రెడెన్‌సో పట్టణంలో వుంటున్నారు.

# అధ్యాయము-4

**పరిశుద్ధాత్మతో నింపబడిన జీవితం ద్వారా మనకు కలుగుప్రయోజనము లేమి?**
**ఎటువంటి వ్యత్యాసములను మనము ఎదురుచూడవచ్చు?**
**పరిశుద్ధాత్మ కొరకు మనము ప్రార్థించకపోతే వేటిని పోగొట్టుకుంటాము?**

## శరీరానుసారులు, ఆత్మీయులైన క్రైస్తవులకు ఉండే పోలికలు

శరీరానుసారుడైన క్రైస్తవుని లక్షణాలు కొన్ని చూసాము. యింకొన్ని లక్షణాలు వారికి వారే బయట పెట్టుకొనుట ద్వారా తెలుస్తుంటాయి. అవి ఏమనగా.

1. శరీరానుసారుడైతే రక్షించబడడు (రోమా 8:6-8, ప్రకటన 3:16)
2. దేవుని అగాపే ప్రేమ ఈ వ్యక్తిలో ఉండదు. (రోమా 5:5, గలతీ 5:22)
3. తనలోవున్న ఆత్మద్వారా ఆ వ్యక్తి బలవంతుడు కాలేడు (ఎఫెసీ 3:16-17)
4. క్రీస్తు ఈ వ్యక్తిలో నివసించడు (1యోహాను 3:24)
5. క్రీస్తు కొరకు సాక్షిగా వుండే శక్తిని ఈ వ్యక్తి సంపాదించుకొనలేదు. (అపొ. 1:8)
6. ఈ వ్యక్తి గొడవలతో, ఆందోళనలతో జీవిస్తూ లోక సంబంధిగా వుంటాడు. (1కొరింథి 3:3)
7. ఈ వ్యక్తి గద్దింపులు తీసుకొనడు.
8. ప్రార్థన జీవితము అతి కొద్దిగా కలిగి వుంటారు.
9. ఈ వ్యక్తులకు క్షమించే శక్తి వుండదు, అసూయ మొ॥వాటితో జీవిస్తారు.

శరీరానుసారుడైన క్రైస్తవుడు కొన్నిసార్లు సహజమైన మానవుడువలె ఉంటాడు. పౌలు 1 కొరింథి 3:3లో యిలా అన్నాడు: "మీరింకను శరీర సంబంధులై యుండుట వలన ఇప్పుడును మీరు బలహీనులై యున్నారు కారా? " మిగతా సమయంలో శరీర సంబంధులందరు వారి శక్తి సామర్థ్యాలతో పనులు చేసుకుంటూ భక్తిగల వారివలెనే వుంటారు.

ఆత్మానుసారుడైన క్రైస్తవుడు దేవుని పరిపూర్ణతను అనుభవిస్తాడు: ఎఫెసి 3:16-21 "మీరు అంతరంగ పురుషుని యందు శక్తి గలిగి ఆయన ఆత్మ వలన బలపరచబడునట్లుగాను, క్రీస్తు మీ హృదయములలో విశ్వాసము ద్వారా నివసించునట్లుగాను, తన మహిమైశ్వర్యము చొప్పున మీకు దయచేయ వలెననియు, మీరు దేవుని సంపూర్ణతయందు పూర్ణులగునట్లుగా, ప్రేమయందు వేరుపారి స్థిరపడి,

సమస్త పరిశుద్ధులతో కూడా దాని వెడల్పు పొడుగు, లోతు, ఎత్తు ఎంతో గ్రహించుకొనుటకును తగిన శక్తి గల వారు కావలెననియు ప్రార్థించుచున్నాను. మనలో కార్యసాధకమైన తన శక్తి చొప్పున మనము అడుగు వాటన్నిటికంటెను, ఊహించు వాటన్నిటి కంటెను అత్యధికముగా చేయశక్తిగల దేవునికి, క్రీస్తు యేసు మూలముగా సంఘములో తరతరములు సదాకాలము మహిమ కలుగును గాక. ఆమేన్".

## శరీర సంబంధి క్రైస్తవ్యపు ప్రభావము

పరిశుద్ధాత్మ లేకుండా నేను పనిచేసిన సంఘంలో పోగొట్టుకున్న కుటుంబాలు, సంఘాలను బట్టి జరిగిన ఆత్మీయ నష్టాన్ని బట్టి చింతిస్తున్నాను. ఒక వ్యక్తిలో పరిశుద్ధాత్ముడు లేకుంటే, మన వరకు మనము ముందుకు వెళ్ళలేము. యింకొకరిని ముందుకు నడుపలేము.

## పిల్లలు మరియు యౌవనస్థులు

శరీర సంబంధమైన క్రైస్తవ్యం, ఇష్టపూర్వకమైన క్రైస్తవ జీవితం జీవించడానికి దారి తీస్తుంది. ప్రజలు అమాయకంగా మంచి ఉద్దేశ్యంతోనే చేయలేని పనులు నెత్తిన వేసుకొని ఎలా వాటినుండి బయట పడాలా అని మార్గాలను అన్వేషిస్తూ వుంటారు. మన యౌవనస్థులను అనేక మందిని కోల్పోడానికి యిదే కారణమా? శరీర సంబంధులైన క్రైస్తవులుగా వుంటూ, అమాయకంగా అదే మాదిరిని మన బిడ్డలముందు వుంచుతున్నాము? అందువలననే వారు కూడా శరీర సంబంధ క్రైస్తవులుగానే మారిపోతూ నిరాశతో పోరాడుతూ వున్నారు. అందువలననే అనేకమంది సంఘాలకు రాకుండా యింకొంతమందెమో సంఘాలే విడిచి వెళుతున్నారు.

ఇటీవల కాలంలోనే ఒక సహోదరుడు తన సంఘానికి యిలా చెప్పాడు "మనము మన యౌవనస్థులు ఎదుర్కొంటున్న సమస్యలకు కారణా లున్నాయి. పెద్ద వయస్సువారు పరిశుద్ధాత్మతో నింపబడకపోవడం, అర్థం చేసుకోకపోవడమే కారణము".[69]

మరలా నేను మీకు నులివెచ్చని స్థితి పర్యవసానాలను గుర్తుచేయనా? సంపూర్తిగా దేవునికి సమర్పించుకొనక పోవడం: "అసంపూర్తిగా భక్తి చేసే క్రైస్తవులు దేవుని నెరుగని వారికంటె భయంకరులు. వారి మోసపూరితమైన మాటలచేత అనేక మందిని

---

69. గ్యారి ఎఫ్‌ట విలియమ్స్, ఎర్ఖుల్‌సెయిన్ హొమ్ హెలిజన్ గెఫ్త్-2007, ఎన్ 8.

త్రోవ తప్పిస్తారు. దేవుడు లేనివాడు తన బుద్ధిహీనతను చూపించుకుంటాడు. "నులివెచ్చని క్రైస్తవుడు అందరిని మోసం చేస్తాడు. అతడు మంచి లోకస్థుడు కాదు ఆత్మసంబంధికాడు. ఎవరూ చేయలేనంత చెడును సాతాను లోకస్థుడి ద్వారా చేయిస్తుంది." [70]

మనం ఆత్మానుసారంగా జీవించుచున్న యెడల, దేవుని సహాయము పొందుట ఎట్లో మన పిల్లలకు చూపిస్తాము. ఎలెన్‌వైట్ గారి మాటలు మనకు ఆశ్చర్యాన్ని కల్గిస్తాయి.

"ప్రతి దినము మీ పిల్లలకు పరిశుద్ధాత్మ బాప్తీస్మము తీసుకొనుటను నేర్పించండి. దేవుని ఉద్దేశ్యాలు ఆ పిల్లలలో నెరవేరులాగున ఆయనను వారి చేయిపట్టుకొనని వ్వండి. ప్రార్థన ద్వారా మీకు ఆత్మానుభవము మీ సేవలో విజయము, మీ పిల్లలకు కూడా సంపూర్ణ విజయం చేకూరుతుంది". [71]

మన బిడ్డలకు ప్రార్థించుట నేర్పాము. కాని ప్రతి దినము పరిశుద్ధాత్మ కొరకు ప్రార్థించాలని నేర్పించామా? నాకు నాభార్యకు మొదట్లో ఈ విషయం తెలియదు. దేవుడు ఈ విషయములో మమ్మల్ని చూసి చూడనట్లుగా వదిలివేసాడు. కనుక దేవునికి వందనములు. కాని దాని పర్యవసానంగా ఎంత నష్టం వాటిల్లింది?

ప్రతి దినము పరిశుద్ధాత్మ కొరకు ప్రార్థించే బిడ్డలు, ఆత్మీయులైన తల్లిదండ్రులు ఉంటే అది ఎంతో అద్భుతంగా వుంటుంది.

## వాతావరణము-దైవ ప్రేమా? లేక ఒకరితో ఒకరు బాగుండుటయా?

మన వివాహాల్లో, కుటుంబాలలో ఎలాంటి వాతావరణం వుంటుంది? మన సహవాసాల్లో సంఘాల్లో వుండే శరీరానుసారమైన, ఆత్మీయమైన క్రైస్తవులు క్రమశిక్షణ తప్పిపోతే, దేవుని ప్రేమ కనుమరుగైపోయి, పాపపు సంకెళ్ళు తెంపబడకపోతే-యివన్ని దేవుని కృపతోనే జరుగుతున్నాయి అని అనగలమా?

కొందరు శరీరానుసారులైన క్రైస్తవులు విమర్శలు చేస్తుంటారు. అది మంచిది కాదు. దేవుని మంచి సూచనలు గురించి మాట్లాడుకుంటూ, మనలో మార్పు అనేది అంతరంగములో నుండి రావాలి అనే విషయం గుర్తుంచుకోవాలి.

ఉదాహరణకు శరీరానుసారులు విషయాలను పెద్దగా పట్టించుకోకుండా లోక సంబంధమైన పద్ధతులను ఉపయోగిస్తుంటారు. దేవుడు వీరిని దీవించడు.

70. ఇ.జి.వైట్, లెటర్ 44, 1903, బైబిల్ కామెంటరీ, వాల్యూం 7, పుట 963. ప్రకటన 3:15,16 వివరణ.
71. ఇ.జి.వైట్, పిల్లలకు మార్గదర్శకాలు (1954) పుట 69.

జోసఫ్ కిడ్డర్ అను ఆయన సంఘ పరిస్థితిని ఈ విధంగా వివరించారు. "సోమరితనము, లోక పద్ధతులు, నకిలీ విధానము, దయాదాక్షిణ్యాలు లేకపోవడము, సంఘకాపరులు త్రోసి వేయబడడం, యౌవనస్థులు సంఘాలు విడిచి వెళ్ళడం, వ్యక్తిగత క్రమశిక్షణ బలహీనంగా వుండడం, సరియైన ప్రణాళికలు లేకపోవడం, సమర్పణతో పనిచేసే బలమైన పనివారు లేకపోవడం ఈ రోజున మన సంఘాల్లో పాతుకుపోయింది" [72]

మన సమస్యలన్నిటికి మూలము యేసుతో మనకు సంబంధము లేక పోవడము (యోహాను 15:1-5) మానవ కృషిమీద అచంచల విశ్వాసం (జెకర్యా 4:6). కిడ్డర్ గారు యింకా ఏమి గమనించారంటే: మన సమస్యలకు పరిష్కారము పరిశుద్ధాత్ముడుతోనే దొరుకుతాయి (అపొస్తులులు 1:8)

## యేసు మన కొక క్రొత్త ఆజ్ఞను యిచ్చాడు :

"మీరు ఒకరినొకరు ప్రేమింపవలెనని మీకు క్రొత్త ఆజ్ఞ ఇచ్చుచున్నాను. నేను మిమ్మును ప్రేమించినట్టే మీరును ఒకరినొకరు ప్రేమింపవలెను. మీరు ఒకని యెడల ఒకరు ప్రేమ గలవారైన యెడల దీని బట్టి మీరు నా శిష్యులని అందరును తెలిసికొందురనెను" (యోహాను 13:32, 35).

యేసువలె మనము యితరులను ప్రేమించాలి అంటే మనకు కూడా దైవిక మైన అగాపే ప్రేమ కావాలి. పరిశుద్ధాత్మతో మనం నింపబడినపుడు మాత్రమే మన ఆ ప్రేమను పొందుతాము.

దేవుని మీద సంపూర్ణ ప్రేమ, ఒకరియెడల ఒకరికి నిస్వార్ధ ప్రేమ-యిది మన పరలోకపు తండ్రి మనకు అనుగ్రహించి శ్రేష్ఠమైన బహుమానం. ఈ ప్రేమ దుడుకైనది కాదు, పరలోక సిద్ధాంతము, శాశ్వతమైన శక్తితో కూడినది.

"ప్రత్యేక పరచబడనటువంటి వారు (పరిశుద్ధాత్మ లేనివారు) ఈ ప్రేమను ఉత్పత్తి చేయలేరు. ఏ హృదయాన్ని క్రీస్తు పాలిస్తూ వుంటాడో, ఆ హృదయంలో ఈ ప్రేమ కనబడుతుంది." [73]

ఒకరిని మరొకరు మాత్రమే ప్రేమించుకుంటూనే కాకుండా యింకాస్త ముందుకెళ్లి దేవుని ప్రేమతో ప్రేమించాలి. ఇ.జి.వైట్ గారు ఒక సలహాయిచ్చారు: "దీనత్వము,

---

72. డా.ఎస్.జోసఫ్ కిడ్డర్, అనే టైటుంగ్ జుమ్ గెయిష్ఠ్ లిచెన్ లెబెన్ (అంద్రూస్ యూనివర్సిటి) సిపిపిపోలి 3+4.
73.ఇ.జి.వైట్, అపోస్తులుల కార్యములు (1911) పుట 551.2.

సమాధాన మనస్సును మనము ఆభరణముగా కలిగి ఉంటే వందలో 99 సమస్యలకు ఏ బాదర బంధీ లేకుండా సమస్యను పరిష్కారం దొరుకుతుంది." [74]

వివాహ జీవితము గురించి 1 థెస్సలోనికయ 4:3-8లో యిలా వుంది: విషయములో ఒకరియెడల ఒకరు మర్యాదతో, పరిశుద్ధతతో జీవించాలి. అన్యుల శరీరక ఆకర్షణకు భిన్నమైనది. మూడుసార్లు పరిశుద్ధాత్మతో కూడిన జీవితము గురించి చెప్పబడినది. వారు పరిశుద్ధాత్మతో నింపబడితే మన వివాహ జీవిత సంబంధాలలో ఎంతో మార్పు వస్తుంది. దేవుడు మన వైవాహిక జీవితాలను ఎంతో సంతోషంగా వుంచాలని, సంపూర్ణంగా జీవించాలని ఉద్దేశించాడు. మనము జీవిత భాగస్వామితో సున్నితమైన ప్రేమానురాగాలతో జీవించాలని దేవుడు కోరాడే తప్ప అన్యులవలె దురాశ, దుస్థితితో కాదు. యేసు తన శిష్యుల ఐక్యత గూర్చి ప్రార్థించాడు: తండ్రీ, నాయందు నీవును, నీయందు నేనును ఉన్నలాగున, వారును మనయందు ఏకమై యుండవలెనని వారి కొరకు మాత్రము నేను ప్రార్థించుటలేదు. వారి వాక్యము వలన నాయందు విశ్వాసముంచు వారందరును ఏకమై యుండవలెనని వారి కొరకును ప్రార్థించుచున్నాను." (యోహాను 17:21) విలియం జి.జాన్సన్ అన్నారు: "అడ్వెంటిస్ట్ వారు క్రీస్తుతో వుండుట అనగా ఏమిటో అర్థంచేసుకోవాలి. గతంలో మనం ఈవిషయానికి అంత ప్రాధాన్యతను యివ్వలేదు. పొరపాటున గుర్రాన్ని వెనకకి తిప్పి కట్టము." [75] "ఆత్మయొక్క ఐక్యతతో దేవుని ప్రజలందరు ఒకటిగా వుంటే, పరిసయ్యుల నీతి, స్వంత నీతి, ఏవైతే యూదా వారు చేసిన పాపాలుగా ఉంటూవస్తున్నాయో, అవన్ని హృదయాల్లో నుండి తీసివేయబడతాయి."

మనం పరిశుద్ధాత్మతో నింపబడినపుడు క్రీస్తు మనలో నివసిస్తాడు. మన ప్రార్ధనలకు జవాబులు దొరికిన అనుభవములు ఆత్మీయతవున్న క్రైస్తవ్యములో కనుగొందుము. ఇ.జి.వైట్ అన్నారు: దేవుని బిడ్డలందరు ఆత్మలో ఐక్యత కలిగి యుంటే, పరిసయ్యుల మనస్తత్వం, స్వనీతి అనేవి హృదయంలో నుండి తీసివేయబడతాయి. దాచబడియున్న మర్మములను దేవుడు తన ప్రజలకు బయలు పరుస్తాడు. కొలస్సి 1:27 "అన్యజనులలో ఈ మర్మము యొక్క మహిమైశ్వర్యము ఎట్టిదో అది, అనగా మీయందున్న క్రీస్తు, మహిమ నిరీక్షణయై యున్నాడను సంగతిని దేవుడు తన పరిశుద్ధులు తెలియపరచగోరి యిప్పుడు ఆ మర్మమును వారికి బయలుపరచెను" [76]

74. ఇ.జి.వైట్, సంఘ సాక్ష్యములు, వాల్యూం 4, పుట 348.3. 75. విలియం జి.జాన్సన్, ఎడ్వెంట్‌జిమెండే, (ల్యూన్‌బర్గ్ 1996) పుట 118.
76. ఇ.జి.వైట్, ఎంపిక చేయబడిన వర్తమానములు మొదటి భాగము (1958) పుట 386.

# సరియైన సలహాలు

ప్రేమతో దేవుని గురించిన సలహాలు యివ్వబడినపుడు ఎమైనా ప్రభావము కన్పించినదా? ఒక సంఘము నిండా శరీరానుసారులైన క్రైస్తవులు, శరీరానుసారుడైన సంఘకాపరి, అధ్యక్షుడు ఉన్న సంఘము ఏ నిర్ణయాలు తీసుకుంటుంది? నేను సంఘకాపరిగా ఉన్న రోజులు గుర్తొస్తున్నాయి. ఎవరైనా ఆత్మీయంగా జారిపోతే, ఆత్మీయులైన సంఘ సభ్యులు వారిని మరలా దేవుని యొద్దకు నడిపించాలి. తిరిగి వచ్చిన వ్యక్తి పశ్చాత్తాపపడి, తన పాపములను ఒప్పుకొని సరిచేసుకుంటే, సలహాలు యిచ్చిన ఉద్దేశ్యము సఫలమైనట్లే. కొన్నిసార్లు శరీరానుసారులైన క్రైస్తవులు సలహాలను తీసుకోవడం శిక్షగా భావించి, వారు పరపతిని దుర్వినియోగపరుస్తారు. (మత్తయి 18:15-17, 1కొరింధి 3:1-4, 2 కొరింధి 10:3)

# అంత్య దినములలో దేవుని ప్రవచన వాక్యము

దేవుడు విధిగా తన ప్రవక్తలతో ముఖ్యమైన విషయాలను ఎప్పటికప్పుడు తెలియపరిచేవాడు. (ఆమోసు 3:7) అలానే దేవుడు కొన్ని అంత్య దినములలో జరుగు విషయాలను ఎలెన్‌వైట్ గారికి కూడా బయలుపరిచారు. ద్వితియోపదేశ కాండం 18:19లో ఈ విధంగా చెప్పబడింది: అతడు నా నామమున చెప్పు నా మాటలను వినిన దాని గూర్చి విచారణ చేసెదను".

ఒక ప్రవక్త చెప్పే మాటలు అతని స్వంత మాటలు కాక దేవుని యొద్ద నుండి వచ్చినవై వుంటాయి. ఒక ప్రవక్త నిజ ప్రవక్త అని ఏవిధముగా చెప్పగలము? దేవుని వాక్యము మనకు అయిదు అంశాలను తెలియచేయుచున్నది. నిజమైన ప్రవక్తకు ఆ అయిదు లక్షణములు ఉండాలి.

1. వారి జీవిత విధానం- "వారి ఫలముల వలన మీరు వారిని తెలిసికొందురు" మత్తయి 7:15-20.
2. ప్రవచన నెరవేర్పు : ద్వితి 18:21-22
3. దేవుని పిలుపునకు విధేయత చూపించుట. ద్వితి 13:1-5.
4. యేసు నిజమైన వ్యక్తిత్వమును, యేసు దైవత్వమును గుర్తెరుగుట. 1యోహాను 4:1-3.
5. పరిశుద్ధ గ్రంథపు బోధనలను అంగీకరించుట యోహాను 17:17.

దేవుని ఆజ్ఞలు, ప్రవక్తల ద్వారా మనకిచ్చిన సలహాలు అన్నీ కూడా మానవుల

మేలుకొరకే యివ్వబడ్డాయి. అందుకే అవి చాలా విలువైనవి. అందువలన ఆత్మీయతతో నిండినవారు దేవుని మాటలను సంతోషములతో అంగీకరించి విధేయత చూయించుట ద్వారా జీవితములో విజయమును పొందుతారు. "మీ దేవుడైన యెహోవాను నమ్ముకొనుడి, అప్పుడు మీరు స్థిరపరచబడుదురు. ఆయన ప్రవక్తలను నమ్ముకొనుడి, అప్పుడు మీరు కృతార్ధులగుదురని చెప్పెను. (2 దిన 20:20).

మన సబ్బాతు బడి పాఠములో పరిశుద్ధాత్మ కలిగిన జీవితమునకు, నిజమైన ప్రవక్త యొక్క మాటలకును గల సంబంధము వివరించుచున్నది. "ఎవరైతే ప్రవక్తల మాటలను అంగీకరించరో వారు పరిశుద్ధాత్మ మాటలకు దూరమ గుచున్నారు. ఈ రోజుల్లో దాని ఫలితము ఎలా వుందో, ఆనాడు కూడా ప్రజలు దేవునితో సంబంధం లేకుండా, వ్యతిరేక ఆత్మతో ఉండేవారు." [77]

## ప్రణాళిక-వ్యూహం

సంఘములోను, సేవలోను సరియైన పరిష్కార పద్ధతులను కనుగొనుట ముఖ్యమైన పని. ఈ పరిష్కార పద్దతులు, వ్యూహాలు ఆత్మల రక్షణలో, ఆత్మీయాభివృద్ధిని బలపరచేవిగా వుండాలి. నేను 65 సం॥ల క్రితం బాప్తిస్మం తీసుకున్నాను. గత 43 సం॥లుగా సేవచేస్తున్నాను. మేము ఎన్నో కార్యక్రమాలు, ప్రణాళికలు సేవకొరకు సిద్ధపరచాము. మేము చాలా జ్ఞానంగా ఈ పనిని చేసాము. జనరల్ కాన్ఫరెన్స్-2005లో జరిగిన సభలలో డ్వైట్ నెల్సన్ గారు అన్నారు. ప్రణాళికలు రూపొందించడం, కార్యక్రమాలు నిర్వహించడంలో మన సంఘాన్ని మించిన వారెవ్వరు లేరు. అయితే పరిశుద్ధాత్మ లేని ఆత్మీయ దివాళా కోరు తనం మన నాయకులను, సంఘకాపరులను పట్టి పీడిస్తున్న సమస్య. నామకార్థ క్రైస్తవ్యమును అధిగమించి ముందుకెళ్ళలేక పోతున్నాము." [78]అని అన్నారు.

**అదే విధంగా డెన్నిస్ స్మిత్ గారు కూడా యిలా అన్నారు:**

"ప్రణాళికలు, వ్యూహాలు, విధులు అనే వాటికి నేను వ్యతిరేకం కాదు. కాని వాటిని పట్టుకు వేలాడుతూ దేవుని పనిని ముందుకు తీసుకొని వెళ్ళలేక పోతున్నామనే భయం వుంది. ప్రణాళికలు, వ్యూహాలు దేవుని పనిని పూర్తి చేయలేవు. గొప్ప ప్రసంగీకులు, అద్భుతమైన గాన పరిచర్యలు, మానవ నిర్మిత ఉపగ్రహ సేవ దేవుని

77. స్టైడినాన్ లేటుంగ్ స్టాండర్ట్ ఆస్‌గ్యాబ్, ఫలిప్ జి.సామన్, 10.11.1989 8వ ప్రశ్న.
78. హెల్ముట్ హౌబెల్ మిషన్ బ్రీఫ్, 34, బ్యాడ్ ఎజింగ్, 2011, పుట 3.

పనిని ముగించలేవు. దేవుని ఆత్మ మాత్రమే ఈ పనిని ముగించగలదు. మాట్లాడే దేవుని ఆత్మ, ఆత్మపూర్ణులైన స్త్రీ, పురుషుల ద్వారా దేవుని కార్యములను చేపట్టి, ప్రజలతో మాట్లాడుతుంది." [79]

## బాప్తిస్మము-ఆత్మల సంపాదన

అపొస్తలులకార్యముల గ్రంథమును మనము పఠించునపుడు గమనించే అతి ప్రాముఖ్యమైన విషయం ఏమనగా-ఆత్మలను రక్షించుటకు ముఖ్యమైన ప్రాథమిక అంశము పరిశుద్ధాత్మను పొందియుండుట. జర్మనీ దేశంలో రెండు రకాలుగా సంఘాలు వున్నాయి. మొదటివారు ఎదుగుచున్న సంఘానికి సాదృశ్యంగా, రెండవ సంఘం వారు కుంచించుకు పోతున్నట్లుగా, ప్రవాహం లేని నిలిచివున్న నీరులా వుంటున్నారు. గత 60 సం॥ములో మన సంఘ సభ్యత్వము 20 రెట్లుగా పెరిగిపోయింది.

జర్మనీలో గల ఈ పరిస్థితికి కారణములు అనేకము. నాకు ఒక కారణం స్పష్టంగా తెలుసు-దీనికి ప్రధాన కారణము పరిశుద్ధాత్మ లేకపోవడము. ఈ సమస్య మమ్ములను బలంగా ఆవరించి వుంది. మేము అనేకమైన ప్రణాళికలను, కార్యక్రమములను రూపొందించాము. కాని ఈ మా కృషిలో పరిశుద్ధాత్ముడు లేడు కనుక ఆర్థికంగా నష్టము, సమయపరమైన నష్టము వాటిల్లి, అనవసరమైన వాటి వెంట పరుగెత్తామని తెలుసుకున్నాము. ఇ.జి.వైట్ గారి రెండు ఉదాహరణలను యిచ్చారు.

"ఈరోజుల్లో అనేక ఆత్మలు మన సంఘమునకు చేర్చబడుట లేదు ఎందుకనగా మన సంఘస్తులు అనేకమంది మారుమనస్సు లేని వారుగా, మార్పులేని వారిగా, ఆత్మీయంగా జారిపోయిన స్థితిలో వున్నారు. ఈ విధమైన శరీర సంబంధులైన క్రైస్తవులు, నూతనంగా మారుమనస్సు పొందిన వారిపై ఎలాంటి ప్రభావమును కలిగిస్తారు?" [80]

"దేవుని ముందు మనలను మనము తగ్గించుకొని, మర్యాదతో, మెత్తని దయగల హృదయముతో ఉన్న యెడల నూరు మంది సత్యములోనికి వచ్చెడి వారే కాని యిప్పుడు ఒక్కరు మాత్రమే వస్తున్నారు". [81]

ఇ.జి.వైట్ గారు యింకేమని చెప్పారంటే- "సరిగా ఆత్మీయ సిద్ధపాటు

79. డెన్నీస్ స్మిత్ 40 దినములు-ప్రార్థన ధ్యానములు 2012 పుట. 88.
80. ఇ.జి.వైట్, "సంఘ సాక్ష్యములు" వాల్యుం 6 (1901) పుట 370.3.
81. ఇ.జి.వైట్, "సంఘ సాక్ష్యములు" వాల్యుం 9 (1909) పుట 189.4.

లేనటువంటి వారికి మనము బాప్తిస్మములు యిస్తున్నాము." "నేటి ప్రపంచంలో తిరిగి జన్మించు అనుభవము ప్రజలు సంపాదించుకొనుట లేదు. అందువలననే అనేక సంఘాలు గలిబిలితో నిండిపోయాయి. క్రీస్తు పేరు చెప్పుకొని బ్రతుకుచున్న వారానేకమంది అపవిత్రతలో, అపరిశుద్ధతతో జీవించుచున్నారు. బాప్తిస్మము తీసుకున్నారు కాని సజీవ సమాధి చేయబడినట్లుగా ఉన్నారు. వారిలో స్వీయ చిత్తము మరణించలేదు. అందువలన క్రీస్తులో ఉన్న నూతన జీవిత అనుభవములోనికి రాలేకపోవుచున్నారు". [82]

ఈ మాటలు 1897లో వ్రాసారు. నేటి సమస్యకు కారణం ఏమిటంటే మారుమనస్సు లేని వారెవ్వరు పరిశుద్ధాత్మను పొందలేరు. యేసు చెప్పాడు: "యేసు ఇట్లనెను ఒకడు నీటి మూలముగాను, ఆత్మమూలముగాను జన్మించితేనే గాని దేవుని రాజ్యములో ప్రవేశింపలేడు" (యోహాను 3:5) మనలో పరిశుద్ధాత్మ లేమి ప్రతి విషయములో కనిపించడం నిజం కాదా?

## పరిశుద్ధాత్మ మరియు ప్రసంగించుట

దేవుడు పరిశుద్ధాత్మ గురించి మరియు బోధల గురించి ఈవిధంగా చెప్పారు: "నిత్యమైన పరిశుద్ధాత్మ నింపుదల లేకుండా బోధించిన యెడల దాని వలన ఎటువంటి ప్రయోజనము కలుగదు. దేవుని ఆత్మ హృదయములో నింపబడినపుడు ఆ సత్యమును మన మనసాక్షిని రూపాంతరపరుస్తుంది. ఒకరు వాక్యాన్ని బోధించవచ్చు, వాగ్ధానాలు, ఆజ్ఞలు బాగా తెలిసికూడా వుండవచ్చు కాని పరిశుద్ధాత్మ లేకుంటే ఆత్మలు క్రీస్తు అనే బండమీదకు విరిగి నలిగిన స్థితిలోనికి రావు. దేవుని ఆత్మ లేని వారు ఎంత చదువున్నా, అవకాశాలు వున్నా, ఎంత గొప్పవారైనా, ఆత్మ వెలుగులోనికి యితరులను నడిపించలేరు." [83]

ప్రసంగాలు చేసినంత మాత్రమును, బైబిల్ తరగతుల ద్వారా, ఉపన్యాసముల ద్వారా 'వాక్యము' అందించబడదు: రాండి మ్యాక్స్‌వెల్ "సజీవుడైన దేవునిని కొరకు ఆత్మీయ దాహంతో మనం ఆరాటపడుతున్నామనే విషయం సత్యము" [84]అని అన్నారు.

భయమునకు కారణం కూడా ప్రార్ధనాత్మ లేకపోవడమా? ఎమిలియో నెబెలి యిలా అన్నారు: "ఈ ప్రపంచంలో అవినీతిని తలక్రిందులు చేయడంలో మనమెందుకు

---

82. ఇ.జి.వైట్, ఎమ్.ఎస్.148 (1897). 83. ఇ.జి.వైట్, "యుగముల ఆకాంక్ష" (1898) పుట 671.4
84. రాండి మాక్స్‌వెల్, "నా జనులు ప్రార్ధించినట్లయిన...(పసిఫిక్ ప్రెస్, 1995)

విజయం సాధించడం లేదు? మన ఆత్మీయమెట్టులోనే ఏదో లోపం ఉంది. ఏమైనా జరుగుతుందేమో, ఏదైనా కష్టమొస్తుందేమో, ఉద్యోగం పోతుందేమో, పరపతి పోతుందేమో, నేను మరణిస్తానేమో అనే భయాలనేకం మనకున్నాయి. కనుక నిశ్శబ్ధంగా, చాటున ఉంటున్నాము. ప్రపంచానికి బలమైన విధంగా సువార్తనందించడానికి భయపడుతున్నాము." [85]

ఈ సమస్యకు పరిష్కారం మనకు అపొస్తలులకార్యములు 4:31లో కన్పిస్తుంది: "వారు ప్రార్ధన చేయగానే వారు కూడియున్న చోటు కంపించెను; అప్పుడు వారందరు పరిశుద్ధాత్మతో నిండిన వారై దేవుని వాక్యమును ధైర్యముగా బోధించిరి."

## పరిశుద్ధాత్మ మరియు మన సాహిత్యము

మన సాహిత్యము గురించి యిలా చెప్పబడింది: "రచయిత ఆత్మతో నిండి రక్షించబడిన వ్యక్తి అయితే, అదే ఆత్మ చదువరి మీద కూడా పనిచేస్తుంది. దేవుని ఆత్మతో నింపబడి వ్రాయబడిన ప్రతి పుట కూడా, చదువరిని ప్రభావితం చేస్తుంది. రచయిత ఎపుడైతే సంపూర్తిగా దేవుని మహిమార్ధంగా జీవిస్తూ ఉండడో, అతనికి సహాయం చేయుటకు దేవదూతలు కూడా చింతిస్తారు." వారు వెనుదిరిగి వెళ్ళిపోతారు, చదువరిని ప్రభావితం చేయరు, ఎందుకనగా దేవుడు, దేవుని ఆత్మ అతనిలో లేదు కాబట్టి. అన్ని మాటలు మంచివే కాని అందులో దేవుని ప్రభావశక్తి ఉండదు." [86]

సహజంగా మనం చేసేదంతా తప్పు అని కాదు. మనము మంచి వారమే, మంచి పనులే చేస్తున్నాము. దేవుడు మానవ ప్రయత్నాలన్నిటిని దీవిస్తున్నాడు. కాని ముఖ్య సమస్యఏమిటంటే మన బాధ్యతలను ఆత్మీయంగా నిర్వర్తిస్తున్నామా లేక శరీరానుసారులుగా నిర్వర్తిస్తున్నామా? మనం శరీరానుసారులుగా పరిష్కారాలను వెదుక్కుంటే, మన సమయమంతా వ్యర్థం చేసుకుంటున్నామని అర్ధం. ఎన్నో పనులు చేస్తుంటాం కాని వాటి వలన ఉపయోగమేమి ఉండదు.

## పరిశుద్ధాత్మ : తొలకరి వర్షం లేదు, కడవరి వర్షం లేదు

"పరిశుద్ధాత్మతో నింపబడిన తొలకరి వర్షం మనకు పరిణతి చెందిన ఆత్మీయ దీవెలను తీసుకొని వస్తుంది. ఈ దీవెనలు మనము కడవరి వర్షం పొందుటకు సహాయం చేస్తాయి." [87]

---

85. సి.డి.డైలెజ్జట్, టెల్ 6.    86. ఇ.జి.వైట్, పి.హెచ్, పుట 29:1.
87. డెన్నిస్ స్మిత్, 40 దినముల ప్రార్థన ధ్యానములు రెండవ భాగము, (వియన్నా, 2013), పుట. 175

"భూ పంటను పండించే కడవరి వర్షం, దైవకృపను సూచిస్తూ, దైవ కుమారుని రాకకై సంఘమును సిద్ధపరచుచున్నది. కాని తొలకరి వర్షం వర్షించని యెడల, అక్కడ జీవం వుండదు, పచ్చని మొక్కలు మొలవవు. తొలకరి వర్షపు జల్లులు తమ పనిని చేసే కడవరి వర్షం సంపూర్ణత అనే విత్తనాలను పండిస్తుంది". [88]

## పరిశుద్ధాత్మ మరియు పరిశుద్ధ గ్రంధపు పవిత్రీకరణ

"ఈ పని (బైబిల్ పవిత్రీకరణ) క్రీస్తు ద్వారా, హృదయాంతరంగములో జీవించే దేవుని ఆత్మశక్తి ద్వారా మాత్రమే జరుగుతుంది". [89]

## ఆత్మలేకుండా మహా గొప్ప దేవుని సేవ?

పరిశుద్ధాత్మ లేకుండా గొప్ప సంస్థలు, గొప్ప సువార్తిక కార్యక్రమాలు, సేవ విస్తరణ పనుల అభివృద్ధి జరుగుతుందా? ఆంద్రూముర్రే, సౌత్ ఆఫ్రికా గొప్ప మిషనరీ గారు, క్రైస్తవ ప్రపంచంలో యిలా జరుగుతుంది :

"నేను ప్రసంగించవచ్చు, వ్రాయవచ్చు, ధ్యానంలో గడుపుతూ, పరిశుద్ధ గ్రంధము పఠిస్తూ, దేవుని రాజ్యం గురించి సంతోషించ వచ్చు కాని పరిశుద్ధాత్మ లోపం అక్కడ వుంటుంది. ప్రపంచమంతా దేవుని సువార్త ప్రకటిస్తున్నా, మార్పు చెందుతున్నవారు బహు కొద్దిగా వుండుటకు కారణమేమనగా పరిశుద్ధాత్మ లోపమే. విశ్వాసులలో పరిశుద్ధత లోపించుట వలన పరిశుద్ధాత్మ అక్కడ నివసింపడు. "మొదట ఆత్మానుసారముగా ఆరంభించి, యిప్పుడు శరీరాను సారముగా పరిపూర్ణులగుదురా? (గలతీ 3:3). పరిశుద్ధాత్మ నివసించవలసిన స్థానాన్ని మానవశక్తి ఆక్రమించు కున్నది."[90]

## పరిశుద్ధాత్మ మరియు ఆరోగ్యం

"కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమును బట్టి మిమ్మును బ్రతిమాలు కొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది" రోమా 12:1.

"మీరు దేవుని ఆలయమై యున్నారనియు, దేవుని ఆత్మ మీలో నివసించు చున్నాడనియు మీరెరుగరా? ఎవడైనను దేవుని ఆలయమును పాడు చేసిన యెడల

88. ఇ.జి.వైట్, "ద ఫెయిత్ ఐ లివ్ బై , (1958) పుట. 333.3. 89. ఇ.జి.వైట్, మహాగొప్ప సంఘర్షణ, (1911) పుట 469.3
90. రాండి మ్యాక్స్‌వెల్, "నా ప్రజలు ప్రార్ధించిన యెడల" (పసిఫిక్ ప్రెస్ 1995) పుట 145.

దేవుడు వానిని పాడు చేయును. దేవుని ఆలయము పరిశుద్ధమై యున్నది." (1 కొరింథి 3:16,17).

"మీ దేహము దేవుని వలన మీకు అనుగ్రహింపబడి, మీలో నున్న పరిశుద్ధాత్మకు ఆలయమై యున్నారని మీరెరుగరా? మీరు మీ సొత్తు కారు. విలువ పెట్టి కొనబడినవారు గనుక మీ దేహముతో దేవుని మహిమపరచుడి."
(1 కొరింథి 6:19, 20, నిర్గమ 15:26).

పరిశుద్ధాత్మతో నింపబడిన వారు దేవుని ఆలయములుగా ఉంటారు. ఎప్పుడైన ఈ విషయం గురించి ఆలోచించావా? దేవాలయమనగా దేవుని నివాసము. దేవుడు మోషేతో యిలా అన్నాడు:

"నేను వారిలో నివసించునట్లు వారు నాకు పరిశుద్ధ స్థలమును నిర్మింపవలెను" (నిర్గమ 25:8).

ఈ వాక్య భాగమును మనము ధ్యానిస్తే, అప్పుడు మన ఆరోగ్యము, జీవన విధానము కూడా మన శిష్యత్వములో భాగముగా మారిపోతాయి. మన శరీరాలు దేవునికి చెందినవి. దేవుని స్వాస్థ్యమును జాగ్రత్తగా కాపాడాలనే కోరిక నీకుందా? అవును, దేవుని వాక్యానుసారంగా, మన శరీరాలను జాగ్రత్తగా కాపాడుకోవాలనే కోరిక మనకున్నది. కాని దీనికి కావలసిన కొన్ని అవసరతలు ఉన్నాయి. దేవుని ఆత్మతో నింపబడిన వ్యక్తి క్రమశిక్షణతో సంతోషంగా ఈ పనిచేస్తాడు.

మన ప్రాణాత్మ దేహములలో గొప్ప దీవెనను పొందుతాము. ఎవరైతే పరిశుద్ధాత్మతో నింపబడరో వారు పోరాటములతో, యితరమైన సమస్యలతో సతమతమౌతూ వుంటారు. దేవునికి మహిమార్థంగా, ఆయన సేవలో మనకు సంతోషకరంగా ఉండేవిధంగా మనము ఆత్మలో, శరీరములో మంచి ఆరోగ్యముతో ఉండాలనేది దేవుని ఆకాంక్ష. పరిశుద్ధాత్మ స్థానములో వేరే దేనిని ఉంచలేము. పరిశుద్ధాత్మ రూపంలో యేసు మనలో జీవిస్తున్నాడు అనే అంటే "స్వస్థపరచు యెహోవా" కూడా మనలో ఉన్నట్లే అర్థము (నిర్గమ 15:26). దేవుని మహిమార్థం స్వస్థపడడం అనేది మంచి కార్యము. పరమ వైద్యుడు అందరిని స్వస్థపరుస్తాడా? అనే మరో ప్రశ్న తలయెత్తువచ్చు.

"థాయ్‌లాండ్ మిషన్ ఆసుపత్రిలోని శరణార్థుల శిబిరములలో తలదాచుకొనుటకు ఒక కంబోడియన్ మహిళ వచ్చింది. బౌద్ధ సన్యాసిని వంటి వస్త్ర ధారణలో ఆమె ఉన్నది. డాక్టర్ యేసుగారు నాకు వైద్య పరీక్షలు చేయాలి అని అడిగింది. ఆమె

యేసునందు విశ్వసించి శరీర, ఆత్మీయ స్వస్థతను పొందింది. ఆమె తిరిగి కంబోడియ దేశం తిరిగి వెళ్ళినపుడు క్రీస్తు కొరకు 37 ఆత్మలను సంపాదించుకున్నది". [91]

హిజ్కియా రోగియై యండగా, దేవుడు అతనికొక వర్తమానము పంపించాడు, "స్వస్థత నీకు లభిస్తుంది" (2 రాజులు 20:1611) అని. మరి దేవుడు అతనిని మాటతో ఎందుకు స్వస్థపరచకుండా, అంజూరపు పండ్ల ముద్దతో వైద్యం చేయమని చెప్పాడు? మనము పకృతి సిద్ధమైన ఆహారము, వ్యాయామము, విశ్రాంతి అనే నియమములను పాటించాలని దేవుడు కోరుతున్నాడా? "శరీరములోని ముల్లు" ను తీసివేసి, దేవుడెందుకు పౌలును స్వస్థపరచలేదు? పౌలు "నాకు కలిగిన ప్రత్యక్షతలు బహు విశేషముగా ఉన్నందున" (2 కొరింథి 12:7–10) అని అంటున్నాడు. ఇ.జి.వైట్ ఏమి చెప్పారంటే: దేవుని ఆత్మ ప్రభావము అనే మందు బలహీనులైన స్త్రీ, పురుషులపై మంచి ప్రభావము చూపించగలదు." పరలోకము ఆరోగ్యకరమైనది, పరలోక విషయములను మనము ఎంత లోతుగా గ్రహించ గలిగితే, అంత ఆరోగ్యమును విశ్వాసముతో పొందగలము". [92]

ఒక వ్యాపారస్థుడు ఈ విధంగా వ్రాసాడు. "ఎన్నో ఆరోగ్య కార్యక్రమాలకు హాజరైనను, ప్రతి ఫలమేమియు పొందలేదని తెలియచేసాడు. ఎప్పుడైతే ప్రతి దినము ప్రార్ధన చేసుకొనడము శాఖాహార భోజనమును అలవాటు చేసుకున్నాడో అతని జీవిత విధానము ఆరోగ్యకరముగా మారి పోయినది". [93] ఈ సంఘటన మనము పరిశుద్ధాత్మతో నింపబడివుంటే ఆ శక్తి మనలను బలపరచి, సంతోషంగా ఆరోగ్యకరమైన జీవిత విధానాన్ని అనుసరించేలా ప్రేరేపిస్తుంది.

ఈ అనుభవమును చదివిన ఒక సోదరి యిలా వ్రాసారు. "నేను సంపూర్తిగా నా జీవితమును యేసుకు సమర్పించుకున్నప్పుడు, క్షణములో దేవుడు నా జీవితమును మార్చి వేసాడు. సమర్పణ చేసుకొని ప్రార్ధన చేసుకున్న మరుసటి దినాన కాఫీ యంత్రం దగ్గర కెళ్ళి నిలబడి, తలవూపుతూ వద్దు, ఈరోజు నుండి కాఫీ త్రాగను అని తీర్మానించుకున్నాను. గతంలో యిది ఊహించడం కూడా కష్టమే ఎందుకంటే కాఫీ త్రాగకపోతే నాకు ఐదురోజుల వరకు తగ్గనటువంటి తలనొప్పి వస్తుండేది. ఈసారి మాత్రం ఎలాంటి పరిస్థితులు రాబోతున్నాయో ఊహించుకోలేకపోయాను. నేను మాత్రం యింకెన్నడు కాఫీ త్రాగనని మాత్రం తీర్మానించుకున్నాను. ఈరోజు నాకు కాఫీ త్రాగాలన్న కోరికే లేదు". [94] ఆమె మార్చుకున్న అనేక విషయాలలో

91. అజ్ఞాత రచయిత, అవర్ డెయిలీబ్రెడ్–ఆరాధన పుస్తకము, 26 నవం 1993. 92. ఇ.జి.వైట్, ఆరోగ్య వర్తమానములు (1932) పుట 12.3
93. ఇమెయిల్ ద్వారా అందించిన సమాచారం. 94. ఇమెయిల్–నవంబరు 18,2014, సహోదరి. ఎమ్ నుండి.

యిది ఒకటి. పొగాకు, త్రాగుడు వంటి వాటి మీద యింకెవరికన్నా జయం కావాలని ఆశిస్తే, “5వ ఎంగ్రియా బ్రీఫ్” చదవమని సలహా ఇస్తాను. ఈ పుస్తకము ఎంతో విపులంగా ప్రార్ధనా, వాగ్ధానాలతో బలహీనతలను జయించుట గూర్చి వ్రాయబడివుంది. కాని యిది కేవలం జర్మన్ భాషలోనే లభిస్తుంది”. [95]

పరిశుద్ధాత్మతో నిండిన జీవితంలో ఆరోగ్యకరమైన మార్పులు చోటుచేసుకుంటాయి. యిది ఆరోగ్య సూత్రాలతో, శక్తితో కూడిన వివరణ. డాన్ మెకింటోష్, డైరక్టర్–న్యూ స్టార్ట్ గ్లోబల్, వేమార్, సిఎ, యిలా అన్నారు: “ఈ రోజున మార్పు కొరకు కావాల్సింది ఆరోగ్య విద్య కాదు, దానికి సంబంధించిన ఎంతో సమాచారం మన వద్ద ఉన్నది. కాని అవసరమైనదేంటంటే మార్పును తేగలిగిన శక్తి గల ఆచరణాత్మకమైన ఆరోగ్య సమాచారము మనకు కావాలి”. [96]

## డా.టిమ్ హోవ్ గారు అన్నారు :

“ఆరోగ్య విద్య, వైద్య విద్య ఒక్కటే వైద్య మిషనరీల పనికాదు. దేవుని శాసనాలు రక్షణను కలిగిస్తాయే గాని ఆరోగ్య విద్య, వైద్య విద్య స్వస్థత చేకూర్చలేదు. ఆరోగ్యము, రక్షణ కావాలంటే జీవితాలను మార్చగలిగిన దేవుని శక్తిని పొందాలి” [97]

**చివరిగా ఒక ప్రశ్న :** మరి విశ్వాస స్వస్థతల సంగతేమిటి? పరిశుద్ధాత్మతో నింపబడకుండా ఏదైనా పొందగలమా?(మార్కు 16:17–18; యాకోబు 5:14–16).

## యేసు రెండవ రాకడకు సిద్ధపాటు

యేసయ్య రెండవ రాకడకు సిద్ధపడుట అనగా యేసుతో సన్నిహిత సంబంధం కలిగి యుండుట కంటె మరో మార్గం లేదు. క్రీస్తు పరిశుద్ధాత్మ ద్వారా నాలో వున్నప్పుడు, నేను కృపద్వారా సిద్ధంగా ఉన్నానని అర్ధం.

## క్రీస్తుతో వ్యక్తిగత సంబంధము

యేసు చెప్పెను: “అద్వితీయ సత్యదేవుడైన నిన్నును, నీవు పంపిన యేసు క్రీస్తును ఎరుగుటయే నిత్య జీవము” (యోహాను 17:3) “ఎరుగుట” అనే మాటకు ఎంతో లోతైన అర్ధం ఉన్నది. సంపూర్ణమైన, ప్రేమతో సహకారముగా ఉండుట అనే అర్ధాలున్నాయి. పరిశుద్ధాత్మ వున్న జీవితంలోనే ఈ లక్షణాలు ఉంటాయి. ఈ ఆలోచన క్రింది విధంగా వివరించవచ్చు.

95. ఎంగ్రియాబ్రీఫ్ ఎన్ఆర్5, సెగ్ ఉబెర్ టబుక్ అండ్ ఆల్కహాల్, డబ్ల్యుడబ్ల్యు డబ్ల్యు. మిషన్ బ్రీఫ్.డి–ఎంగ్రియాబ్రీఫ్.
96. డేవ్ ఫీడ్ల్నర్, డిసోజా (రిమ్నెంట్ ప్రచురణలు), ఫార్వర్డ్ 97. డేవ్ ఫీడ్ల్నర్, డిసోపా (రిమ్నెంట్ ప్రచురుణలు), ఫార్వర్ట్

“మనకు దేవునితో సజీవమైన సంబంధం ఉండాలి. పరిశుద్ధాత్మ వస్త్రములతో మనము కప్పబడి యుండి, యింకా భక్తిలో ఉన్నత స్థాయిలో ఎదిగినట్లయితే యిక మనకు వేరే సహాయము అవసరం ఉండదు.” [98] 10 మంది కన్యకల ఉపమానములో బుద్ధిలేని కన్యకలతో ప్రభువు “మీరెవరో నాకు తెలియదని” అన్నాడు. కారణమేంటి? నూనె లేకపోవడం, పరిశుద్ధాత్మ లేకపోవడానికి సాదృశ్యం. (మత్తయి 25:1–13). యేసును సిలువ వేసిన ప్రజలకు పాత నిబంధన జ్ఞానం విరివిగా ఉంది. కాని వారికున్న తప్పు అభిప్రాయములను బట్టి వారు యేసుతో వ్యక్తిగత సంబంధం పెట్టుకోలేదు.

అంత్యదినములలో ఉన్న క్రైస్తవులు, అంత్య సంభవములను గమనించుచున్న వారు దేవునితో సన్నిహిత సంబంధం కలిగి ఉండాల్సిన అవసరం లేదా?

## విశ్వాసం ద్వారా నీతి

మానవుల కివ్వబడిన త్రిదూత వర్తమానము ‘నిత్య సువార్తను ప్రకటించుచున్నది (ప్రకటన 14:6–7). ప్రపంచానికి ఈ వర్తమానము యొక్క తెలుసుకొనవలసిన సారాంశమేంటి? యేసుక్రీస్తులో మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు. (ఎఫెసి 2:8–9). ఆఖరి దినములలో ఎవరైతే ఈ వర్తమానమును ప్రకటిస్తారో వారు దేవుని శక్తిని అనుభవిస్తారు. విశ్వాసము ద్వారా నీతి వలన, పాపము నుండి విమోచించిన క్రీస్తు ద్వారా ఈ అనుభవము కలుగుచున్నదని గ్రహించాలి. పరిశుద్ధాత్మ నింపబడిన జీవితములలో యిటువంటి అనుభవములు కలిగి యేసుక్రీస్తు ద్వారా విధేయులుగా చేయబడుదురు. అన్ని ఆజ్ఞలను మనము పాటించుచున్న యెడల మనలో యేసు ఉన్నాడనే విషయాన్ని యితరులు గ్రహిస్తారు. ఈ వర్తమానము ద్వారా ప్రపంచం వెలిగించబడుతుంది. (ప్రకటన 18:1)

## సత్యము యెడల ప్రేమ

సత్యము యెడల ప్రేమ, దేవుని వాక్యమును పఠించి ఆ సత్యమును అనుసరిస్తూ, పరిశుద్ధాత్మను కలిగి యుండుట లేక లేకుండుట వలన ఏవిధమైన ప్రభావములు మన జీవితాలలో ఉంటాయి? 2 థెస్స 2:9లో “నశించుచున్నవారు తాము రక్షింపబడుటకై సత్య విషయమైన ప్రేమను అవలంభింపక పోయిరి.” మోసము చేయబడునటువంటి వారి హృదయములలో సత్యము వలన ప్రేమ ఉంటుంది. ఈ

98. ఇ.జి.వైట్, రివ్యూ అండ్ హెరాల్డ్, ఎప్రిల్ 5, 1892.

ప్రేమను పొందుట ఎలా? పరిశుద్ధాత్ముడైన యేసుక్రీస్తు మన హృదయములో ఉండుట వలన పొందగలము. రోమా 5:5 ప్రకారం మన హృదయములలో ఉన్న ప్రేమ పరిశుద్ధాత్మ వలన కలిగినది. ఎఫెసీ 3:7 ప్రకారం "పరిశుద్ధాత్మ ద్వారా మనము "ప్రేమయందు వేరుపారి స్థిరపడగలము". యోహాను 16:13 పరిశుద్ధాత్మను "సత్యాత్మ" అని పిలుచుచున్నది. ఆత్మీయ క్రైస్తవుడిగా ఉండాలంటే, సత్యము యెడల ప్రేమతో నింపబడి ఉండాలి. సత్యము పట్ల, దేవుని వాక్యము యెడల ఈరోజు యింకా మనకేమైనా సందేహాలు ఉన్నాయా? ముందు రాబోవుచున్న పరిణామాలను గమనిద్దాము : "ఎవరైతే లేఖనాలను శ్రద్ధగా పఠిస్తూ ఉంటారో, వారు సత్యమును గ్రహించి, శోధనలకు లొంగిపోకుండా ప్రపంచమును తలక్రిందులు చేయబోవుచున్న పరిణామాల నుండి రక్షించబడతారు".[99]

దేవుడు మనలను సత్యము నంతా కనుగొన్నామా లేదా అని అడుగడు గాని సత్యమును ప్రేమించామా లేదా అని అడుగుతాడు.

## ఆత్మఫలములు మరియు శరీర కార్యములు

"మన ఆత్మలో క్రీస్తు ప్రభావమును కలిగి ఉండుటయే పరిశుద్ధాత్మ. మనము క్రీస్తును చూడలేము మాట్లాడలేము కాని ఆయన పరిశుద్ధాత్మ అన్ని స్థలములలో అదేవిధంగా ఉంటుంది. క్రీస్తును అంగీకరించిన ప్రతి ఒక్కరిలో, ప్రతి ఒక్కరి ద్వారా ఆత్మ పనిచేస్తాడు".[100]

గలతీ 5:22 : "అయితే ఆత్మ ఫలమేమనగా ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచి తనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము" గలతీ 5:16-21. మనలో పాపము యొక్క శక్తిని పరిశుద్ధాత్ముడు త్రెంచివేయగలడు.

"నేను చెప్పునదేమనగా ఆత్మానుసారముగా నడుచుకొనుడి, అప్పుడు మీరు శరీరేచ్ఛను నెరవేర్చరు. శరీరము ఆత్మకును, ఆత్మ శరీరమునకును విరోధముగా ఆపేక్షించును. ఇవి యొక దాని కొకటి వ్యతిరేకముగా ఉన్నవి గనుక మీరేమి చేయ నిశ్చయింతురో వాటిని చేయకుందురు. మీరు ఆత్మచేత నడిపింపబడిన యెడల ధర్మశాస్త్రమునకు లోనైన వారుకారు". రోమా 7:23, 8:1 కూడా చదవండి.

99. ఇ.జి.వైట్ "మహాగొప్ప సంఘర్షణ" (1911) పుట 625.3
100. ఎడిటర్, ఫ్రాన్సిస్ డి.నికోల్, అడ్వెంటిస్ట్ బైబిల్ కామెంటరీ, వాల్యూం.6 (1980) పుట 1112.

"శరీర కార్యములు స్పష్టమైయున్నవి, అవేమనగా, జారత్వము, అపవిత్రత, కాముకత్వము, విగ్రహారాధన, వ్యభిచారము, ద్వేషములు, కలహము, మత్సరములు, క్రోధములు, కక్షలు, బేధములు, విమతములు, అసూయలు, మత్తతలు, అల్లరితో కూడిన ఆటపాటలు మొదలైనవి. వీటిని గూర్చి నేను మునుపు చెప్పిన ప్రకారము ఇట్టి వాటిని చేయువారు దేవుని రాజ్యమును స్వతంత్రించు కొనరని మీతో స్పష్టముగా చెప్పుచున్నాను. (గలతీ 5:19-21).

## ఆత్మీయ వరాలు

ఆత్మీయ వరములు అనగా 1కొరింధి 12:28, ఎఫెసీ 4:11లో చెప్పబడినట్లు పరిశుద్ధాత్మ ద్వారా యివ్వబడిన వరములు అనగా దేవుడు ప్రారంభములలో కొందరిని అపొస్తలలు గాను, కొందరిని ప్రవక్తలుగాను, బోధకులుగాను, అద్భుతములు చేయువారిగాను, స్వస్థపరచు కృపావరము గల వారిగాను, కొందరు ఉపకారములు చేయువారు, కొందరు ప్రభుత్వములు చేయువారు, మరికొందరు నానా భాషలు మాట్లాడు వారిగాను నియమించెను. వీరు సంఘమునకు నాయకత్వమును, సూచనలను అందించెదరు." కొన్ని యితర అవసరముల కొరకు పరిశుద్ధాత్ముడు మరికొన్ని వరములను అనుగ్రహిస్తాడు. "జ్ఞానములోను మరియు సమస్త పనుల నేర్పును ఇస్తాడు. (నిర్గమ 31:2-6) లేక నిర్మాణ పనుల కొరకు ఏర్పరుచుకుంటాడు. (1 దిన 28:12,19).[101]

మనము క్రీస్తుకు శిష్యులము కావలెననగా మనకున్న సమస్తముతో మనలను మనము సమర్పించుకోవాలి. తద్వారా మన తలాంతులు, మన శక్తి యుక్తులు, మన తెలివి తేటలు అన్ని కూడా ఆయన ముందు ఉంచబడతాయి. అప్పుడు ఆయన మనకున్న తలాంతులనైనా అధికం చేస్తాడు, లేక తలాంతులను శుద్ధీకరిస్తాడు.

పరిశుద్ధాత్మ లేకుండా ఆత్మీయ వరాలను కలిగి ఉండగలమా?

## దేవుని ఎంపికా? లేక మనుష్యుల ఎంపికలా?

మన సంఘములో ప్రపంచమంతా ఒకటే విధంగా అనుసరించే ప్రజాస్వామ్య పద్ధతి వుంది. కాని అది ఎక్కువ మంది అనుసరించే ప్రజాస్వామ్యముగా పిలువబడలేదు. దీని యొక్క ముఖ్య ఉద్దేశ్యమేమనగా వ్యక్తిగతముగా ప్రతి ఒక్కరు

101. గెర్హార్డ్ రెంపెల్, స్లూబర్గ్ ఎడ్వెంటిచ్చర్ గ్లొబెన్‌స్లెర్ (హ్యాంబర్గ్) పుట. 44

దేవుని స్వరమును విని వారి ఓటును వినియోగించుకోవాలనే ఉద్దేశ్యము. మన బోర్డు కార్యములన్నిటిని ప్రార్ధనా పూర్వకముగా ప్రారంభిస్తాము. మామూలుగా ఓటు వేయడానికి ముందు వ్యక్తిగతంగా ప్రార్ధన చేసుకొనుటకు అవకాశమిస్తారు. ఎందుకనగా దేవుడు ఎలాంటి వారికి ఓటు వేస్తే మంచిదో ఆ జ్ఞానమిస్తాడు గనుక నెహెమ్యా యిలా అన్నాడు. "నా దేవుడు నా హృదయములో తలంపు పుట్టింపగా"...(నెహెమ్యా 7:5) మరియు ఇ.జి.వైట్ నెహెమ్యా 1వ అధ్యాయం గురించి యిలా అన్నారు. "అతను ప్రార్ధించగా పరిశుద్ధమైన కార్యము అతని మనస్సులో మొదలైనది." [102]

శరీరానుసారుడైన క్రైస్తవుడు దేవుని స్వరమును వినగలడా? అతను మనస్సాక్షి పూర్వకంగా ప్రభువునకు సమర్పించుకొనని యెడల అతనికి జవాబు దొరకదు. (కీర్తన 66:18, కీర్త 25:12) ఒకవేళ శరీరానుసారుడైన క్రైస్తవుడు తనకు తెలిసినంత వరకు తన తెలివినుపయోగించి ఓటు వేస్తే పరవాలేదు కాని మానవ తెలివి తేటలతో ఒప్పందాలు చేసుకుంటే మాత్రం అది పాపము అవుతుంది.

దేవుని పనిమీద నాయకుల ప్రభావం ఎంతగానో ఉంటుంది. వారు సేవ చేయునపుడు దేవుని చిత్తానుసారముగా ఎన్నుకొనబడిన వారి మధ్య, మానవ తెలివితో ఎన్నుకొనబడిన వారి మధ్య ఎంతో వ్యత్యాసాలు కన్పిస్తుంది.

ప్రార్ధనను గురించిన ఒక పుస్తకము చదువుతుంటే, మనము ఏ మార్గములో వెళ్ళాలో ఆ మార్గము చూపించమని ప్రార్ధన చేయాలనే విషయము గ్రహించుకున్నాను (కీర్త 32:8). దేవుని మెల్లని స్వరము వినే అనుభవము నా జీవితమును పూర్తిగా మార్చివేసింది. ఈ అనుభవమును గురించి "వ్యాపారస్థుడి నుండి సంఘ కాపరి వరకు" అనే పుస్తకములో పంచుకున్నాను. (యిది కేవలం జర్మన్ భాషలోనే లభిస్తుంది.)[103] "నేను ఎలా సరియైన నిర్ణయాలు తీసుకోగలను? అనే మంచి ప్రసంగమును కర్ట్ హెసెల్ గారు చేయగా విన్నాను. (యిది కూడా జర్మన్ భాషలోనే ఉన్నది).[104] హెన్రీ డ్రమ్మండ్ అనువారు కూడా "నేనెలా దేవుని చిత్తమును కనుగొనగలను? అనే అంశము మీద అద్భుతమైన ప్రసంగమును చేసారు. (ఇది కూడా జర్మన్ భాషలోనే దొరుకుతుంది.)[105]

102. ఇ.జి.వైట్, 'సదరన్ వాచ్‌మన్' మార్చి 1, 1904. 103. www. గాటర్ ఫారెన్. info వోమ్ ప్రోకర్టిష్ఠ జుమ్
104. www. గాటర్ ఫారెన్–విజిజుమ్ జియెర్ 105. మిషన్ బ్రీఫ్. డి.–ప్రెడిక్టన్ లెసెన్–హెన్రీ డ్రమ్మండ్

అక్టోబర్ 23, 2014లో ఒక సంఘటన జరిగింది. ఆస్ట్రియా దేశములో ఉన్న "కంట్రీలైఫ్ ఇన్‌స్టిట్యూట్" అను సేవా కేంద్రములో ఒక నిర్ణయం తీసుకున్నారు. మనము మరియొక భవనం నిర్మించాలా? వద్దా? ఈ విషయం చాలామంది ఆహ్వానించారు. మరి కొందరు వ్యతిరేకించారు. యిప్పుడు అసలు ప్రశ్నేమిటంటే ఈ విషయంలో దేవుని చిత్తమేంటి? మేము మంచి చెడులు చర్చించడం మానివేసి పదిరోజులు ప్రార్ధించాము. దేవుడు అక్టోబరు 23వ తారీఖున జరగనైయున్న ప్రార్ధనా కార్యక్రమములో మాకు జవాబును యివ్వాలని.

ఈ ప్రార్ధనా కార్యక్రమములో 20 మంది పాల్గొన్నారు. మా సహవాస ప్రార్ధనానంతరము మరలా వ్యక్తిగత ప్రార్ధనలో ఆ భవనం కట్టాలా వద్దా అని ప్రార్ధించాము. మా వర్గములో ఉన్న వారందరు ఒక నిర్ణయానికి వచ్చాము: ఒక కాగితం తీసుకొని, భవనం కట్టాలి అని అంటే '+' అనే గుర్తు వ్రాద్దామని, వద్దు అంటే "–" అని, జవాబు లేదు అంటే 'o' అని, వారి యొద్ద ఉన్న సమాధానం ఖచ్చితంగా లేదు అని అనుకుంటే '?' గుర్తు వేయమని నిర్ణయించాము. దీని ఫలితం దేవుని నడిపింపు వలన అద్భుతంగా వచ్చింది. 14 మంది '+' అనే గుర్తునుపయోగించారు. 6గురు 'o' అని , 4 ఖాళీ కాగితాలు వచ్చాయి. రెండు పనికి రాకుండా పోయాయి. ఈ విధంగా మేము భవనం కట్టాలి అని ఖచ్చితమైన జవాబులను దేవుడు మాకు దయచేసాడు. ఆఖరి దినములలో మనము మరి ఎక్కువగా దేవుని సలహాలను పొందాలి అనే విషయము గ్రహించాను.

యోవేలు 2:28,29 గురించి ఇ.జి.వైట్ యిలా వ్రాసారు: "మనం వ్యక్తిగతంగా దేవుడు మన హృదయాలతో మాట్లాడే మాటలు వినాలి. మిగతా శబ్ధములన్నిటిని వదిలించుకొని నిశ్శబ్ధములో దేవుని సన్నిధిలో ఉంటే, మన ఆత్మ దేవుని స్వరమును గ్రహించుకొనగలదు. దేవుడు మనకు "ఊరకుండుడి, నేనే దేవుడనని తెలిసికొనుడి" కీర్తన 46:10. [106]

## ధనము

ధనముతో వ్యవహరించునపుడు శరీరానుసారులైన క్రైస్తవులకును, ఆత్మానుసారులైన క్రైస్తవులు వ్యవహరించే తీరుకు బేధాలు ఏముంటాయి? మన స్వాస్థ్యమునకు యజమానులమా లేక దేవుని గృహ నిర్వాహకులుగా

106. ఇ.జి.వైట్, "యుగముల ఆకాంక్ష" (1898)

ఉంటున్నామా? "డబ్బు యెడలప్రేమ, ఇతరులకు చూపించుకునే విధంగా ఉండుట అనేది ఈ ప్రపంచాన్ని దొంగల గుహగా, దొంగలుగా చేసింది. క్రీస్తు రెండవ రాకడ ముందు దురాశ, అణచివేత ప్రబలిపోతుందని లేఖనములలో వ్రాయబడింది." [107]

## దేవునికి భయపడువారిని దేవదూతలు కాపాడుదురు.

దేవునికి భయపడు వారిని దేవుని దూతలు సంరక్షిస్తారు. "యెహోవా యందు భయభక్తులు గలవారి చుట్టు ఆయన దూత కావలియుండి వారిని రక్షించును." (కీర్తన 34:7) ప్రతి క్రీస్తు అనుచరునకు ఒక సంరక్షణ దూత ఇవ్వబడతాడు. దుష్ట శక్తుల నుండి నీతిమంతులను వీరు రక్షిస్తుంటారు". [108] దేవుని యెడల భయభక్తులు గలవారికి, నీతిమంతులకు దేవుని కాపుదల ఎల్లప్పుడు ఉంటుంది. తమనుతాము క్రైస్తవులుగా పిలుచుకునే వారికి కూడా ఈ కాపుదల ఉంటుందా? యింకా సంపూర్తిగా తమ జీతాలను ప్రభువుకు సమర్పించుకొనని వారికి కూడా కాపుదల ఉంటుందా? ఇది పిల్లల విషయంలో కూడా జరుగుతుందా? మత్తయి 18:10 ప్రకారం "ఈ చిన్న వారిలో ఒకనినైనను తృణీకరింపకుండ చూచుకొనుడి. వీరి దూతలు, పరలోకమందున్న నా తండ్రి ముఖమును ఎల్లప్పుడు పరలోకమందు చూచుచుందురని మీతో చెప్పుచున్నాను". దావీదు మహరాజు తన సంపూర్ణమైన విశ్వాసం దేవుని మీద నిలిపాడు. కీర్తన 27:1. "యెహోవా నాకు వెలుగును రక్షణయునై యున్నాడు నేను ఎవరికి భయపడుదును? యెహోవా నా ప్రాణ దుర్గము ఎవరికి వెరతును?"

దూతల పరిచర్య గురించి "మహా గొప్ప సంఘర్షణ" పుస్తకము 31వ అధ్యాయములో ఉంటుంది. బిడ్డకు యిది గొప్ప సంతోషమును కలుగచేయు విషయము.

## ముగింపు పలుకులు

మనము కొన్ని విషయములను మాత్రమే పరిశీలించాము. మన జీవితంలో యింకా అనేక విశ్వాస విషయములలో ఎదగాలి. మనలోని వ్యత్యాసాలను పరిశీలించుచుంటే, పరిశుద్ధాత్మను పొందుట వలన కలుగు ప్రయోజనములను మనము పొందలేదు. పరిశుద్ధాత్మ లేకుండా మనమెక్కడ నిష్ప్రయోజకులముగా

107. ఇ.జి.వైట్, రాజులు ప్రవక్తలు (1917) పుట 651.1 108. ఇ.జి.వైట్, "మహాగొప్ప సంఘర్షణ' (1911) పుట 512.2

అగుచున్నాము? పరిశుద్ధాత్మ లేమిని గుర్తెరిగి ప్రతి దినము ఆత్మతో నింపబడులాగున ప్రభువుకు మనలను సమర్పించుకుందాము.

కొన్ని సంవత్సరముల క్రిందట బోయింగ్ 707 విమానం టోక్యో నుండి లండన్‌కు బయలుదేరింది. చాలా విజయవంతంగా పై కెగసింది. ఆకాశం చాలా నిర్మలంగా ఉంది. ప్రయాణికులు జపాన్‌లోని అందమైన ఫ్యూజి పర్వతాన్ని తిలకిస్తున్నారు. ఇంతలో పైలట్ గారికి ఒక ఆలోచన వచ్చింది. ఈ పర్వతము చుట్టూ ఒకసారి తిరిగి వస్తే, ప్రయాణికులు విమానంలో నుండి సుందర దృశ్యాన్ని ఆనందిస్తారని అనుకున్నాడు. ఆయన వెళ్ళవలసిన మార్గములో నుండి ప్రక్కకు వచ్చి, తనకు కన్పించుచున్న మార్గంలోకి వెళ్ళాడు. తనకు కన్పించుచున్న మార్గంలోనికి వెళ్ళి క్షేమకరమైన మార్గములో నుండి ప్రక్కకు వెళ్ళాడు. ఆయన దగ్గర ఉన్న కొలమానం 4000 మీటర్లుగా చూపించుచున్నది. ఆయన ఫ్యూజి కొండమీద వీచుచున్న బలమైన గాలులను గమనించలేదు. ఆ గాలులను తట్టుకునే సామర్థ్యం బోయింగ్ 707కు లేదు. విమానం గాలిలోనే ముక్కలై పోయింది. ప్రయాణికులందరు మరణించారు”[109].

శరీరానుసారుడైన క్రైస్తవుడు తనకు కంటికి యింపుగా ఉన్న విధముగా జీవిస్తాడు. తన నిర్ణయాలు తనే తీసుకుంటాడు. మంచి విషయములలో తప్పిపోతుంటాడు. ఆత్మానుసారుడైన క్రైస్తవుడు పరిశుద్ధాత్మతో ప్రేమ గలిగిన సంబంధముతో సురక్షితమైన గమ్యం వైపుకు నడిపించబడుతుంటాడు.

**ప్రార్థన: పరలోకమందున్న మా తండ్రీ, యేసు పరిశుద్ధాత్మ ద్వారా మాలో వుంటూ మాకు మంచి చేయుచున్నందుకై నీకు వందనములు. పరిశుద్ధాత్మ కార్యములను యింకా పొందులాగున నా కన్నులను తెరువుము. ఆయన ద్వారా నాకు పరిపూర్ణమైన జీవితమును దయచేయుము. దేవా యింకా నాకు అవసరమైన విషయములను తరువాత అధ్యాయముద్వారా నాతో మట్లాడి నేను ఆచరణాత్మకంగా గైకొనులాగున సహాయం చేయండి. వందనములు ప్రభువా. ఆమేన్.**

109. కలండర్ జెట్టెల్, ఫిబ్రవరి 17, 1979, రెయిన్‌హార్డ్ ప్యాట్రిక్

# అధ్యాయము-5

## ఆచరణాత్మకమైన అనుభవమునకు తాళపు చెవులు
## దేవుడు చూపించు పరిష్కారాలను నేనెలా అనుసరించగలను?
## పరిశుద్ధాత్మతో నేను నింపుబడునట్లుగా ఎలా ప్రార్థించవలెను?

## ప్రార్థన మరియు పరిశుద్ధాత్మతో నింపబడుట

ఈ జీవిత ప్రయాణంలో విశ్వాసంతో ముందుకు కొనసాగుతూ పరిశుద్ధాత్మ కొరకు వేడుకొనవలెను. ప్రార్థించిన తరువాత విశ్వాసముతో నేను పరిశుద్ధాత్మను పొందాను అని నమ్మాలి, ప్రార్థించుచుండగానే జవాబు పొందాననే విశ్వాసం మనకు కలగాలి. గలతీ 3:14 ప్రకారం "విశ్వాసము ద్వారా ఆత్మను మనము పొందియున్నాము" అని చూస్తాము. యింకొక తర్జుమాలో "క్రీస్తు యందలి విశ్వాసము ద్వారా మనము పరిశుద్ధాత్మను పొందియున్నాము" అని చదువుతాము.

మన పరలోకపు తండ్రిని మనము విశ్వసించు విధముగా దేవుడు మనకు "వాగ్ధానములతో ప్రార్థించుటను" నేర్పించాడు.

## వాగ్ధానములతో ప్రార్థించుట

మనకు సహాయపడు ఒక ఉదాహరణ: మా బాబుకు పాఠశాలలో ఫ్రెంచ్ సరిగా రావడం లేదని అనుకుందాము. అటువంటప్పుడు ఫ్రెంచ్‌ను కష్టపడి చదవమని నా బిడ్డను ప్రోత్సహిస్తాను. అంతేగాక రానున్న పరీక్షలలో మంచి మార్కులు వస్తే 20 డాలర్ల బహుమానం ఇస్తానని వాగ్ధానం చేస్తాను. నా బిడ్డ కష్టపడి చదవడం ప్రారంభిస్తాడు. నేను కూడా నా బిడ్డ ఫ్రెంచ్ నేర్చుకొనుటలో సహాయపడతాను. అప్పుడేం జరుగుతుంది? నా బిడ్డ పాఠశాల నుండి యింటికి తిరిగి వస్తూనే "నాన్న నా 20 డాలర్లేవి?" అనుకుంటూ వస్తాడు. అతనికి 20 డాలర్లు యిస్తాననే నమ్మకం ఎక్కడిది? బాబుకు వాగ్ధానం యివ్వబడింది, దాని సాధించడం కొరకు కష్టపడి చదివి విజయం సాధించాడు. ఈ విషయం చాలామందికి సాధారణంగా జరిగే అనుభవమే.

ఆ సమయంలో ఒకవేళ నా దగ్గర 20 డాలర్లు ఉండకపోవచ్చు. దేవుడే కనుక వాగ్ధానం చేస్తే, వాగ్ధానం నెరవేర్చకుండా ఉంటాడా? అసాధ్యం!

ఒకవేళ అదే నేనైతే "బాబూ! డబ్బు ఆశచూపించి పిల్లలను చదువు విషయంలో ప్రోత్సహించకూడదని ఒక పుస్తకంలో చదివాను. నీకు నేను 20 డాలర్లు యివ్వలేనని" నా వాగ్ధానం వెనుకకు తీసుకోవచ్చు. కాని దేవుడు తన మనస్సును మార్చుకుంటాడా? అసంభవం.

దేవుని యొద్ద నుండి మనకొక వాగ్ధానం ఉంటే, దానికి అవసరమైనవి మనము చేసి చూపించిన యెడల మనము ఆ వాగ్ధాన ఫలమును పొందుతాము.

ఆయన వాగ్ధానముల ద్వారా మనమొక ఖచ్చితమైన మార్గములో నడవాలని ప్రోత్సహించుచున్నాడు, ఉదాహరణకు పరిశుద్ధాత్మను పొందుట వలన మనము దేవుని శక్తిని పొందుతాము. విశ్వాసానికి నమ్మకమనేది హృదయం వంటిది.

ముఖ్యమైన కొన్ని లేఖన భాగములను వాగ్ధానములను ఉటంకించి ప్రార్ధన చేయుట కొరకు గాను ధ్యానిద్ధాము. 1 యోహాను 5:14-15 "మనమేమి అడిగినను ఆయన మన మనవి ఆలకించునని మన మెరిగిన యెడల మన మాయనను వేడుకొనినవి మనకు కలిగినవని యెరుగుదము."

ఆయన చిత్తానుసారమైన విషయములన్నిటికి జవాబు అనుగ్రహిస్తానని ఆయన వాగ్ధానం చేసాడు. ఆయన చిత్తమును దేవుని వాగ్ధానములలో, ఆజ్ఞలలో వ్యక్తీకరించాడు. ప్రార్ధనలో మనము ఆ వాగ్ధానములమీద ఆధారపడవచ్చు. మరో తర్జుమాలో 15వ వచనములో యిట్లు చెప్పబడింది. "ఆయన నామములో మనమేమి అడిగినను, అది మనకు అందినట్లే" దీని అర్ధమేమి? దేవుని చిత్తములో మన మనవులను తీసుకెళ్ళిన వెంటనే వాటికి జవాబు అనుగ్రహిస్తాడు. కాని మన భావోద్వేగాలతో దేవుని కార్యాలు గ్రహించము. విశ్వాసము వలన మన ప్రార్ధనలు ఆలకించబడతాయి కాని మన ఆలోచనల ద్వారా కాదు.

నికోటిన్, మత్తు పదార్ధములకు అలవాటు పడిన వారితో కలిసి ప్రార్ధించుచున్నపుడు నేనొక విషయం తెలుసుకున్నాను: విడుదల కొరకు ప్రార్ధించుచున్నపుడు, వారేమి గమనించుకోరు. విశ్వాసం ద్వారా వారు జవాబు పొందుతారు. కొన్ని గంటలు తర్వాత వారికి పొగాకు పట్ల కాని, త్రాగుడు పట్ల కాని కోరిక ఉండదు. ఈ సమయంలో వారికి ఆశించిన జవాబు దొరికింది.

మార్కు 11:24లో యేసు చెప్పాడు: "అందుచేత ప్రార్ధన చేయునప్పుడు మీరు అడుగుచున్న వాటినెల్లను పొందియున్నామని నమ్ముడి" అప్పుడు అవి మీకు

కలుగును". "ఆశీర్వాదపు బాహ్యస్వరూపమును మనం చూడాలనుకుంటాము. కాని బహుమానం వాగ్ధానంలోనే ఉంది. కనుక విశ్వాసంతో దేవుడు కార్యములు జరిగిస్తాడని మన పనులకు వెళ్ళవచ్చు. బహుమానం మనకు ఎప్పుడు అవసరమో ఆ సమయంలో ఆ బహుమానపు కార్యము మనలో జరుగుతుంది." [110]

కనుక బాహ్య నిర్ధారణలు మనకేమి అవసరం లేదు. రోజర్ జె.మోర్నె యిలా అన్నారు : ఆత్మలు (దురాత్మలు) మన ఆలోచనలనే మనం వినేలా చేస్తాయి. అవి మనం దేవుని వాక్యాన్ని, ప్రవక్తల మాటలను వినకుండా చేస్తాయి. వ్యక్తులు ఏమి జరుగుతుందో గ్రహింపు లేకుండా ఉంటే, దురాత్మలు వ్యక్తులు యొక్క జీవితాల మీద అధికారం సాధించడానికి ప్రయత్నిస్తుంటాయి." [111]

మనము వాగ్ధానములతో ప్రార్ధిస్తుంటే దేవుని ఆశీర్వాదాల ధనాగారం తెరువబడుతుంది. మన ప్రియ పరలోకపు తండ్రి తరిగిపోని బ్యాంక్ ఖాతాను తెరిచాడు. "శిష్యులు దేవుని వాగ్ధానముల యెడల విశ్వాసముంచినట్లయితే పెద్ద బహుమానములను పొందియుండేవారు." [112]

## రెండు రకముల వాగ్ధానములు

బైబిల్ వాగ్ధానములను జాగ్రత్తగా పరిశీలించుకొనుట ముఖ్యము.

"ఆత్మీయ వాగ్ధానములు–పాపక్షమాపణ, పరిశుద్ధాత్మ, సేవచేయు శక్తి కొరకు సంబంధించిన వాగ్ధానములు మనకెల్ల వేళల అందుబాటులో ఉంటాయి. (అపొ. 2:38–39). ఇహలోక సంబంధమైన ఆశీర్వాదములు ఆయా సందర్భాలను బట్టి, దేవుని దయను బట్టి మనకు లభిస్తూ వుంటాయి." [113]ఉదా: యెషయా 43:2 "నీవు అగ్ని మధ్యను నడుచునపుడు జ్వాలలు నిన్ను కాల్చవు" అనే వాగ్ధానం అగ్నిగుండములో వేయబడిన ఆ ముగ్గురు స్నేహితుల కొరకే వ్రాయబడిందా అని అన్పిస్తుంది. (దాని. 3)

కాన్‌స్టెన్స్ పట్టణంలో సంఘ సంస్కర్తలైన జాన్‌హస్ గారు, జెరోమ్ గారు సజీవ దహనం చేయబడ్డారు. వారి ప్రార్ధనలకు జవాబులు రాలేదని అర్ధము. ఒక రోమన్ క్యాథలిక్ చర్చి అధికారి ఆ భక్తుల మరణం గురించి యిలా వ్రాసారు: "మరణించేటప్పుడు వారిద్దరు ఒకే మనస్సుతో ఉన్నారు. పెండ్లి విందుకు సిద్ధపడినట్లుగా

110. ఇ.జి.వైట్ రివ్యూఎండ్ హెరాల్డ్ 111. రోజర్. జె.మోర్న్, "అద్భుత ప్రయాణము" రివ్యూ ఎండ్‌హెరాల్డ్ 1982, పుట 43
112. ఇ.జి.వైట్, "యుగముల ఆకాంక్ష" (1898) పుట 668.1 113. మోరిస్ ఎల్. వెండెన్, 95 "విశ్వాసము ద్వారా నీతి, (ఫసిఫిక్ ప్రెస్ 1987) పుట 60.

నొప్పితో కూడిన ఒక్క కేకను కూడా వారు వేయలేదు. మంటలు ఎగసిపడుతుంటే వారు స్తుతి కీర్తనలు పాడారు. వారి పాటలు మంటల తీవ్రతను ఆపలేదు." [114]ఎవరైనా కాలిపోయే, వారు గట్టిగా కేకలు పెడతారు. దేవుడు వెంటనే మంటలను ఆర్పుతాడా లేదా అని కంటికి కనిపించే కార్యమునకై చూస్తుంటాము. మనకు ఇహలోక సంబంధమైన వాగ్ధానములు ముఖ్యముగా అన్పిస్తాయి.

## జవాబు నిమిత్తము కృతజ్ఞతలు చెల్లించుట

మన మనవులకు జవాబు దొరికినపుడు వెంటనే మనము ప్రభువునకు కృతజ్ఞతలు చెల్లించాలి. మన కృతజ్ఞతలు మన దేవుని యందు మనకున్న విశ్వాసానికి గుర్తుగా ఉంటుంది. కొంతమంది విశ్వాసులు ప్రార్ధించిన వెంటనే కార్యములు జరగడం గ్రహిస్తారు. మరికొందరికి ఏలీయా వంటి అనుభవము ఉంటుంది. "యెహోవా ఆ గాలి దెబ్బయందు ప్రత్యక్షము కాలేదు. గాలిపోయిన తరువాత భూకంపము కలిగెను గాని ఆ భూకంపము నందు యెహోవా ప్రత్యక్షము కాలేదు." నాకు కూడా ఇలాంటి అనుభవము ఉంది. చాలా కాలము తర్వాత కూడా నాకు ఈ కార్యము జరగనట్లే అనిపించింది. నా ప్రసక్తి లేకుండానే అనేక విషయములు నా జీవితాన్ని ఆక్రమించాయనే విషయాన్ని నేను గుర్తించాను.

## నా ఆలోచన సరళిలో మార్పు

నేనిక నా ఆలోచనా విధానాన్ని మార్చుకోవడం అత్యవసరమని గ్రహించాను. "మీ మనస్సు మారి నూతనమగుట వలన రూపాంతరము పొందుడి" (రోమా 12:2). దేవా నా ప్రార్ధనకు జవాబు అనుగ్రహించినందుకు వందనములు. నా మనవులకు జవాబులను అవసరమైన సమయములో అనుగ్రహించుచున్నందుకు వందనములు.

యిది నా నైపుణ్యం కాదు: స్వలాభాపేక్షతో నా పనులు నేనే చేసుకుంటూ ఉండేవాడిని. కాని ఒక వాగ్ధానముతో కూడిన ప్రార్ధనను చేసుకున్నపుడు నా ఆలోచనలలో కూడా దైవిక మార్పు కన్పించేది. ఎందుకనగా విశ్వాసముతో ప్రార్ధించి జవాబు పొందాను కాబట్టి. ఒకవేళ నా ఆలోచనా విధానాన్ని మార్చుకొనక పోతే, నేను దేవుని యందు విశ్వాసముంచుట లేదని అర్ధం మరియు నేను స్వలాభాపేక్షతో నిండియుందును. నాలో యిలాంటి ప్రవర్తన ఉంటే నేను దేవునిని అబద్ధికునిగా

114. ఇ.జి.వైట్, "మహాగొప్ప సంఘర్షణ" 1911, పుట 109.3

చేయుదును మరియు నేనేమి మేలు పొందలేను.

దేవుడు మనం విశ్వసించులాగున అవసరతను కల్పిస్తాడు. మనము ఆయనయందు విశ్వసించవలెనని ఆయన కోరిక. యోర్దాను నదిని దాటుట గురించి ఆలోచించండి. యాజకులు మొదటిగా నీటిలో దిగాలి. అప్పుడు నీరు పాయలౌతుంది. నయమాను స్వస్థత నొందుటకు ముందు ఏడుసార్లు మునగవలసి వచ్చినది.

**మీరనవచ్చు:** "నేను దానిని చేయలేదు. కనీసం దానిని ఊహించలేను" అని అనుకోవచ్చు.దయచేసి జ్ఞాపకముంచుకొనండి మనం వివరించలేని అనేక విషయాలున్నాయి. విద్యుత్‌ను మనం ఉపయోగించుకుంటాము కాని దానిని ఎలా తయారు చేయాలో మనకు తెలియదు. ఈరోజుకు మన పిల్లలు ఎలా మాట్లాడగలుగుచున్నారో మనకు తెలియదు. కాని వారే నేర్చుకున్నారు. ప్రపంచంలో మన చుట్టూ మనకు అర్ధంకాని ఎన్నో విషయాలు ఉన్నాయి. అలానే ఆత్మీయ ప్రపంచంలో కూడా మనకు అర్ధము కానటువంటి అనేక మర్మములు ఉన్నాయి".[115]

సామెతలు 3:5-6 : "నీ స్వబుద్ధిని ఆధారం చేసికొనక, నీ పూర్ణ హృదయముతో యెహోవా యందు నమ్మకముంచుము. నీ ప్రవర్తన అంతటియందు ఆయన అధికారమునకు ఒప్పుకొనుము. అప్పుడు ఆయన నీత్రోవలను సరాళము చేయును" మన త్రోవలు సరాళముగా ఉండుటకు మనము చేయవలసిన పనులు కొన్ని ఉన్నాయి. ఈ ప్రతి పనికూడా ఒక ఆజ్ఞయే. ఈ పనులు మనము మనస్ఫూర్తిగా నిర్వహించినచో దేవుడు మనకు జవాబు దయచేస్తాడు. "నేను దేవుని కొరకు ఈ పని చేసి తీరుతాను అని నీవు సంకల్పించుకుంటే, దేవుడు నీ కొరకు పనులు చేసి పెడతాడు" [116]

చిన్న విషయమే కావొచ్చు కాని పెద్ద ఉపయోగం: దేవుని వాగ్ధానములతో ప్రార్ధించినపుడు జవాబు వస్తుందో లేదో అను అనుమానముతో ప్రార్ధించినచో దేవునిని మనము అబద్ధికునిగా చేయుచున్నాము. ఎలాంటి పరిస్థితులలోను మనము ఆవిధముగా చేయకూడదు. ఒకవేళ అనుమానము వస్తే 'దేవా నా అవిశ్వాసమును బాగుచేసి, నాకు విశ్వాసము దయచేయుము అని ప్రార్ధించు.

ఇ.జి.వైట్ 'విద్య' అను పుస్తకములో "విశ్వాసము మరియు ప్రార్ధన" అను అంశం మీద విలువైన సలహాలు యివ్వబడ్డాయి.

115. ఇ.జి.వైట్, విద్య (1903) పుట 170.1    116. ఇ.జి.వైట్, "దీవెనల శిఖరము" 1896, పుట 142.1

# పరిశుద్ధాత్మ కొరకు ప్రార్థన

పరిశుద్ధాత్మ కొరకు ప్రార్థన చేసుకొనుటకు మనకు మంచి అర్హతలు ఉన్నాయి. కాని మనము దేవునిని మన చిత్తము జరిగించమని అడుగకూడదనే విషయమును మరచిపోకూడదు. ఆయన వాగ్ధానములను, విశ్వాస్యతను మనము నమ్మాలి.

# పరిశుద్ధాత్మ పొందుటకు వాగ్ధానము

పరిశుద్ధాత్మను అనుగ్రహించుటకు దేవుడు మనకు అద్భుతమైన వాగ్ధానములను చేసియున్నాడు. లూకా 11:13 "పరలోకమందున మీ తండ్రి తనను అడుగు వారికి పరిశుద్ధాత్మను ఎంతో నిశ్చయముగా అనుగ్రహించుననెను".

పరలోకపు తండ్రి ఎంతో ప్రేమ గలిగిన పిలుపును యిచ్చుచున్నాడు. ఈ అద్భుత వాక్యపు నెరవేర్పుకు 'అడుగుడి' అని యేసు చెప్పాడు. అడుగుడి అనగా ఒకసారి మాత్రమే అని కాదు గాని విడువకుండా, ఎల్లప్పుడు అని అర్థం. అపొస్త 5:32 "మేమును, దేవుడు తనకు విధేయులైన వారికి అనుగ్రహించిన పరిశుద్ధాత్మయు, ఈ సంగతులకు సాక్షులమై యున్నామని చెప్పిరి".

ఇక్కడ అవసరత ఏమనగా: విధేయత! ఒక వాక్యము చదివి సరిపెట్టుకోకూడదు, ఆ వాగ్ధానము ఏ సందర్భములో యివ్వబడిందో తెలుసుకోవాలి. మనకు నచ్చిన విషయాలలోనే విధేయత చూపించుటకాదు. ఉదయముననే లోబడే హృదయం కొరకు ప్రార్థించాలి. దేవుని చిత్తానుసారంగా ఆయన నీకు సహాయం చేస్తాడు మరియు నెరవేరుస్తాడు. దీనికి ముందస్తుగా మనము చేయాల్సిన పని యోహాను 7:37 "ఎవడైనను దప్పిగొనిన యెడల నా యొద్దకు వచ్చి దప్పిక తీర్చుకొనవలెను".

అనగా మనము పరిశుద్ధాత్మ కొరకు దప్పి కలిగి ఉండాలి. ఆ కోరిక నీలో లేని యెడల ఆత్మీయ దాహము కలిగి యుండుట కొరకు ప్రార్థించు. దేవుని చిత్తానుసారమైన మనవియైన యెడల వెంటనే దేవుడు జవాబు అనుగ్రహిస్తాడు. అద్భుతకరుడైన దేవునికి మనము మొరపెట్టిన యెడల మనలో కోరికను, నెరవేర్పును అనుగ్రహిస్తాడు. దేవునితో దగ్గర సంబంధం కలిగి జీవించాలి అనే కోరికతో ప్రార్థించాలి. దేవుని హృదయపూర్వకంగా ప్రేమించాలని, సేవించాలని, రెండవ రాకడ కొరకు, దేవుని వాక్యం ధ్యానించుట కొరకు నేర్చుకొనుట కొరకు, నశించుచున్న ఆత్మలను రక్షించుట కొరకును మనము ప్రార్థించాలి.

యోహాను 7:38-39 : "నా యందు విశ్వాసముంచువాడెవడో లేఖనము చెప్పినట్లు వాని కడుపులో నుండి జీవజల నదులు పారునని బిగ్గరగా చెప్పెను. తనయందు విశ్వాసముంచు వారు పొందుబోవు ఆత్మను గూర్చి ఆయన ఈమాట చెప్పెను".

యిక్కడ నియమము: విశ్వాసం! యేసుక్రీస్తు నందు విశ్వసముంచితే పరిశుద్ధాత్మను పొందుతాము. వాగ్ధానములతో ప్రార్థిస్తే, నమ్మట మనకు తేలిక అవుతుంది.

గలతీ 5:16: "నేను చెప్పునదేమనగా ఆత్మానుసారముగా నడుచుకొనుడి. అప్పుడు మీరు శరీరేచ్ఛను నెరవేర్చరు." ఈ వాగ్ధానము ఆజ్ఞవలె యివ్వబడినది. దేవుని ఆత్మతో మనము నింపబడితే యిక శరీరేచ్ఛలకు దాసులము కాము. పరిశుద్ధాత్మ పాపపు సంకెళ్ళను త్రెంచి వేస్తుంది. (రోమా 8:16, 17) పరిశుద్ధాత్మ కార్యము ద్వారా మన శరీర క్రియలు చనిపోతాయి (రోమా 8:13). పౌలు గురించి ఆలోచిస్తే, నేను దిన దినము మరణిస్తున్నానని చెప్పాడు. శరీర క్రియలను ద్వేషించాలి (గలతీ 5:18-21), ఆత్మ ఫలములను ఫలియించాలి (గలతీ 5:22).

పాపము నన్నేమి చేయలేదు అది ఎక్కడో వుంది అని అనుకోకూడదు. దుమ్ము కణాలు రాకుండా గది అంతా మూసి వుంచితే ఎక్కువ ఒత్తిడి కలుగుతుంది. అనగా తలుపు తెరచినపుడు లోపల ఉన్న గాలి అంత బయటకు వెళ్ళిపోతుంది. యిక దుమ్మురాదు. అదేవిధంగా పరిశుద్ధాత్మ నీలో ఉన్నప్పుడు "నీవు శరీరేచ్ఛలను నెరవేర్చలేవు. (ఈ అంశం మీద యింకా సమాచారం కావాలంటే ఈ అధ్యాయం చివరలో యివ్వబడింది.)

ఎఫెసి 3:16-17,19: "మీరు అంతరంగ పురుషునియందు శక్తి కలిగి ఆయన ఆత్మ వలన బలపరచబడునట్లుగాను, క్రీస్తు మీ హృదయములలో విశ్వాసముద్వారా నివసించునట్లుగాను, తన మహిమైశ్వర్యము చొప్పున మీకు దయచేయవలెననియు, మీరు దేవుని సంపూర్ణతయందు పూర్ణులగునట్లుగా, ప్రేమయందు వేరుపారి స్థిరపడి, సమస్త పరిశుద్ధులతో కూడా దాని వెడల్పు పొడుగు లోతు ఎత్తు ఎంతో గ్రహించుకొనుటకును, జ్ఞానమునకు మించిన క్రీస్తు ప్రేమను తెలిసికొనుటకును తగిన శక్తి గలవారు కావలెననియు ప్రార్థించుచున్నాను."

ఏ శక్తిని కూడా మనం ఎక్కువ కాలం కలిగి ఉండమేమో అన్పిస్తుంది. సృష్టిలో ఇదంతా సాధారణమే. శీతాకాలంలో చెట్లన్ని ఆకులు రాలిపోయి, వసంతకాలంలో పచ్చగా ఉంటాయి. ఈ సృష్టిలో తిరిగి నూతన చైతన్యం పొందుటకు శక్తి ఉన్నది.

కాని వాటిని చూడలేము. వినలేము. కాని ఫలితాలను చూడగలము. దేవుడు నాకిచ్చిన సమృద్ధియైన శక్తి గురించి దేవుని స్తుతిస్తాను.

మరొక ఉదాహరణ : "మనకు మన దేహంలో విద్యుత్ ఉంటుందనే విషయం తెలియదు. కాని విద్యుత్ ఉంది. ఎఫెసి 5:18 : "అయితే ఆత్మపూర్ణులైయుండుడి" లేక "మీరు ఎల్లప్పుడు ఆత్మ ద్వారా తిరిగి నింపబడుతూ ఉండండి".[117]

అపో 1:8 : "అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తి నొందెదరు". భూదిగంతముల వరకును నాకు సాక్షులైయుందురు".

శక్తి వారి మీదకు వచ్చునంత కాలము వారు ఎదురుచూచారు. వారు పనిలేకుండ లేరు కాని దినదినము వారు కలుసుకొనుచున్న వ్యక్తులను క్రీస్తు యొద్దకు నడిపించుటకు శక్తి మంతులుగా ఉండుటకుగాను శ్రద్ధతో ప్రార్ధించుచు వచ్చారు. "వారికున్న వ్యత్యాసాలన్నిటిని ప్రక్కనపెట్టి, శక్తిని పొందాలనే కోరికతో నింపబడియున్నారు." మనము కూడా ఈ వాగ్ధానము కొరకు ప్రార్ధించాలి.

## మీరు ఆశించిన ఫలితం రావడం లేదా?

ఒక యౌవనస్థుడు సలహా కొరకు ఎదురుచూస్తూ ఉన్నాడు. ఎందుకంటే అతనికి పరిశుద్ధాత్మను పొందాలన్న ఆశ ఉన్నది. అతను నిజంగా పోరాటం చేస్తూ వచ్చాడు. పాస్టర్ గారు అడిగారు: "నీ స్వయం చిత్తమంతటిని దేవునికి సమర్పించావా? అని. అంతా సమర్పించానని అనుకోనడం లేదు అని అన్నాడు. అప్పుడు పాస్టర్ గారు ఏమన్నారంటే, "పరిశుద్ధాత్మ కావాలని నీవు ప్రార్ధించినంత మాత్రాన నీకేం ప్రయోజనం కలుగదు" అని జవాబిచ్చి "ఈ క్షణమందే నీవు సంపూర్తిగా దేవునికి ఎందుకు సమర్పించుకోకూడదు" అని అడిగారు. యిప్పుడు ఆ పని చేయలేనని అన్నాడు. "అయితే దేవునినే ఆ పని నీ కొరకు చేయమంటావా?" అన్న ప్రశ్నకు "అవును" అని సమాధానమిచ్చాడు. మరి ఆకార్యము చేయమని దేవునిని అడుగు అన్నారు. అతను యిలా ప్రార్ధించాడు. " ఓ దేవా, నా స్వయం చిత్తం నుండి నన్ను ఖాళీ చేయి. నీ చిత్తమునకు నన్ను నేను సంపూర్తిగా సమర్పించుకొనుటకు సహాయం చేయుము. నా చిత్తమును తీసివేయుము. యేసునామమున అడుగుచున్నాను తండ్రి, ఆమేన్'' అప్పుడు పాస్టర్ అడిగారు ''ఆత్మను పొందావా?'' ''పొందాననే

117. జోహెన్నెస్ మాజర్, ఆఫ్‌డెన్ స్పూరెన్ డెస్ హెలిజన్ గెస్టాస్, సైట్ 101.

అనుకుంటున్నానని” అన్నాడు. (1 యోహాను 5:14,15) ఇప్పుడు పరిశుద్ధాత్మ బాప్తిస్మము కొరకు ప్రార్ధించుకో అని పాస్టర్ చెప్పారు. అతను ప్రార్ధించాడు: “ఓ దేవా, నాకిప్పుడే నీ పరిశుద్ధాత్మలో బాప్తిస్మము ఇవ్వు. యేసు నామములో తండ్రి. ఆమేన్. అతని చిత్తమును దేవునికి సమర్పించినపుడు అతడు ఆత్మను పొందాడు”[119]

ఆత్మీయ జీవితములో గొప్ప వ్యత్యాసము నేను వాగ్ధానములను బట్టి ప్రార్ధించుట ద్వారా ఎన్నో అద్భుత కార్యములను దేవుని యొద్ద నుండి పొందాను. నేను చాలా కాలం వరకు పరిశుద్ధాత్మను పొందితే చాలు, వాగ్ధానములతో ప్రార్ధించనవసరం లేదని అనుకున్నాను. మీలో కూడా చాలామందికి ఆ అభిప్రాయమే ఉండవచ్చు. అది తప్పని నేను చెప్పడం లేదు. కాని వెనుతిరిగి నా వ్యక్తిగత అనుభవమును పరిశీలించుకుంటే, వాగ్ధానాలు లేకుండా చాలా కాలం ప్రార్ధించానని గుర్తెరిగాను. ఇప్పుడైతే వాగ్ధానాలను ఉటంకించి ప్రార్ధిస్తున్నాను. పరిశుద్ధాత్మతో నింపబడిన నమ్మకం నాకు కలిగింది. అక్టోబర్ 28, 2011న ‘ముందు మరియు తరువాత’ కలిగిన వ్యత్యాసములను గుర్తెరిగాను.

వాగ్ధానాలను ఉటంకించి ప్రార్ధన చేయడం మొదలుపెట్టిన నాటినుండి దేవునితో నా సంబంధం చాలా సన్నిహితంగాను, గొప్పదిగాను మారింది.

- పరిశుద్ధ గ్రంథ పఠనం నూతనంగానూ, ప్రోత్సాహకరముగాను ఉండేది.
- శోధనల పోరాటంలో విజయవంతముగా ఉండేవాడిని.
- ప్రార్ధన సమయం నాకు ప్రశస్తంగా మారింది ఎందుకంటే ఆసమయాన్ని నేను ఆనందంగా గడిపేవాడిని.
- నా ప్రార్ధనలకు అనేక జవాబులు వచ్చాయి.
- ప్రార్ధించే కొలది నాకు గొప్ప సంతోషం దొరికింది. ధైర్యంగా (అపొ. 4:31) యితరులకు యేసును గూర్చి ప్రకటించుచున్నాను.
- నా స్నేహితులతో సంతోషంగా నా సమయాన్ని గడుపుతున్నాను.
- దేవుని కృపతో సంతోషంగా జీవిస్తూ, దేవుని చేతిలో సురక్షితంగా బ్రతుకుచున్నాను అనే నమ్మకం దొరికింది.
- కష్టాలొచ్చినపుడు దేవుడు నన్ను అద్భుతంగ ఆదరించి బలపరచుచున్నాడు.
- ఆత్మీయ వరాలు దేవుడు నాకేమి ఇచ్చాడో గ్రహించాను.

119. రూబెన్ ఎ.టొరి, డెర్ హెలిగే గెస్ట్, 1966. పుట 150.

● విమర్శలు మానివేసాను. వేరే వారు నన్ను విమర్శిస్తుంటే యిదివరకు చాలా అసౌకర్యంగా ఉండేది.

నాలో చాలా మార్పు వచ్చింది. నేను వాగ్ధానానుసారంగా పరిశుద్ధాత్మ కొరకు ప్రార్ధన చేసుకుంటున్నపుడు నాలో మార్పు కలిగింది. అప్పటి నుండి నేను వ్యత్యాసమైన క్రైస్తవ్యాన్ని అనుభవించుచున్నాను. ఇది వరకు క్రీస్తుతో నా జీవితము భారభరితంగా, కష్టంగా ఉండేది. ఇప్పుడు సంతోషమును, శక్తిని అనుభవించుచున్నాను.

పరిశుద్ధాత్మ నాలో లేకపోవుట ద్వారా వివాహంలో, కుటుంబంలో, నేను కాపరిగా వున్న సంఘంలో అనేక ఆత్మీయ నష్టాలు జరిగిన దానిని బట్టి నేను దేవునిని క్షమాపణ వేడుకున్నాను.

మనలను మనమే తప్ప యింకెవరు ముందుకు తీసుకొని వెళ్ళలేరు. మన మింకో విషయం గుర్తుంచుకోవాలి. మన వ్యక్తిగత బలహీనతల ప్రభావం సంఘం మీదపడి తీవ్ర ప్రభావం చూపిస్తుంది.

ఇతరులు యింకెవ్వరు యిలాంటి పొరపాటు చేయకుండా వుండుటకు నేను కొన్ని విషయాలు పంచుకుంటాను.

2 పేతురు 1:3-4 దేవునితో మనకు సన్నిహిత సంబంధం వుంటే "అమూల్యములును అత్యధికములైన వాగ్ధానములను అనుగ్రహించి యున్నాడు..మీరు దేవుని స్వభావము నందు పాలివారగునట్లు వాటిని అనుగ్రహించెను."

ఈ వాక్య అర్థము వాగ్ధానముల ద్వారా నాకు పరిశుద్ధాత్మ అనుగ్రహిం చబడెను. వాగ్ధానములను మీరు బ్యాంక్ చెక్కులతో పోల్చవచ్చు. ఎవరిపేరు మీద బ్యాంకు పుస్తకం ఉన్నదో వారు సంతకం పెట్టి చెక్కు ఇస్తే, మనం వారి బ్యాంకు ఖాతాలో నుండి డబ్బులు తీసుకోవచ్చు. యేసుతో సంతకం చేయబడిన వాగ్ధానాలనే చెక్కులను ఉపయోగించి, దేవుని పిల్లలముగా మనము దీవెనలు పొందగలము. మన స్వంతంగా చెల్లవు కాని, బ్యాంకు ఖాతాదారుడి సంతకంతోనే చెక్కులు చెల్లుతాయి.

ఇంకొక కారణం ఉన్నది మనం వాగ్ధానాలతో ప్రార్ధన చేయుటకు దేవుని వాక్యంలో శక్తి యున్నది. కీర్తనల గ్రంథంలో ఉన్న మాటలను ఉటంకించి క్రీస్తు ఎందుకు 3సార్లు సిలువమీద ప్రార్ధించాడు? అరణ్యములో సాతానుడు శోధిస్తుంటే యేసు ఎందుకు బైబిల్ వాగ్ధానాలను ఉదహరించి సాతానును తరిమివేసాడు? (మత్తయి 4:4) యేసు చెప్పాడు. "మనుష్యుడు రొట్టె వలన మాత్రమే కాదుగాని దేవుని నోట

నుండి వచ్చు ప్రతి మాట వలనను జీవించును."

యేసు, మన సృష్టి కర్తకు దేవుని వాక్యములో ఉన్న శక్తి తెలియును. "దేవుడిచ్చిన ప్రతి ఆజ్ఞలోను, ప్రతి వాగ్ధానములోను శక్తి ఉన్నది, ఆ వాగ్ధానాలు గ్రహించుకొని, నెరవేర్చాలి". [120]

ఎంత గొప్ప మాటలు! దేవుని శక్తి ఆయన జీవం, ప్రతి వాగ్ధానంలో ఉంటుంది. వాగ్ధానాలతో మనం ప్రార్ధిస్తూన్నామంటే, మన ప్రార్ధనలో దేవుని వాక్యం ఉంటుంది.

**దేవుని వాక్యం గురించి యిలా వ్రాయబడింది :** "నిష్ఫలముగా నా యొద్దకు మరలక అది నాకు అనుకూలమైన దాని నెరవేర్చును. నేను పంపిన కార్యమును సఫలము చేయును." (యెషయా 55:11).

నేను వాగ్ధానములతో పరిశుద్ధాత్మ కొరకు ప్రార్ధించాలని తీర్మానించుకున్నాను. 1యోహాను 5:14. "మన మాయనను వేడుకొనినవి మనకు కలిగినవని యెరుగుదుము" (1 యోహాను 5:15) వాగ్ధానం లేకుండా ప్రార్ధిస్తే, జవాబు పొందుతానేమోలే అని నిరీక్షణ వుంటుంది. ప్రతి సాయంత్రం ఓటములతో నిరాశ చెందేకంటే దీవెనకరమైన రోజు కొరకు వాగ్ధానములతో ప్రార్ధన చేసుకుందాము.

ఇ–మెయిల్ ఒకటి నాకు పంపించారు, అది చాలా సంతోషంగా వ్రాయబడింది. వాగ్ధానములతో చేసే ప్రార్ధనకు, వాగ్ధానములు లేకుండా చేసే ప్రార్ధనకు యింత తేడా ఉంటుందని మొదటిలో గ్రహించలేదు. ఇప్పుడు నా జీవితంలో వాగ్ధానములెంతో ముఖ్యమైనవి. నేనెల్లప్పుడు వాటిని విశ్వసించాను కాని వాటిని ఉటంకించి ప్రార్ధించుటలో విఫలమయ్యాను. యేసుతో నా జీవితం చాలా లోతుగా, చాలా సంతోషంగా, చాలా నమ్మకంతో, సమాధానంతో ముందుకు వెళుతుంది. దేవునికి వందనములు". [121]

ఈ కారణములను బట్టి, వాగ్ధానములతో కూడిన ఒక మాదిరి ప్రార్ధనను మీతో పంచుకోవాలని తీర్మానించాను. దేవుని వాక్యములోని మాటలు తీసుకొని ప్రార్ధించుట చాలా ముఖ్యము. వాగ్ధానములతో ప్రార్ధించినపుడు మన విశ్వాసం బలపడుతుంది. పరిశుద్ధాత్మను పొందుకున్న నిశ్చయత మనకు కలుగుతుంది. మనము నమ్మిక యుంచితే దేవుని ఆత్మను పొందగలము.

120. ఇ.జి.వైట్, క్రీస్తు ఉపమాన పాఠములు, 1900 పుట. 58 121. హెచ్.హౌబెల్ గారికి వచ్చిన ఇ–మెయిల్, సి.ఎస్

# పరిశుద్ధాత్మతో నూతన పర్చుబడడానికి వాగ్ధానములతో కూడిన ఒక మాదిరి ప్రార్ధన

"పరలోకమందున్న మా తండ్రి, రక్షకుడైన యేసునామంలో నీ యొద్దకు వచ్చుచున్నాను. "నీ హృదయము నాకిమ్ము" అని అడిగావు (సామె 23:26). ఈ దినమున నాకు కలిగిన సమస్తముతో నన్ను నేను నీకు సమర్పించుకుంటున్నాను" దేవా నీ చిత్తానుసారముగా నా ప్రార్ధన అంగీకరించినందులకు నీకు వందనములు. 1యోహాను 5:15 ప్రకారం నీ చిత్తానుసారాముగా మేము అడిగిన వాటి నన్నిటిని, కలిగినవని యెరిగి నీకు వందనములు చెల్లించుచున్నాము. యోహాను 6:37లో నీ యొద్దకు వచ్చిన వారిని ఎన్నడును త్రోసివేయనని నీవు వాగ్ధానం చేసావు.

**యేసే చెప్పెను :** మీరు చెడ్డవారై యుండియు, మీ పిల్లలకు మంచి యీవులనియ్య నెరిగి యుండగా, పరలోకమందున్న మీ తండ్రి తన్ను అడుగు వారికి పరిశుద్ధాత్మను ఎంతో నిశ్చయముగా అనుగ్రహించుననెను" (లూకా 11:13)

"ఎవరైతే క్రీస్తుతో సహ పనివారౌతారో, దేవా నాకు కలిగిన సమస్తం నీదే అని చెప్పగలరో వారు దేవుని కుమారులు, కుమార్తెలు అవుతారు." [122] యోహాను 7:38,39 ప్రకారం నిన్ను నమ్మిన వారికి పరిశుద్ధాత్మను అనుగ్రహిస్తానని అన్నావు. అపొస్తు 5:32లో నీవు విధేయత చూపిస్తే, ఎఫెసి 5:18 ప్రకారం "ఆత్మపూర్ణులై యుండమన్నావు" గలతీ 5:16 ప్రకారం ఆత్మలో నడువమన్నావు కనుక యిదే నా కోరికై యున్నది. దయచేసి నా జీవితంలో నీ వాగ్ధానాలు నెరవేర్చు. దేవా ఈరోజునే నాకు నీ పరిశుద్ధాత్మను దయచేయుమని బ్రతిమాలుకొనుచున్నాను. 1 యోహాను 5:15 ప్రకారం యిది నా హృదయపూర్వక ప్రార్ధన కనుక నీవు నా మొర నాలకించినందులకై నీకు వందనములు. దేవా, నీ దైవిక ప్రేమకై నీకు వందనములు. రోమా 5:5, ఎఫెసి 3:17 ప్రకారం "పరిశుద్ధాత్మ ద్వారా దేవుని ప్రేమ మన హృదయములలో కుమ్మరింప బడియున్నది." నేను కూడా కీర్తనాకారుడివలె "దేవా, నా బలమా, నేను నిన్ను ప్రేమించుచున్నాను" (కీర్తన 18:1), దేవా నా పొరుగు వారిని నీవలె ప్రేమించగలుగుచున్నందులకై వందనములు.

దేవా పరిశుద్ధాత్మ కార్యము వలన నాపాపపు సంకెళ్ళు త్రెంపి వేయబడి నందుకై నీకు వందనములు (రోమా 8:13, గలతీ 5:16). దేవా పాపము నుండి లోకముల

122. ఇ.జి.వైట్ "యుగముల ఆకాంక్ష" (1898) పుట 523.1)

నుండి నన్ను రక్షించి, కాపాడండి. శోధన నుండి, చీకటి శక్తుల నుండి తప్పించి, నా పాత రోత జీవితమునకు మరలకుండా నన్ను రక్షించండి. (1 యోహాను 5:18).

దేవా-మాటలతోను, క్రియలతోను నీ సాక్షిగా వుండుటకు సహాయం చేయండి. (అపో. 1:8). నా ప్రార్ధన విన్నందులకు వందనములు, స్తుతులు చెల్లించు కొనుచున్నాను. ఆమేన్.

యేసు తానే పరిశుద్ధాత్మ రూపంలో మన హృదయంలో ఉంటానని అన్నాడు. (1యోహాను 3:24; యోహాను 14:23). ఇ.జి.వైట్ అన్నారు: "పరిశుద్ధాత్మ ప్రభావం మన ఆత్మలో ఉండే క్రీస్తు ప్రభువే" [123]

పేతురు, పౌలు, యింకా అనేక మందిని మార్చిన శక్తి మనకు కూడా దొరుకుతుంది. ఎఫెసి 3:16లో చెప్పబడినట్లు "క్రీస్తు మీ హృదయములలో విశ్వాసము ద్వారా నివసించునట్లుగాను, తన మహిమైశ్వర్యము చొప్పున మీకు దయచేయవలెననియు..ప్రార్థించుచున్నాను."

పరిశుద్ధాత్మ ద్వారా నింపబడుట అనేది ఆనందము, శక్తి, ప్రేమ, పాపము మీద జయమునకు సూత్రము. "ప్రభువే ఆత్మ, ప్రభువు ఆత్మ ఎక్కడనుండునో అక్కడ స్వాతంత్ర్యము నుండును." (2 కొరింధి 3:17).

నాకు వచ్చిన మరో ఇ-మెయిల్‌లో యిలా చెప్పారు: మీరు సూచించిన ప్రార్ధనను మా సంఘములో ఇద్దరిద్దరిగా చేయుచున్నాము. గత అయిదు నెలలుగా నేను నా స్నేహితురాలితో కలిసి ప్రార్ధన చేయుచున్నాను. నా వ్యక్తిగత జీవితంలోనే కాకుండా, ఇంటిలో వివాహములో, సంఘంలోని ఆత్మీయ విషయాలలో మార్పు అనేది చాలా మెల్లనిదిగా, సహజముగా జరిగినది. దేవుడు యింత సులువుగా మార్గము సుగమము చేసాడని ఆశ్చర్యపడ్డాము. దేవునికి చాలా దగ్గరయ్యాము" [124]

## ఒక వ్యక్తి ఆత్మీయతలోనే ఉండగలడా?

అవును! అవిశ్వాసము వృద్ధికాకుండా చూసుకొని, ఆత్మీయంగా ఊపిరి పీల్చుకుంటుంటే "పాపములను "విసర్జించు" దేవుని ప్రేమను, క్షమాపణను, విశ్వాసంతో ప్రార్థించుట వలన పరిశుద్ధాత్మతో నింపబడగలము" [125]

ఈ సంబంధం మన పిల్లలతో మనకున్న సంబంధం వలె వుంటుంది. మన

123. ఎడిటర్, డి. నికోల్, ఎడ్వెంటిస్ట్ బైబిల్ కామెంటరీ, వాల్యూం 6 (1980) పుట 1112
124. హెల్మూట్ హౌబెల్ గారికి ఇ-మెయిల్. ఇ.ఎస్. 125. హెల్మూట్ హౌబెల్, ఎక్స్‌కెంటల్, 2009, పుట 97

పిల్లలు ఒక్కోసారి అవిదేయత చూపించినా, వారు మన పిల్లలే. కాని మన సంబంధములో ఒక విభేదము వస్తుంది. అందువలన బిడ్డ మన కండ్లలోకి చూడలేడు. తప్పుఒప్పుకొనుట ద్వారా ఈ విభేదము సరిచేయబడుతుంది.

దీర్ఘకాలంలో ఒక వ్యక్తి సహజంగా శరీరానుసారుడయ్యే అవకాశాలు ఉంటాయి. బైబిల్‌లో ఎక్కడ కూడా "ఒక్కసారి రక్షించబడితే, యిక ఎప్పటికి రక్షించబడినట్లే అని వ్రాయబడలేదు. మన పాప స్వభావము యింకా కనిపిస్తూనే వుంది. "అపొస్తలలు కాని, ప్రవక్తలు కాని, మాలో అసలు పాపం లేదని చెప్పలేదు"[126]

పరిశుద్ధాత్మ మన జీవితములో వున్న కారణాన, యేసు మన హృదయములో ఉండి పాపమును త్రెంచి వేసినందున మనము బలమైన, సంతోషకరమైన క్రైస్తవ జీవితమును జీవించగలము. యేసు క్రీస్తే మన నీతి "అయితే ఆయన మూలముగా మీరు క్రీస్తు యేసు నందున్నారు." (1 కొరింధి 1:30). యిది చాలా ముఖ్యమైన విషయం కనుక ధ్యానించుకొనబోవుచున్నాము.

ఒకవేళ ఎక్కువ కాలము ఆత్మీయ జీవితమును నిర్లక్ష్యము చేసినందున మరలా మనము శరీరానుసారులమైతే దయగల రక్షకుడు మన కొరకు ఎదురుచూస్తూ ఉన్నాడు.

దేవుని కృప ద్వారా మనము మరలా నూతనమైన ఆత్మీయ జీవితమును శాశ్వతముగా పొందగలము. ఎవరూ శరీరానుసారులుగా మిగిలిపోనక్కర లేదు.

**రాండీ మ్యాక్స్‌వెల్ గారు చెప్పిన ఒక విషయం :** ఆత్మీయ మరణము నుండి దేవుని సంఘం పునరుత్థానము నొందాలంటే కృషి సల్పకుండా ఆ పని అవుతుందా?[127] మనం కృషి చేస్తే సమృద్ధి జీవాల్ని, శాశ్వత జీవాన్ని, అనేకుల ఆత్మల రక్షణను, యేసు చేసిన త్యాగమును అన్నిటిని పొందుతాము. ప్రతి ఉదయ ఆరాధనలో ప్రభువును మనము కలుసుకోవాలి. అప్పుడు ఆయన శక్తితో మనలను సంసిద్ధులను చేస్తాడు. అపొస్తులుడైన యోహాను గురించి ఈ విధంగా చదువుతాము. "రోజురోజుకు ఆయన హృదయం క్రీస్తు వైపుకు ఆకర్షించ బడుచున్నది. కనుక తన యజమానుని కొరకు, తనను తానే మర్చిపోయాడు. అతనిలోని ద్వేషము, కోరికలు క్రీస్తు శక్తిలో కరిగిపోయాయి. పరిశుద్ధాత్మ యొక్క నూతనత్వపు ప్రభావము ఆయన హృదయము లోనికి వచ్చినది. దేవుని ప్రేమశక్తి ఒక వ్యక్తి యొక్క స్వభావమును

126. ఇ.జి.వైట్ అపొస్తులుల కార్యములు (1911), పుట 561.0 127. రాండీ మ్యాక్స్‌వెల్, నా ప్రజలు ప్రార్థించినచో (1995) పుట 158.

మార్పుచేయగలదు. యేసుతో సంబంధం కలిగియుంటే మనకు తప్పకుండా వచ్చు ఫలితమేది? క్రీస్తు మన హృదయములో ఉంటే, మన స్వభావమంతా మారిపోతుంది."[128]

"నేను నీధర్మ శాస్త్రమునందు ఆశ్చర్యమైన సంగతులను చూచునట్లు నా కన్నులు తెరువుము" (కీర్తన 119:18). దేవా నీవు నన్ను నడిపించుచున్నందుకు వందనములు గనుక నేనిప్పుడు చెప్పగలను: "విస్తారమైన దోపు సొమ్ము సంపాదించిన వానివలె నీవిచ్చిన మాటను బట్టి నేను సంతోషించుచున్నాను." (కీర్తన 119:162)

128. ఇ.జి.వైట్, క్రీస్తు యొద్దకు మెట్లు (1892) పుట 73.1

# అధ్యాయము-6

## ఇంకా మనముందున్న ఆత్మీయానుభవము లేమి?
## వ్యక్తిగత, సంఘ అనుభవములు, ఒక ఆలోచనా సభ (కాన్ఫరెన్స్) మరియు ఒక యూనియన్ అనుభవములు.

### ఒక సహోదరుని అనుభవము

గత రెండు సంవత్సరములుగా పరిశుద్ధాత్మ నింపుదల కొరకై భారంగా ప్రార్థించాను. ప్రతి రోజు క్రీస్తు సమృద్ధిగా నాలో జీవించాలని విన్నవించేవాడిని. ఈ ప్రార్థనా కాలంలో నా ప్రవర్తన నేను నమ్మలేని విధంగా ఉండేది. క్రీస్తును నా జీవితంలోనికి ఆహ్వానించినందు వలన ఆత్మ ఫలములు ఫలియించడం పరిశుద్ధాత్మ నన్ను మార్చుడం, నేను ఆయన చిత్తం చేయడం నాలో కన్పించేవి. పరిశుద్ధ గ్రంథం చదవడం గొప్ప సంతోషంగా ఉండేది. క్రీస్తును గురించి యితరులకు చెప్పాలి. యితరుల కొరకు ప్రార్ధన చేయాలి అనే బలమైన కోరికలు నాలో ఉండేవి. అంతే కాకుండా నా జీవిత విధానం సంపూర్తిగా మారిపోయింది. నేను అనుదినము దేవుని ఆత్మకొరకు వేడుకున్నప్పుడు నాకు నమ్మకం కలిగింది. సి.హెచ్. యింకా అతను యిలా వ్రాసాడు. “మీరు పరిశుద్ధాత్మతో నింపబడాలనే వాంఛతో ఆరువారాలు ప్రతి దినము ప్రార్ధన చేయండి, ఏమి జరుగుతుందో మీరే చూస్తారు, యిది నా సవాలు”.

### సైబిరియాలో 40 దినముల ప్రార్ధన

సెప్టెంబర్, 2010లో “నలుబది దినముల ప్రార్ధన, ధ్యానములు రెండవ రాకడకు సిద్ధపాటు అనే పుస్తకమును అనువదించి, ప్రచురించాము. మా యూనియన్‌లో ఉన్న వారందరికి పంచి పెట్టాము. అప్పుడు అనుదినపు, వారపు ప్రార్ధనా కూటములను నలుబది రోజుల పాటుగా స్ధానిక సంఘాలలోను, సభ్యుల గృహముల యొద్దను ఏర్పాటు చేసాము. ప్రజలు ఉపవాసముండి, నూతన పరిశుద్ధాత్మ కుమ్మరింపు కొరకు ప్రార్థించారు.

ఈ ప్రార్ధనల ద్వారా స్ధానిక సంఘాలలో నూతనమైన వాతావరణం అభివృద్ధి చెందడం గమనించాము. చురుకుదనం లేని సంఘ సభ్యులు చురుకైన వారిగా మారారు. ఇతరులకు సేవ చేయడంలో ఎంతో ఆసక్తి కనబరిచారు. గొడవలుపడి

మాట్లాడుకోకుండా ఉండేవారు, ఒకరితో ఒకరు సమాధాన పడ్డారు. అందరు కలిసి సమాజ సేవకు కూడా నడుం బిగించారు.

2010 అక్టోబరులో వార్షిక సమావేశములో "ఉజ్జీవము-సంస్కరణ ఆరంభము" అను అనుదిన కార్యక్రమము పరిచయం చేయబడింది. మా యూనియన్‌లు ప్రభువు ప్రారంభించిన ఈ పని కొనసాగించడం చూసి మేము ఈ పనిని అంగీకరించాము. మా ప్రార్ధనలకు వెంటనే వచ్చిన ఒక జవాబు మంచి సహవాసము ఐక్యత, అవగాహన, యూనియన్ అధికారులలోనికి రావడం చూసాము." [129]

## జ్యూరిచ్, స్విట్జర్ లాండ్‌లలో 40 దినముల ప్రార్ధన

"మా పాస్టరు గారు, నేను ఈ పుస్తకములను విడివిడిగా కలిగి యున్నాము. యిందులోని అంశాలు మమ్మల్ని ఆశ్చర్యచకితులను చేసాయి. దాని పేరు: "40 దినముల ప్రార్ధన, ధ్యానములు, రెండవ రాకడ కొరకు సిద్ధపాటు" డెన్నిస్ స్మిత్ పుస్తకములోని అంశాలు నా జీవితాన్ని మార్చేసాయి.

జ్యూరిచ్-ఉల్ఫ్‌వింకెల్‌లో వందమంది కలిగిన మా సంఘములో ఉజ్జీవము, ప్రార్ధన అవసరతను మేము గమనించాము. 2011 ఆరంభములో 40 దినముల ప్రార్ధన కొరకు ప్రణాళికను వేసాము. ఆ పుస్తకము మాకు వివరముగా సూచనలను సమాచారమును మరియు 40 రోజుల ప్రతి దిన ఆరాధనల విషయములు అందులో ఉన్నాయి.

పరిశుద్ధాత్మతో నింపబడుట, ప్రార్ధన, వాక్యబోధన, యేసు జీవితం, ఆత్మీయ సహవాసము అనే అంశాలు అందులో ఉన్నాయి. కనుక మేము అక్టోబరు1, 2011 న 40 దినముల ప్రార్ధనను గొప్ప ఆశతో, ఆకాంక్షతో ప్రారంభించాము. అదృష్టవశాత్తు మా సంఘంలో అనేకమంది పాల్గొన్నారు. ప్రార్ధన పాలిభాగస్తులు ప్రతి దినము కలిసి ప్రార్ధించేవారు, వాక్య భాగములు ప్రతి రోజూ పంపబడేవి, ఫోనుల ద్వారా ప్రజలు ప్రార్ధన చేసేవారు. ఒక గుంపులో ఉన్న వారు ప్రతి ఉదయం 6 గంటలకు ప్రార్ధన, ఆరాధనలో పాల్గొనేవారు.

మా 40 దినములు మర్చిపోలేని అనుభవములను మిగిల్చింది. దేవుడు మా ప్రార్ధనలనేకం విన్నాడు. లేఖన ప్రవచనాల గురించిన అనేక వర్తమానములు కూడా

129. ఎమ్. ట్రజ్ కోవ్‌స్కా, సదరన్ యూరోపియన్ యూనియన్, బెల్‌గ్రేడ్

విన్నాము. ఈ ఉపన్యాసములు మాకెంతో ఆశీర్వాదకరంగా మారాయి. మాకు అనేక మంది సందర్శకులు ఉండేవారు. తరువాత జరగనైయున్న 'ప్రవచన ఉపన్యాసముల కార్యక్రమమునకు 20 మంది తమ పేర్లు నమోదు చేసుకున్నారు. 2013 మార్చిలో 50 నుండి 60 మంది వరకు అతిధులు వచ్చారు. యిలాంటి కార్యములు గత 20 సం॥లుగా జ్యూరిచ్‌లో జరుగలేదు.)

దేవుని ఆత్మ మా సంఘం మీద పనిచేయడం ప్రారంభమయ్యాక, చిన్నగా వుండే మా చిన్న గుంపులు పెద్దవయ్యాయి. బైబిలు పాఠములు బోధించేవారు లేచారు, ఆసక్తిగా వినడానికి ప్రజలు వచ్చేవారు. ఎవరైతే ఈ కార్యక్రమములో పాల్గొన్నారో వారికి దేవుని ఆత్మలో యిలానే కొనసాగాలనే లోతైన కోరిక మొదలైనది. మా హృదయమంతటితో ప్రభువును స్తుతిస్తూ ఆయనకే ఘనత చెల్లించుచున్నాము." బియాట్రిస్ ఎగ్గర్, జ్యూరిచ్–ఉల్ఫ్‌వెంకెల్ అడ్వెంటిస్ట్ చర్చి.

## జర్మనీలోని కొలోన్‌లో 40 దినముల ప్రార్ధన మరియు సువార్తీకరణ

పాస్టర్ జోవాలొట్టి ఒక జర్మన్–బ్రెజిలియన్. ఈయన బ్రెజిల్‌లోని 38 సంఘాలలో, ఆసుపత్రులలో సేవను నిర్వహించారు అదేవిధంగా ఒక యూనియన్, డివిజన్ స్ధాయిలో కూడా వీరు పని చేసారు. 2012 మార్చిలో పదవీ విరమణ చేసారు. ఆయన, వారి సతీమణి "ఆయన చేతులవలె వాడుబడుటకు" అనే సేవా కార్యక్రమములను కొనసాగించుటకు గాను కొలోన్ వచ్చుటకు అంగీకరించి పోర్చుగీసులోను, స్పానిష్ మాట్లాడు సంఘములలోను సేవ చేసారు.

మేము కొలోన్‌లో చిన్న గుంపులుగా సేవా కార్యక్రమమును ప్రారంభించి సంఘ సభ్యులను ప్రోత్సహించుచు, అతిధులను ఆహ్వానించుచు వచ్చాము. బ్రెజిల్‌లో మాకు కలిగిన అనుభవములతో కొలొన్‌లో కూడా 40 దినముల ప్రార్ధనను కొనసాగించాము. మా పుస్తకములు పోర్చుగీసు భాషలో లభ్యమయ్యేవి.

మా సంఘములో ఉన్న పోర్చుగీసు, స్పానిష్, జర్మన్ భాషలు మాట్లాడే సంఘ సభ్యులు చాలా సంతోషంగా ఈ నలువది దినముల ప్రార్ధన సమావేశాల్లో పాల్గొనే వారు. మేము ప్రతి దినము 100 మంది స్నేహితులు, పరిచయస్థుల కొరకు

ప్రార్థించేవారము. మేము వీరి పేర్లను సంఘములోని బోర్డు మీద వ్రాసుకొని ప్రార్థించే వారము. దాదాపు 30 దినముల నుండి 35 దినముల వరకు వారికొరకు మేము ప్రార్థిస్తున్నామనే విషయం వారికి తెలియకుండా ఉంచి, ఒక ప్రత్యేకమైన సబ్బాతు కార్యక్రమమును ఏర్పాటుచేసి అప్పుడు వారిని ఆహ్వానించేవారము. నార్థ్‌హెయిన్-వెస్ట్‌ఫాలెన్‌లో వ్యక్తిగత సేవా పరిచర్యల డైరెక్టర్, క్రిష్టియన్ బడొరెక్ గారు వర్తమానము నందించారు. అక్కడకు వచ్చిన అతిధులు కొందరు వారి పేర్లను బోర్డు మీద చూసుకొని సంతోషముతో కేకలు వేసారు. ఆ తరవాత ఆంటొనియో గొంకాల్వస్ గారు, బ్రెజిల్ దైవజనుడు 15 దినములు సువార్తను ప్రకటించారు. ప్రతి సాయంత్రం ఒక గంట నుండి 5 గంటల వరకు (అనగా తర్జుమాతో) ప్రసంగిస్తువుండేవారు. ఈ యొక్క సువార్త పరంపర అంశము “బైబిల్ మిమ్మల్ని ఆశ్చర్య పరచనివ్వండి” వర్తమానపు అంశములు రెండవ రాకడ, దానియేలు గ్రంధములు, ప్రకటన గ్రంథముల  మీద యివ్వబడేవి. వర్తమానములు, పాటలు అన్ని కూడా పోర్చుగీసు నుండి జర్మనీ భాషలోనికి తర్జుమా చేయబడుతుండేవి. ప్రతి సాయంత్రం మంచి సంగీతము, మంచి గాన బృందము వారు పాల్గొనేవారు. ప్రతి సాయంకాలము దేవుని అంగీకరించిన వారిని ముందుకు ఆహ్వానించేవారు. మంచి ఫలితముల నిచ్చిన దేవునికి వందనములు. 40 దినముల ప్రార్థనలలో పాల్గొనుటకు వచ్చిన వారిని గురించి సంఘ సభ్యులు భారముతో ప్రార్థించేవారు.

మా సంఘములో 80 మంది కూర్చొనుటకే కుర్చీలు ఉండేవి కాని 100 మంది వచ్చారు. వారాంతములలో దేవాలయము నిండుగా ఉండేది, ప్రతి దినము మాత్రమే 60 మంది వచ్చేవారు. 32 మంది అతిధులు ప్రతి దినము  పాల్గొన్నారు. 14 మంది బాప్తిస్మ పాఠముల తరగతికి హాజరై, 8 మంది బాప్తిస్మము పొందారు. సంవత్సరము చివరలో 13 మంది బాప్తిస్మము తీసుకున్నారు.

మేము ఎన్నో ఆశ్చర్యకార్యములను చూసాము. అనువాదకులు దొరకడం చాలా కష్టమయ్యేది. ఒక క్యాథలిక్ ఉపాధ్యాయురాలు మాకు సహాయం చేసారు. కాని ఆమెకు పరిశుద్ధ గ్రంథము చదివిన అనుభవము ఎక్కువ లేదు. అప్పుడు మేము ఒక ప్రొటెస్టెంట్ అనువాదకుని కొరకు ప్రార్థించాము. మాకు ఒక హోటల్ వద్ద ఒక

స్త్రీ పరిచయమయ్యారు. ఆమె సంతోషముతో పోర్చుగీసు నుండి జర్మన్ బాషలోకి పెంతుకోస్తు సంఘములో ఎలా తర్జుమా చేస్తారో వివరించారు. ఆమె మా సభలలో మాకు తర్జుమా చేయడమే కాకుండా, ఆమె కూడా బాప్తిస్మము తీసుకున్నారు.

మా అనువాదకురాలు మరియ, తన స్నేహితురాలైన ఎలిజబెత్‌ను ఆహ్వానించవచ్చా అని అడిగారు. కొలోన్‌లో ఉన్న కొలంబియన్ సంఘములో 13 మందికి ఆమె నాయకత్వం వహిస్తూ వున్నారు. ఆమె తనతో పాటు తన సంఘస్థులను కూడా తీసుకొని వచ్చారు. ఈ ఇద్దరు కూడా బాప్తిస్మమును పొందారు. ఎలిజబెత్, ఆమె కుటుంబము ఇప్పుడు బైబిల్ తరగతులు తీసుకుంటున్నారు.

మరో అనుభవము హోప్ చానల్ ద్వారా కలిగింది. ఒక జర్మనీ స్త్రీ అనుకోకుండా హోప్ చానల్ చూసి ఎంతో ఆనందించారు. సబ్బాతు గురించి కూడా విన్నారు. ఆమె తన భర్త గారిని కూడా పిలిచి వాక్యం వినాల్సినదిగా కోరారు. ఆయన కూడా వర్తమానాలను సంతోషంగా విన్నారు. ఒకసారి వారు ఆమె తల్లి యింటికి వెళ్ళేటప్పుడు వారు యింకో మార్గంలో వెళ్ళామని నిశ్చయించుకున్నారు. ఆ మార్గమధ్యంలో వారు సెవెంత్-డే సంఘపు గుర్తు ఉన్న సంఘాన్ని చూసారు. వారు హోప్ చానల్‌కు చెందిన అడ్వెంటిస్టులుగా గుర్తించారు. సబ్బాతు రోజు ఆమె ఆ సంఘాన్ని దర్శించింది. తరువాత ఆమె తన భర్తను, తల్లిని కూడా ఆహ్వానించింది. ఆ సమయంలో వారు ముగ్గురు కూడా బాప్తిస్మం పొందారు.

మరొక రష్యన్-జర్మన్ సోదరి యొక్క అనుభవములు: 40 దినముల ఆరాధనలలో ఆమె పాలుపొంపులు పొంది, రష్యన్ మాట్లాడే తన ఇరుగుపొరుగు వారి కొరకు ప్రార్థించడం మొదలు పెట్టారు. నేను నీ కొరకు నేను ప్రార్థిస్తున్నాను అని ఆమె తన పొరుగు ఆమెతో చెప్పినపుడు, ఆమె చాలా సంతోషపడి తను బైబిల్ ప్రకారం సబ్బాతు ఆచరించే సంఘము కొరకు చూస్తున్నట్లు చెప్పారు. ఆమె తన యొక్క పొరుగు వారితో కలిసి ఈ సువార్తిక కూడికలకు వచ్చారు. వారిలో ఇద్దరు బాప్తిస్మం తీసుకున్నారు.

జియాన్నే అనే ఆమె యొక్క అనుభవము. ఆమె బ్రెజిల్ దేశంలో బాప్టిస్ట్ సంఘ సభ్యురాలు. ఆమె కోలోన్ ప్రాంతంలో పోర్చుగీసు భాష మాట్లాడే సంఘం కొరకు వెదుకుతూ ఉన్నారు. అడ్వెంటిస్ట్ సంఘం వారిని కలుసుకొన్నారు. ఆమె మారుమనస్సు పొంది బాప్తిస్మం కూడా తీసుకున్నారు. ఈ విషయం  అడ్వెంటిస్ట్ అయిన ఆమె బాబాయికి తెలియచేయగా ఆయనెంతో సంతోషించారు. ఆమె తల్లి, తన తోబుట్టువులు బాప్టిస్టు సంఘ సభ్యులు కూడా ఆశ్చర్యపడ్డారు. బ్రెజిల్‌లో ఉన్న ఆమె కుటుంబ సభ్యులు కూడా అడ్వెంటిస్ట్ సంఘమును దర్శించి సబ్బాతు గురించి తెలుసుకుంటూ ఉండేవారు. వారిలో 5గురు బాప్తిస్మం తీసుకున్నారు అనగా ఆమె తల్లి, ఇద్దరు సోదరీలు, మరో యిద్దరు బంధువులు ఉన్నారు. అర్జెంటీనాలో వున్న తన యొక్క మరో సోదరి నిమిత్తం ప్రార్ధించుచున్నారు. దేవుని రాజ్యంలో తన కుటుంబమంతటిని మరలా కలుసుకోవాలని ఆమె కోరిక.

దేవుని నడిపింపు వలన మేమింక అనేక అనుభవములను చూసాము. మొదటి బాప్తిస్మ కార్యక్రమములో 8 మంది బాప్తిస్మం పొందారు. వారిలో ఒకరు ఇటలీ, జర్మనీ, పెరూ, బ్రెజిల్, ఉక్రేయిన్, వెనుజ్వెల, కొలంబియా, రష్యా దేశాల నుండి వచ్చిన వారు ఉన్నారు.

వేసవికాల ప్రారంభములో మరలా 40 దినముల ఆరాధనలో భాగముగా సువార్తిక కూడికలను ఏర్పాటు చేసాము. అమెరికాలో స్థిరపడ్డ బ్రెజిల్ దేశస్థులైన జిమ్మి కార్డొసో గారు ఈ సువార్త కూడికలను నిర్వహించారు. ఈ కూడికలు వారంపాటే జరిగాయి. అయినా నలుగురికి బాప్తిస్మము ఇవ్వగలిగాము. బైబిలు తరగతులు నిర్వహించాము. దానికి ముగ్గురు జర్మన్‌లు, ఒక ఇటా లియన్ హాజరయ్యారు.

ఈ రెండు సందర్భాల్లో యివ్వబడిన బాప్తిస్మాలు అన్ని వసతులతో కూడిన 400 మంది సంఘ సభ్యులున్న కొలోన్ సంఘంలో యివ్వబడ్డాయి.

దేవుడు మమ్ములను ఆశ్చర్యపరిచే కార్యములు చేసినందుకు దేవుని స్తుతించాము. యింకా ముందు దేవుడు మమ్ములను వాడుకొనుటకు ఆయనకు ప్రణాళికలు ఉన్నాయని గుర్తెరిగాము. మమ్ములను మీ ప్రార్ధనలలో గుర్తుంచుకొనండి.

**ప్రత్యేకమైన విజ్ఞాపన ప్రార్థన :** "40 దినముల" పుస్తకమును ఏదో అలా చదివానుకాని మొదటి పేజినే నన్ను ఆకట్టుకున్నది. ఎవరికోసమో ప్రార్థించడం కాదు, వారిని ప్రేమతో పరామర్శించాలి. యిది మన విజ్ఞాపన ప్రార్థనను సజీవంగా ఉంచుతుంది. దురదృష్టవశాత్తు యింతకు ముందెన్నడు నేను విజ్ఞాపనా ప్రార్థనలను చూడలేదు. విశ్వాసంతో జీవించడం, ప్రార్థించే వ్యక్తి, ఎవరికొరకు ప్రార్థిస్తున్నామో రెండు కూడా ముఖ్యమైన విషయాలే. సంఘ సహవాసములో కూడా బలపర్చబడ్డాను.

నిజంగా చెప్పాలంటే ఇలాంటి సహవాసం కొరకు నేనెంతో ఆశిస్తూ వచ్చాను. "క్రీస్తు నాయందు" అనే పుస్తకము మమ్మల్నెంతో బలపరచి, విడుదల నను(గహించినది. "క్రీస్తు నాయందు" అనే పుస్తకం మీద వ్రాయబడిన అనేక పుస్తకములను చదివాను, అవి నాకెంతో సహాయపడ్డాయి. మీ ప్రార్థనా జీవితం కూడా ఈ పుస్తకం చదవడం ద్వారా బలపడుతుంది. సంఘ సహవాసం బలపడి, మీలో ఉన్న విజ్ఞాపనాత్మ కూడా పెరుగుతుంది. ఈ పుస్తకం నాలో నిరీక్షణను కలిగించింది, సంఘం గురించి, ప్రపంచం గురించిన నిరీక్షణ కలిగించినది. ఈ పుస్తకము కొరకై దేవునికి వందనములు. తరువాత 40 దినముల ప్రార్థన పుస్తకమును చదివి, దాని నిమిత్తమై ప్రార్థించి, దేవుడు నన్ను పంపించిన ప్రదేశములకు ఆ పుస్తకమును కూడా నావెంట తీసుకొని వెళ్ళాను."

కొన్ని వారముల తరువాత ఆ సహోదరి యొద్దనుండి మరొక ఇ–మెయిల్ వచ్చింది. "మొదటిలో ఆ పుస్తకమును మామూలుగా చదివాను. కాని ప్రార్థన భాగస్వామితో కలిసి ఆరాధనలలో పాల్గొనుటను బట్టి ప్రార్థనా సహవాసము నాకెంతో విలువగలదిగా మారినది. అంతకు ముందు జవాబు రాని ఎన్నో విషయములలో నాకు జవాబు దొరికినది. ప్రార్థనలో నాతో పాటు పాలుపంచుకొనుటకు యిచ్చిన వ్యక్తిని బట్టి దేవునికి వందనములు, ఆమె ప్రార్థనలో ఎంతో భారంగా, ఉత్సాహంగా పాల్గొనేవారు" హెచ్.కె.

**నిరాశలో ఉండగా :** "వ్యక్తిగత ఉజ్జీవమునకు మెట్లు" అను చిన్న పుస్తకము నన్నెంతో ఉజ్జీవింపచేసినది. అడ్వెంటిస్ట్ కుటుంబములో పుట్టిన వ్యక్తిగా నేను సరైన

మార్గములోనే ఉన్నానని అనుకున్నాను. 10 మంది కన్యకల ఉపమానము మరియు రోమా 8:9వ వాక్యము "ఎవడైనను క్రీస్తు ఆత్మలేని వాడైతే వాడాయన వాడుకాడు" అనే మాటలు నన్ను అవాక్కు పరచాయి. పరిశుద్ధాత్ముడు నిజంగా నాలో పనిచేస్తున్నాడా లేదా అనే సందేహం కలిగింది. ఎందుకంటే నా జీవితములో నేను ఆత్మ ఫలములు ఫలియించుట లేదు. ఒక సబ్బాతు మధ్యాహ్నము ఈ చిన్న పుస్తకమును చదువుట ముగించిన తరువాత చెప్పలేనంత దుఃఖం వచ్చింది. పుస్తకము చివరిలో ఉన్న ప్రార్ధనను చదివాను. పరిశుద్ధాత్మను పొందాలి అనే బలమైన కోరిక నాలో మొదలైంది. దేవా నా హృదయమును మార్చి, నీ చిత్తానుసారంగా నన్ను మలచు అని ప్రార్ధించాను..." ఎ.పి.

**ఆయనను తెలుసుకో :** " నేను కొంతకాలం క్రితం మీరు ఉజ్జీవం మీద వ్రాసిన సమాచార భాగాన్ని చదివాను. మూడు సంవత్సరములుగా ఆలోచించాను. ఇప్పుడు వ్యక్తిగత ఉజ్జీవమునకు మెట్లు అనే పుస్తకమును చదువుచున్నాను. నేను సంతోషంతో 'ఆమేన్' అని చెప్పాను. ఈ పుటలలో అనేకమైన నాకు సంబంధించిన ఆలోచనలే ఉన్నాయి. మా సంఘములో మాకున్న లక్ష్యమును ఒక్క అంగుళములో పోగొట్టుకున్నాము అని అన్పించింది. అవసరమైన విషయములను గురించిన దృష్టి కోల్పోయాము. "ఏది నిజం?" ఎలా జీవించాలి. ప్రవచనా లు ఎంత ముఖ్యం అనే విషయాలే ధ్యానిస్తున్నాం. అవి తప్పని నా ఉద్దేశ్యం కాదు. కాని దేవుడు మనకెందుకు ఈ విషయాలను అనుగ్రహించాడు? యివన్ని పరిపూర్ణ దేవుని సహవాసము పొందుట కొరకే కదా! అవి దేవునిని మనము సంపూర్ణంగా తెలుసుకునే విధంగా చేస్తున్నాయా? ప్రవచన ముఖ్యోద్దేశం దేవుని గొప్పతనాన్ని, సర్వశక్తిని మనం అర్ధం చేసుకొని, ప్రపంచాన్నంతా ఆయన చేతితో నడిపించుచున్నట్లుగా, మన జీవితాలను కూడా ఆయన నడిపించుట లేదా? నిత్య జీవమెందుకు? యోహాను 17:3 "అద్వితీయ సత్యదేవుడనైన నిన్నును, నీవు పంపిన యేసు క్రీస్తును ఎరుగుటయే నిత్య జీవము" బుద్ధిలేని కన్యకల అయిదుగురితో "మీరెవరో నేనెరుగను" అని చెప్పాడు. మన యొక్క ముఖ్య లక్ష్యము దేవునిని ఎరుగుట, ఆయనతో సహవాసం చేయుట, ఆనాడు

దేవాలయమును ఏవిధంగా తన ఆత్మతో నింపాడో అలా మనలను కూడా ఆయన తన ఆత్మతో నింపగలడు. (2 దిన. 5:13,14). ఆయన ఆత్మ మనలో ప్రవహించుచుండగా, మన సమస్తము నింపబడి, మనము జీవించము గాని క్రీస్తే మన యందు జీవిస్తూ వుంటాడు. (ఈ మాటలు వ్రాసిన వ్యక్తి, రచయితకు స్నేహితుడు.)

## విజ్ఞాపనకు అద్భుత జవాబులు

డి.స్మిత్ గారి 40 దినముల మీద వ్రాయబడిన రెండవ పుస్తకము నమ్మలేనంత గొప్ప దీవెనగా మారింది నాకు. నేను ప్రార్థించిన కొందరు వ్యక్తుల జీవితములలో $180^0$ కోణములలో వారి జీవితాలు మారిపోయాయి. ఈ నలువది దినములలో నేను, నా స్నేహితుడు లోతైన ఆత్మీయ విషయములను చర్చించుకున్నాము. ఆఖరి కొన్ని వారములలో అతని జీవితము ప్రత్యేకంగా మారిపోయినదని చెప్పాడు. గొప్ప ప్రార్థన ఆవశ్యకతను గుర్తెరిగాడు. ఎక్కువగా వాక్యము ధ్యానించడం చాలా విలువైనదిగా మారిపోయింది. నేనతనితో ధైర్యంగా చెప్పాను నేను ప్రార్థించిన ఐదుగురు వ్యక్తులలో ఆయన కూడా ఉన్నాడని. అతను ఆశ్చర్యముతో తనకు కలిగిన ఈ ఆత్మీయ మార్పుకు కారణం మీరే నన్నమాట అని తన సంతోషాన్ని పంచుకున్నాడు.

ఒక యౌవనస్థురాలు నూరుశాతం తన జీవితము దేవునికి సమర్పించు కొనుటకు తీర్మానించుకున్నానని చెప్పినది. బాల్య దశ నుండి ఆమె విశ్వాసిగానే ఉంటూ వుంది కాని, జీవముగల దేవుడిని కలిగి లేదు. ఆమెకు విశ్వాసంలో ఆసక్తి లేదు. లోకాశలతో చుట్టబడి ఉన్నది. ఆమె ఇప్పుడు సంపూర్తిగా మారి పోయింది. ఇదువరకు ఆమెకు తెలిసిన వారందరు యిప్పుడు ఆమెలో కలిగిన మార్పును చూసి ఆశ్చర్యపోతున్నారు. ఆమె యిప్పుడు ప్రతి దినం బైబిలు చదువుతూ, నాతో పాటుగా 40 దినములలో ప్రార్థనలలో పాల్గొంటుంది అంతేకాక యితరులను కూడా ఆత్మీయ మార్గములో విశ్వాసులుగా ఉండమని ప్రోత్సహిస్తుంది.

యింకొక యౌవనస్థురాలు, ఒకవారపు శిక్షణా ఈ కార్యక్రమములో పాల్గొనుటకు వచ్చి వసతి గృహములో ఉంటూ, క్రొత్తవారిని చూసి కాస్త బిడియపడింది. వారు వెళ్ళిపోవడానికి ఒకరోజు ముందు ఆమెను ప్రోత్సహించి, నేను ఆమె కొరకు గత

కొంత కాలంగా ప్రార్థిస్తూ ఉన్నానని చెప్పాను. యిటువంటి పరిస్థితులలో దేవుడు ఆమెకు సమాధానమివ్వాలని ప్రార్థించాము, యింకా ఈ శిక్షణా కార్యక్రమము కొనసాగుచున్నపుడు ఆమె నన్ను పిలిచి నమ్మలేని ఆశ్చర్యకరమైన విషయములు తనకు జరిగాయని వివరించినది. దేవుడు ఆమెకు సంపూర్ణ సమాధానమును అనుగ్రహించాడు సాయంత్రపు వినోద కార్యక్రమములైన డిస్కోలకు, మద్యానికి వెళ్ళకుండా వుండే ధైర్యమును అనుగ్రహించాడు.

నలువది దినముల తరువాత కూడా ఈ ప్రజల కొరకు నేను ప్రార్థిస్తూనే ఉన్నాను. దేవుడు ప్రజల ప్రార్థన విని ఆశ్చర్యకరమైన జవాబులు అనుగ్రహించడం నేను చూసాను.” ఎ.ఎమ్.

## విజ్ఞాపన ద్వారా దేవుడు ఎలా పనిచేస్తాడు?

“గత అయిదు సంవత్సరాలలో నాకెంతో సన్నిహితుడైన వ్యక్తికి దూరమయ్యాను. అంతను కూడా నేను పంపే సమాచారానికి ప్రత్యుత్తరములు ఇచ్చుట లేదు. గత మూడు సంవత్సరములుగా అతను సంఘమునకు కూడా వెళ్ళుటలేదని తెలిసింది. (అతడు అసలు సంఘములోనే పెరిగాడు) అతడు క్రైస్తవేతరురాలితో అతడు సంబంధం పెట్టుకున్నాడు. ఆ యౌవనస్థుడి గురించి నేను నా ప్రార్థన జాబితాలో వ్రాసుకొని ప్రార్థిస్తున్నాను. అతడు నాకు 600 కి.మీ. దూరంలో ఉంటాడు. అతనిని మరలా కలుస్తానో, చూస్తానో కూడా తెలియదు కాని నేను మాత్రం అతని నిమిత్తం ప్రార్థిస్తూనే ఉన్నాను.

కొంతకాలానికి అతని సహోదరుని బాప్తిస్మము గురించి విన్నాను అది కూడా మేమున్న ప్రాంతమునకు చాలా దగ్గరలో, అంతేకాకుండా 40 దినముల ప్రార్థన సమావేశాల సమయంలో జరిగింది. నేను వెళ్ళి అతనిని కలవాలని నిశ్చయించుకున్నాను. వెళ్ళి అతనిని కలిసాను కూడా! మేము చాలా సేపు మాట్లాడుకున్న తరువాత అతను ఎలా దేవుని యొద్దకు తిరిగి రావాలని బలంగా

కోరుకుంటున్నాడో చెప్పి తన జీవితమును మార్చుకోగల శక్తి తన యొద్ద లేదని చెప్పాడు. నేను అతని కొరకు గత 20 రోజులుగా ప్రార్థన జాబితాలో అతని పేరు పెట్టుకొని ఎలా ప్రార్థిస్తున్నానో వివరించాను. అతను మాట్లాడలేక పోయాడు. అతనిలో దేవుడు పనిచేయడం ఆ సమయంలో గ్రహించాడు.

అదే బాప్తిస్మ కార్యక్రమ సమయంలో అతను ఎంతగానో కదలించబడ్డాడు. మోకాళ్ళ మీదపడి ఏడ్చి ప్రార్థన చేసుకున్నాడు. తనను తాను ప్రభువుకు మరలా సమర్పించుకున్నాడు. సాయంకాలం అతను నాతో ఏం చెప్పాడంటే యిక క్రమముగా నేను దేవునికి దగ్గరగా వెళ్తానని, తన జీవిత విధానాన్ని మార్చు కుంటానని చెప్పాడు. ఈ వారం గడిచి పోకుండా యిలానే ఉంటే బాగుండు అని అనుకున్నాడు.

కొన్ని వారాల తరువాత యౌవనస్థుల కూటములలో అతనిని కలుసు కున్నాను. అతను ఆత్మీయంగా బలపరచబడ్డాడు. ఆ ప్రియవ్యక్తి దేవుని యెుద్ద పశ్చాత్తాపపడినందుకు దేవునికి వందనములు చెల్లించాను." ఎమ్. హెచ్.

## జర్మనీలోని లుడ్విగ్స్‌బర్గ్, బాడెన్ వ్యుర్టెంబర్గ్ సంఘములు

"నేను నా భార్య మా ప్రార్థనా సమయంలో 40 దినముల పుస్తకమును చదివి వ్యక్తిగతంగా గొప్ప మేలును సంపాదించుకున్నాము. తరువాత వారానికి రెండుసార్లు ప్రార్థనా సమావేశాలను ఏర్పాటుచేసి ఈ పుస్తకమును చదువుట ప్రారంభించాము. ఈ నలువది దినములలో మేము ఎన్నో దేవుని ఆశీర్వాద ములను, అద్భుతములను పొందాము. సంఘముగా ఆయన మమ్మును ఉజ్జీవింప చేసాడు. ఎవరైనా క్రొత్త వారితో మాట్లాడానికి వెనుకంజవేసే మా సంఘస్థులు యిప్పుడు అందరిని పలకరించుకొని మాట్లాడుతున్నారు. కలిసి ప్రార్థన చేసుకొనుట ద్వారా మాలో ఏకత్వం వచ్చినది. విజ్ఞాపన ప్రార్థన ద్వారా ఏ ఐదుగురి కొరకు ప్రార్థించామో, వారిలో దేవుడు నూతన క్రియను జరిగించాడు. వీధులలో వెళ్తుండే వారు కూడా అకస్మాత్తుగా సబ్బాతు దినాన సంఘంలో కనిపించేవారు. వారిలో ఒక కుటుంబములోని వారికి బైబిల్ తరగతులను ఇచ్చుచున్నాము. వీడియోల ద్వారా, ఇంటర్‌నెట్ ద్వారా, "మహా

గొప్ప సంగ్రామము" పుస్తకము ద్వారా మేము వారికి సబ్బాతు గురించి వివరించాము" కట్జా మరియు క్రిష్టియన్ షిండ్లర్, సెవెంత్‌డే అడ్వెంటిస్ట్ సంఘములు డ్విగ్స్‌బర్గ్.

## 40 దినముల అనుభవము

"వ్యక్తిగత ఉజ్జీవమునకు మెట్లు" అనే ప్రసంగ కార్యక్రమమునకు ఏర్పాట్లన్ని పూర్తయ్యాయి. నా అనుదిన జీవితములో దేవునిని నేను కలిగి యుండాలనే బలమైన కోరిక నాలో మొదలైంది. ఆ సమయంలో నేను 40 దినముల ప్రార్ధన ఆరాధన గురించి విన్నాను. ఈ సాహసం నేను కూడా చేయాలనుకున్నాను. నేనేం చేయబోతున్నానో నాకు తెలియదు. ప్రార్ధన భాగస్థునిని ఎంపిక చేసుకునే పని పెద్ద కష్టమేమి కాదు. కాని 40 రోజులు నాకు, నా ప్రార్ధన భాగస్థుడికి ఒకే సమయంలో వీలు దొరకాలి. నర్సుగా నాకు సమయాలు అనుకూలంగా ఉండేవి కావు. కాని దేవుడు నా ఆలోచనను దీవించాడు. ప్రార్ధన సమయం ఎప్పుడు వస్తుందా, ఎప్పుడెప్పుడు పరిశుద్ధాత్మ కొరకు కలిసి ప్రార్ధించుదామా అని ఎదురుచూస్తూ వున్నాను. మా జీవితాలను ప్రార్ధన మార్చి వేయడం గమనించాము. ఈ అనుభవాన్ని మా వరకు మాత్రమే ఉంచుకోవాలని అనుకొనుట లేదు. ప్రతి అవకాశమును ఉపయోగించుకొని మా అనుభవాలను యితరులతో పంచుకుంటున్నాము, యితరులు కూడా మావలె ప్రార్ధనాత్మతో నింపబడాలనేది నా కోరిక. మా ఆశక్తిని గమనించిన కొందరు మమ్ములను వెంబడించారు. త్వరలో అనేకమంది ఆరాధన భాగస్వాములు ఏర్పడ్డారు. యౌవనస్థులు ప్రేరేపించబడ్డారు, మా నలుబది దినములు చాలా త్వరితముగా గడిచిపోయాయి. ప్రార్ధన కూడికలను యిక ఆపివేయాలని మాకు లేదు. కనుక మా ఆరాధనలను ఇ.జి.వైట్ వ్రాసిన "మరనాత-ప్రభువు వచ్చుచున్నాడు" అనే ధ్యానములు చదువుకుంటూ కొనసాగించాము. 40 దినములలో అద్భుతమైన జవాబులను మేము ప్రభువు వద్ద నుండి సంపాదించుకున్నాము. అనేక దినములుగా సంఘమునకు మానివేసిన ఒక వ్యక్తి మా ప్రార్ధనకు జవాబుగా మరలా సంఘమునకు రావడం మొదలు పెట్టాడు. అందరం సంతోషించాము. నా చుట్టూ ఉన్న వారు

నాకు చాలా ప్రాముఖ్యముగా మారారు. ఇతరులతో దేవుని ప్రేమ గురించి చెప్పాలనే కోరిక నాలో బలపడింది. నా జీవితం మారిపోయింది. అనేక మందిమి ఒకరికొకరం పరిచయమయ్యాము. ఒకరినొకరం అర్ధం చేసుకొనుచు, ఒకరికి ఒకరం సహాయం చేసుకుంటున్నాము. సహవాసమునకు క్రొత్త అర్ధం మాకు దొరికింది. డెన్నిస్ స్మిత్ గారి 40 దినముల ప్రార్ధన ఆరాధన అనే పుస్తకం నాకు చాలా సహాయం పడింది. దేవుని సన్నిధిని అనుభవించడానికి ప్రార్ధన భాగస్వామిని ఎంచుకొనుట తేలికగానే పూర్తయ్యింది. ఈ కార్యక్రమము నిమిత్తము చాలా మంది కృతజ్ఞతలు తెలియజేసారు. హిల్డ్‌గార్డ్ వెల్కర్, క్రెయిల్‌షెమ్ సెవెంత్‌డే అడ్వెంటిస్ట్ సంఘము. ఈయన ఆపరేషన్ విభాగములో నర్సుగా పనిచేస్తున్నారు.

# యేసు మన మాదిరి

మన ప్రతి విషయములో యేసే మనకు గొప్ప మాదిరి. లూకా 3:21,22 "ప్రజలందరును బాప్తిస్మము పొందినప్పుడు యేసు కూడ బాప్తిస్మము పొంది ప్రార్ధన చేయుచుండగా ఆకాశము తెరవబడి, పరిశుద్ధాత్మ పావురమువలె ఆయన మీదికి దిగి వచ్చెను."

**ఎలెన్‌వైట్ యిలా వ్రాసారు :** యేసు తన తండ్రికి ప్రార్ధించినపుడు, పరలోకము తెరువబడి, పరిశుద్ధాత్మ పావురమువలె ఆయన మీదికి దిగి వచ్చింది."

యేసు పరిచర్యలో జరిగిన విషయములు ఆశ్చర్యాన్ని కల్గిస్తాయి. ప్రతి ఉదయము ఆయన పరలోక మందున్న తన తండ్రితో సహవాసమును కలిగియుండేవాడు. ప్రతి ఉదయమున పరిశుద్ధాత్మ బాప్తిస్మము నూతనముగా పొందేవాడు" యేసు ప్రభువునకే ప్రతి దినము నూతనముగా పరిశుద్ధాత్మ నింపుదల అవసరమైతే మన కింకెంతగా పరిశుద్ధాత్మ నింపుదల కావాలి!.

# ముగింపు మాటలు

క్రీస్తు యొక్క మహిమైశ్వర్యములో మన జీవితములోని ప్రతి పరిస్థితిని సరిచేయుటకు, మనలను శక్తితో నింపుటకు మనకు పరిశుద్ధాత్ముడు అనే అద్భుతకరుడైన నాయకుడు ఉన్నాడు. ఈ విధంగా మన జీవితములు మార్చబడి దేవుని సేవ కొరకు విలువైన పనిముట్లుగా వాడబడతాము. ప్రతి దినము దేవునికి సమర్పించుకొని పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందుట అనే అనుభవము మన జీవితాలను ఉన్నత స్థితికి తీసుకొని వెడుతుంది.

ప్రపంచంలో గొప్ప చరిత్రను సృష్టించుటకు దేవుడు మనలను సిద్ధపరచాలని కోరుకుంటున్నాడు. వ్యక్తిగతంగా మనం ఆయన రాకడకు సిద్ధపడి వుండాలి. పరిశుద్ధాత్మ శక్తితో ఆయన సువార్త ప్రకటన పనిని సంపూర్తిగావించాలి. మన కష్ట పరిస్థితులలో ఆయన మనలను విజయవంతులుగా బయటకు తీసుకొని రాగలడు. అనుదిన సమర్పణ, పరిశుద్ధాత్మ బాప్తిస్మముతో, దేవుడు మీకు వ్యక్తిగత ఉజ్జీవమును, మార్పును దయచేయును గాక.

లేఖనములోని ఒక మాటతో ఉజ్జీవము కొరకు ప్రార్ధనతో ముగిస్తాను: "నా పేరు పెట్టబడిన నా జనులు తమ్మును తాము తగ్గించుకొని ప్రార్ధనచేసి నన్ను వెదకి తమ చెడు మార్గములను విడిచిన యెడల, ఆకాశమునుండి నేను వారి ప్రార్ధనను విని, వారి పాపములను క్షమించి వారి దేశమును స్వస్థపరచుదును" (2 దిన 7:14).

**ప్రార్ధన : పరలోకమందున్న మా తండ్రి, దయచేసి మాకు దీనత్వము దయచేయుము. (మీకా 6:8) దేవా ప్రార్థించాలని, నీ ముఖదర్శనం చేసుకోవాలనే బలమైన కోరిక మాలో పెట్టండి. దుష్టమార్గములలో తిరుగకుండా సన్మార్గములో ఉండే కృపను చూపించండి. నీ దగ్గర నుండి జవాబులు పొందుకునేలా నేనుండు విధంగా నాకు సహాయం చేయుము. మా పాపములను క్షమించి, మమ్మును స్వస్థపరచి, నులివెచ్చని తనమును, అబద్ధ బోధల నుండి మమ్మును విడిపించుము. అనుదినము మమ్మును మేము నీకు సమర్పించుకొనుటకు, విశ్వాసముతో పరిశుద్ధాత్మను పొందుటకు సహాయము దయచేయుము. యేసు నామములో ఆమేన్.**

“మన ప్రార్థనలు ఆలకించబడితే మనము ఉజ్జీవమును పొందుతాము”. పెంతుకోస్తు దినమున వచ్చిన పరిశుద్ధాత్మ నింపుదల మనలను కూడా ఉజ్జీవము వైపుకు నిజమైన భక్తి వైపుకు నడిపించి గొప్ప అద్భుత కార్యములను మనము సాధించులాగున చేయును”.

## 777 భూగోళ ప్రార్థన గొలుసు

“777 అనగా నేమి?” ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రార్థన గొలుసును సూచించుచున్నది. దేవుని ప్రజలు తమ కుటుంబములలోను, నాయకులలో, సంఘాలలో, సమాజంలో పరిశుద్ధాత్మ నింపుదల కొరకు వారంలోని 7 రోజులు ఉదయం 7 గంటలకు మరియు సాయంత్రం 7 గంటలకు ప్రార్థన చేయుచున్నారు. మనము ఈ విధంగా యిక్కడ ప్రార్థిస్తుంటే వేరే దేశాలలో ఉన్నవారు వేరే కాలమానం ప్రకారం అదే సమయాలలో ప్రార్థిస్తుంటే, ఒక వ్యక్తి ప్రపంచంలో ఉన్న యితరులతో ప్రార్థన సమయంలో ఉన్న యితరులతో ఏకీభవించి ప్రార్థన చేయుట ద్వారా మనము ఐక్యతను సాధించగలుగుతాము. “పరిశుద్ధాత్మ కొరకు నిజాయితీగా గొలుసు ప్రార్థనలు చేయుచున్న అనేకమంది విశ్వాసులు ప్రపంచము చుట్టూ ఆవరించి యున్నారు.” (రివ్యూ ఎండ్ హెరాల్డ్, జనవరి 3, 1907).

# అదనపు సమాచారము

## అనుబంధం

**ముఖ్యమైన సూచన:** ఈ చిన్న పుస్తకమును ఆరురోజులు ప్రతి దినము చదవండి. ఒక పుస్తకమును ఒక వ్యక్తి అర్ధం చేసుకోవాలంటే ఆరునుండి 10 సార్లు చదవడము అవసరమని పరిశోధనలు తెలియచేస్తున్నాయి. ప్రయత్నించి చూడండి. ఫలితాలు మిమ్మల్ని అబ్బురపరుస్తాయి.

**ఒక ఉపాధ్యాయుడు ప్రయత్నించి చూసాడు :** ఈ పుస్తకములోని ప్రోత్సాహకరమైన మాటలు నన్ను పట్టుకున్నాయి. ఒక్కసారి ప్రయత్నించి చూడండి, ఫలితాలు మిమ్మల్ని ఆశ్చర్యపరుస్తాయి" అనే సవాలును నేను చూడాలనుకున్నాను. మూడవసారి చదువుచుండగానే విమోచకుని కొరకైన గొప్ప ప్రేమ నన్ను బలంగా పట్టుకుంది. రెండు నెలలలో 6సార్లు ఈ పుస్తకమును చదివి అద్భుత ఫలితాలను పొందుకున్నాను. యేసు మనకు సమీపముగా వచ్చినపుడు మనము ఆయన పరిశుద్ధమైన, జాలిగల ప్రేమ గల కన్నులలోనికి చూడగలము. అప్పటి నుండి రక్షకుని ప్రేమ లేకుండా ఉండలేకపోయేవాడిని". సి.పి.

పరిశుద్ధాత్మను పొందినపుడు ప్రజలు పొందిన నూతన జీవిత అనుభవములను ఉత్సాహ పూరితంగానూ, కృతజ్ఞతతో కూడిన అనేక సాక్ష్యములను నాకు పంపించారు. అవన్నికూడా చదివిన వారు వ్రాసినవే వారు ఆ పుస్తకమును మరలా మరలా చదివారు.

## ఈ అంశము మీద లభించు యితర పుస్తకములు

1. నలువది దినముల ప్రార్ధన ధ్యానములు–రెండవ రాకడకు సిద్ధపాటు –మొదటి భాగము–డెన్నిస్ స్మిత్, రివ్యూ ఎండ్ హెరాల్డ్ 2009.
2. దేవునితో మీ సంబంధమును పునరుద్ధరించుకొనుటకు 40 దినముల ప్రార్ధన ధ్యానములు–రెండవ భాగము, డెన్నిస్ స్మిత్, రివ్యూ ఎండ్ హెరాల్డ్ 2011.
3. అంత్య దినములలోని ప్రజలకు ఆరోగ్య సిద్ధాంతములు 40 దినములు–3వ భాగము, డెన్నిస్ స్మిత్, రివ్యూ ఎండ్ హెరాల్డ్ 2011

4. భూమిమీద ఆఖరి సంభవముల మీద నలువది దినముల ప్రార్థన ధ్యానములు, 4 వ భాగము, డెన్నిస్ స్మిత్, రివ్యూ ఎండ్ హెరాల్డ్ 2013
5. నా ప్రజలు ప్రార్థించినచో–ఆఖరి సమయములో ప్రార్థన మరియు ఉజ్జీవము, రాండి మ్యాక్స్‌వెల్, ఫసిఫిక్ ప్రెస్ 1995.
6. మమ్మును తిరిగి ఉజ్జీవింపచేయుము, మార్క్ ఎ.ఫిన్లీ, పసిఫిక్ ప్రెస్, 2010.
7. పరిశుద్ధాత్మతో నింపబడుట తెలుసుకొనుట, గ్యారి ఎఫ్. విలియమ్స్, రివ్యూ ఎండ్ హెరాల్డ్ 1991.
8. భారముగా ప్రార్థించుట, డెరెక్.జె.మోరిస్, రివ్యూ ఎండ్ హెరాల్డ్ 2008.

## 40 దినములు చేయవలసిన సూచనలు

మీకు సహాయకరముగా ఉండుటకు, 40 దినములు ప్రార్థించుచు ధ్యానించుటకు అవసరమైన డెన్నిస్ స్మిత్ గారు వ్రాసిన 40 దినములు అను పుస్తకమును మీరు ఈ క్రింది వెబ్‌సైట్ నుండి పొందగలరు.

www.spiritbaptism.org

## పరిశుద్ధాత్మతో జీవించుచు పొందే నూతన అనుభవములు

**మన ప్రభువైన యేసు చెప్పాడు:** "అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునపుడు మీరు శక్తినొందెదరు" (అపొ. 1:8).

**ఒక ప్రత్యేకమైన విన్నపము :** పరిశుద్ధాత్మలో జీవించుచున్న వ్యక్తిగత అనుభవమును మీరు కలిగియుంటే, మీ సాక్ష్యములను క్లుప్తముగా వ్రాసి హెల్ముట్ హౌబెల్ గారికి మీరు పంపించవచ్చు. ఆయన ఈ సాక్ష్యములను జర్మనీలో ముద్రించబడు "మిషన్ బ్రీఫ్" అను మిషను పొలపు వార్తలలో ప్రచురించుదురు.) మీరు మీ పేరు ప్రచురించవచ్చో లేదో తెలియపరిస్తేనే, మీ పేరును ముద్రిస్తాము.

మీరు వెళ్ళే సంఘము యొక్క పేరును కూడా పంపించండి. మీరు వ్రాసే సాక్ష్యము మీరు ఎలా పరిశుద్ధాత్మతో కలిసి ప్రయాణిస్తున్నారో, ఎలా బలపర్చబడుతున్నారో ఆ విషయములు యితరులకు ప్రయోజనకరముగా ఉండులాగున వ్రాయండి.


**అడ్రసు :**

**హెల్ముట్ హౌబెల్**

రోజెన్ హెమర్‌స్టర్, 49

డి-83043, బ్యాడ్ అయ్‌బ్లింగ్/ ఒబెర్ బాయర్న్, జర్మనీ

ఇ-మెయిల్ : helmut@haubeil.net

**భాష :** జర్మన్ మరియు ఇంగ్లీషు.

# NOTES

NOTES

# NOTES

